: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kurnool, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం
26-6-2026 శుక్రవారం
సంపుటి: 32 సంచిక: 146
పేజీలు: 8+4 వెల: 6.50

## టిబి డ్యాం క్రెస్ట్ గేట్లు ప్రారంభించిన సిఎంలు చంద్రబాబు, రేవంత్, డికె శివకుమార్

ఎపి, తెలంగాణ కర్ణాటక సిఎంలు కలిసి రైతు సమస్యలపై చర్చలు అపూర్వం

గంగ, కావేరి అనుసంధానంతో భారత్ అన్‌స్టాపబుల్

తుంగభద్ర కొత్తగేట్లతో రైతులకు పూర్తి భద్రత

మునీరాబాద్ బహిరంగసభలో సిఎం చంద్రబాబు



గురువారం మునీరాబాద్ బహిరంగ సభలో కేంద్రమంత్రి పాటిల్‌తో కలిసి సంఘీభావం ప్రకటించిన ముగ్గురు సిఎంలు చంద్రబాబు, రేవంత్, శివకుమార్. చిత్రంలో తెలంగాణ మంత్రి ఉత్తమ్, ఎపి మంత్రి నిమ్మల

# ఈ కలయిక చరిత్రాత్మకం

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో:** రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో ఆంధ్ర- కర్ణాటక- తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కర్ణాటకలోని టిబి డ్యాం వద్ద కలవడం, రైతుల ప్రయోజనాలపై కలిసి చర్చించడం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రాలు వేరైనా దేశంలోని మనమంతా ఒక్కటేనని రైతులప్రయోజనాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల రైతులకు సాగునీటిని, ప్రజలకు తాగునీటిని అందిస్తున్న తుంగభద్ర డ్యాం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గురువారం తుంగభద్ర జలాశయం సమీపంలోని ఒప్పల్ జిల్లా మునిరాబాద్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా టిబి డ్యాం ప్రాజెక్టుకు సంబంధించి 51 కోట్ల వ్యయంతో 33 కొత్త గేట్లను ఎపి, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. గురువారం గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి సిఎం చంద్రబాబు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం డికె.శివకుమార్, కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్ పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాంలో 19 నెంబర్ గేటును సిఎం చంద్రబాబు, 18వ గేట్‌ను కర్ణాటక సిఎం డికె.శివకుమార్, 17వ గేట్‌ను కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్, 20వ గేట్‌ను తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తుంగభద్ర ప్రాజెక్టు, జలాల వినియోగంపై సమావేశం అయ్యారు. 3 రాష్ట్రాల ప్రయోజనాలపై నలుగురు నేతలు విస్తృతంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా సభలో >>2

## సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీతకు భారీ ప్రణాళిక

### - కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో :** దేశ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడిక తీసి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళిక చేపడుతోందని కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ వెల్లడించారు. గురువారం కర్ణాటకలోని టిబి డ్యాం నూతనగేట్లను ముగ్గురు ముఖ్య >>2

## జులై 1 నుంచి పాస్‌పోర్టు దరఖాస్తు ఫీజులు పెంపు

5లో

## 9వ తరగతిలో పాఠ్యాంశంగా 'ఎమర్జెన్సీ'

# కుప్పకూలిన వెనిజులా



గురువారం వెనిజులాలో భూకంపం ధాటికి కుప్పకూలిన భవనాలు

## స్వల్ప వ్యవధిలో రెండు భారీ భూకంపాలు

### రాజధాని, మరికొన్ని నగరాల్లో నేలకొరిగిన భవనాలు, హోటళ్లు

### ఆకాశం నిండిపోయిన ధూళి మేఘాలు

### మృతులు 200 పైనే, వెయ్యి మందికి పైగా క్షతగాత్రులు

**కారకాస్,జూన్ 25:** వెనిజులా కరేబియన్ తీరప్రాంతంలో బుధవారం సాయంత్రం సంభవించిన రెండు వరుస భారీ భూకంపాలు ఆ దేశాన్ని వణికించాయి. రాజధాని కారకాస్ సహా పలు నగరాల్లో భూమి కంపించడంతో అనేక భవనాలు కుప్పకూలాయి. భారీ ఆస్తి నష్టం సంభవించడంతో పాటు కరేబియన్ తీర ప్రాంత దేశాలు సునామీ భయంతో వణికిపోయాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే నివేదిక ప్రకారం మొదట కారకాస్‌కు పశ్చిమాన 160 కిలోమీటర్ల దూరంలోని మొరోన్ సమీపంలో 7.1 తీవ్రతతో భూకంపం సంభవించగా, సరిగ్గా దాని తర్వాతి నిమిషంలోనే అదే ప్రాంతంలో 7.5 తీవ్రతతో రెండో భూకంపం కుదిపేసింది. భూ అంతర్భాగంలో కేవలం 10 నుండి 13 కిలోమీటర్ల లోతులోనే ఈ ప్రకంపనలు కేంద్రీకృతం కావడం వల్ల నష్టం తీవ్రత ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం 164 మందికిపైగా మృతిచెందగా971 మంది తీవ్ర గాయాల పాలయ్యారని తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగో తెలిపారు. శతాబ్ద కాలంలో వెనిజులా ఎదుర్కొన్న అత్యంత బలమైన >>2



క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

## ప్రైవేటునుంచి ప్రభుత్వ బడులకు

# లక్షపైగా విద్యార్థులు

### సెప్టెంబరు 5 నుంచి 9,10 విద్యార్థులకు ఎఐ ట్యూటర్ విధానం: మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో ఈ యేడాది విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపై దృష్టిసారించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూళ్లనుంచి... ప్రభుత్వ పాఠశాలలకు ఈ యేడాది 1,06,000 వేల మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ముఖ్యంగా ప్రాథమికోన్నత పాఠశాలలు 7,620 ఉండగా.. 3,515(46.13 ) పాఠశాలల్లో గరిష్ట సామర్థం మేర విద్యార్థుల ప్రవేశాలు పొందారని చెప్పారు. విద్యారంగంలో సంస్కరణల ఫలితంగానే విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయన్నారు. ఈ >>2





గురువారం టిబి డ్యాంవద్దకు కేంద్రమంత్రితో కలిసి ఒకే బస్సులో ప్రయాణించిన ముగ్గురు సిఎంలు

# ఈ కలయిక చరిత్రాత్మకం

>> సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2024లో 19వ గేటు కొట్టుకుపోయినప్పుడు స్టాప్‌లాక్ గేట్ ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టామన్నారు. ప్రస్తుతం 33 క్రస్ట్ గేట్లను పునరుద్ధరించి ప్రాజెక్టును మరింత బలోపేతం చేశామన్నారు. ఈ ప్రక్రియలో ఏపి, కర్ణాటక ప్రభుత్వాలు సమన్వయంతో పని చేశాయని వెల్లడించారు. తుంగభద్ర నది చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను గుర్తు చేస్తూ విజయనగర సామ్రాజ్యానికి, హంపికి, తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. జోగులాంబ ఆలయం, హంపి విరుపాక్షి ఆలయం, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వంటి పుణ్యక్షేత్రాలు ఈ నది వెంబడి వెలిశాయని సిఎం చంద్రబాబు అన్నారు. దేశ భవిష్యత్తు కోసం నదుల అనుసంధానం అత్యంత అవసరమని సిఎం అభిప్రాయ పడ్డారు. కెన్-బెత్వా ప్రాజెక్టు ద్వారా ఉత్తర భారత దేశంలో నదుల అనుసంధానం విజయవంతంగా అమలు అవుతోందని, అదే తరహాలో గోదావరి నదుల అనుసంధానం జరిగితే ఎపిపి, తెలంగాణ, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. 1983లో ప్రధానితోపాటు నలుగురు సిఎంలు కలిసి తమిళనాడుకు 5 టిఎంసిల నీరు ఇవ్వాలని, ఉమ్మడి ఎపి, కర్ణాటక, మహారాష్ట్ర అంగీకారంతో చెన్నైకి 15 టిఎంసిలు అందించామని ఆయన గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో జలాశయాలకు నీటి ప్రభావం తగ్గుతోందని, నీటి వనరులను పొదుపుగా వాడాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎపి మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.



గేట్లు తెరవడానికి ముందు పూజలు చేస్తున్న ముగ్గురు సిఎంలు చంద్రబాబు, రేవంత్, శివకుమార్

# పూడికతీతకు భారీ ప్రణాళిక

>> మంత్రులతో కలిసి ప్రారంభించిన తర్వాత జరిగిన సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తుంగభద్ర జలాశయంలో పూడిక పేరుకుపోవడంతో ఘననీయంగా నీటి నిల్వ తగ్గిపోయిందన్నారు. ఆంధ్ర-కర్ణాటక-తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన ఈ ప్రాజెక్టులో పూడిక తీయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టుల్లో పూడిక తీతకు సాంకేతిక సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని పూడిక తీసే బాధ్యత ఆయా రాష్ట్రాలదేనని ఆయన చెప్పారు. గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి నీటి పంపిణీ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండేవని సిఆర్ పాటిల్ గుర్తు చేశారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రులు ఇక్కడ కలుసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు.

భారత దేశంలో జాతీయ రహదారులను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అదే విధంగా దేశంలో సాగునీటి ప్రాజెక్టుల నీటిని అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని, ప్రధాని నరేంద్ర మోడీ ఇందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి, డి.కె.శివకుమార్‌లతోపాటు ఎపి మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుతోపాటు కర్ణాటక, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెనిజులాలో భూకంపం ధాటికి ధ్వంసమైన ఒక భవనం

# కుప్పకూలిన వెనిజులా

>> భూకంపా లలో ఇదిఒకటి. భూమి ఒక్కసారిగా ఊగిపోవడంతో ప్రజలు ప్రాణభయంతో ఇళ్ల నుండి వీధుల్లోకి పరుగులు తీశారు. అనేక భవనాల గోడలు కూలిపోయి లోపల ఉన్న ఫర్నిచర్ రోడ్డుపైకి కనిపించేలా దెబ్బతిన్నాయి. కారకాస్‌లోని ప్రముఖ అల్టామిరా పరిసర ప్రాంతాల్లో, తీర ప్రాంత నగరమైన లా గుఐరాలో బహుళఅంతస్తుల అపార్ట్‌మెంట్లు, గృహాలు కుప్పకూ లాయి. ప్రమాద స్థలాల నుండి భారీగా ధూళి మేఘాలు గాల్లోకి లేచాయి. విద్యుత్, ఇంటర్నెట్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలిగింది. దేశ అంతర్గత వ్యవహారాల మంత్రి డియోస్డాడో కాబెల్లో ప్రభుత్వ టెలివిజన్ ద్వారా మాట్లాడుతూ అల్టామిరా ప్రాంతంలో భవనాలు, ఇళ్లు కూలిపోయిన అత్యంత ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయి. అందుబాటులో ఉన్న అన్ని వనరులతో సహాయక చర్యలు అందిస్తున్నాయని తెలిపారు. తదుపరి ప్రకంపనలు వచ్చే ముప్పు ఉన్నందున ప్రజలు ఇళ్లలోకి వెళ్లకుండా బహిరంగ ప్రదేశాల్లోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంబులెన్సుల రవాణాకు ఆటంకం కలిగించకుండా వాహనదారులు సహకరించాలని కోరారు. ఈ భారీ భూకంపాల నేపథ్యంలో అమెరికాకు చెందిన పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్ అండ్ బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్, అలాగే వెనిజులా తీర ప్రాంతాలకు తక్షణ సునామీ అడ్వైజరీ జారీ చేసింది. సముద్ర అలల్లో తీవ్ర మార్పులు, బలమైన పోటు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించినప్పటికీ, సుమారు గంట తర్వాత పరిస్థితి అదుపులోకి రావడంతో ఈ హెచ్చరికలను ఉపసంహరించుకున్నారు. కరీబియన్, దక్షిణ అమెరికా టెక్టోనిక్ ప్లేట్ల సరిహద్దుల్లో ఉండే వెనిజువెలా తీవ్రమైన భూకంపాల జోన్‌లో ఉంది. 1821 నాటి స్వాతంత్ర్య యుద్ధ విజయానికి గుర్తుగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ సెలవు దినం జరుపుకుంటున్న రోజే ఈ ఘోర విపత్తు సంభవించింది.

**పేకమేడలా కుప్పకూలిన 10 అంతస్తులహోటల్**

వెనిజులాలో ఇవాళ ఒక్క నిమిషం తేడాతో రెండు భారీ భూకంపాలు భారీ ఆస్తినష్టం కలిగించాయి. దేశంలోని లా గైరా రాష్ట్రంలో ఉన్న ఓ హోటల్ పేకమేడలా కూలింది. 10 అంతస్తులు ఉన్న ద హోటల్ ఎడువార్డ్ భూకంప ధాటికి శిథిలమైంది. ఆ హోటల్ ముందు నుంచి భూకంపం తర్వాత ఓ బైకర్ తీసిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. అయితే 7.2, 7.5 తీవ్రతతో కేవలం 40 సెకన్ల తేడాతో వెనిజువెలాలో ఇవాళ భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. భారీ స్థాయిలో ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది.

**వెనిజులా భూకంపంపై ప్రధానిమోడీ విచారం**

వెనిజులాలో సంభవించిన వరుస భూకంపాల్లో ప్రాణ, ఆస్తినష్టం అపారంగా జరగడంపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. ఇప్పటివరకూ 164 మంది మృతిచెందగా, 971మందికిపైగా గాయపడినట్లు వార్తలు అందాయి. ఈభూకంపాలపై ప్రధానిమోడీ స్పందించారు. బాధితకుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేసారు. ఈసంక్లిష్టసమయంలో వెనిజులాకుఅండగా ఉంటామని ప్రకటించారు.

**వెంటనే సాయమందిస్తాం: ట్రంప్**

భూకంపాలపై అమెరికాఅధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. వెంటనే తక్షణ సాయం అందిస్తామని వెల్లడించారు. భూకంప ప్రభావితప్రాంతాల్లో సహాయక చర్యలుచేపట్టాలని కోరారు. అన్ని ఏజెన్సీలు ఈ సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని, వెనిజులా ప్రజలు అమెరికాకు గొప్ప స్నేహితులని పేర్కొన్నారు. ఇప్పటికే ఆదేశంలో సహాయక బృందాలను సిద్ధంచేసామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబడియో అన్నారు.

# 2029లో మళ్లీ గెలుస్తాం

## విజన్ 2047 అమలు చేస్తాం

### మంత్రాలయం నియోజకవర్గం పార్టీ శ్రేణుల సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు

**మంత్రాలయం, జూన్ 25, ప్రభాతవార్త:** వచ్చే స్థానిక సంస ్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలు, నాయకులకు సిఎం చంద్రబాబునాయుడు దిశా నిర్దేశం చేశారు. మంత్రాలయం మండలం మాధవరంలో గురువారం జరిగిన మంత్రాలయం నియోజకవర్గం పార్టీ శ్రేణుల సమీక్షా సమావేశం మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జై తెలుగుదేశంతోనే సమావేశం ప్రారంభం కావాలన్నారు. కార్యకర్తలు, నాయకుల ఉత్సాహం చూస్తుంటే గెలుపే ఖాయమనిస్తుందన్నారు. బలమైన కులంలో ఉన్నవారు కావునా టికెట్ ఇచ్చామని, దామాషా పద్ధతిలోనే ఇచ్చామన్నారు. అన్ని కులాలకు న్యాయం చేస్తామన్నారు. కురువలకు ఎంపీ టికెట్ ఇచ్చి న్యాయం చేశామన్నారు. వైసీపీకి ప్రతిపక్షం కూడా రాలేదన్నారు. వైసీపీకి 11 వస్తాయా ఒకటి వస్తాయా అని తెలుసుకోవాలన్నారు. వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. నియోజకవర్గం మీ హక్కు పౌరషం తెచ్చుకుని పని చేయాలని పిలుపునిచ్చారు. నా ప్రణాళికలకు ఎప్పుడూ ఫెయిల్ కాలేదని, జెండా మోసిన కార్యకర్తల కోసం సమయం కేటాయిస్తామన్నారు. కార్యకర్తలకు అండగా ఉండాల్సిన బాధ్యతన ఉందన్నారు. ఓడిపోతామనే అనుమానం ఉండకూడదన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ మళ్లీ గెలుస్తామన్నారు. యుద్ధానికి వెళ్లేటప్పుడు గెలుపు కోసమే వెళ్తామన్నారు. విజన్ 2047 అమలు చేస్తామన్నారు. దేశంలోనే అతి పెద్ద గని స్వర్ణగిరి అని, పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. టిబి డ్యాంకు వెళ్లి గేట్లు మార్చామని, ఆర్‌డీఎస్, గుండ్రేవులను కూడా నిర్మిస్తామన్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల సిఎంలతో మాట్లాడి ఆమోద యోగ్యంగా చేస్తామన్నారు. స్వర్ణాంధ్రగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మారుస్తామన్నారు. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమను తయారు చేస్తామని తెలిపారు. మంత్రాలయంలో వలసలను పూర్తిగా నివారిస్తామన్నారు. 2004 తరువాత నాయకులు లేరని, పార్టీకి ద్రోహం చేశారన్నారు. అందరూ కలిసి పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలో వర్గపోరు ఉండకూడదన్నారు. అభివృద్ధి బాధ్యత నాది, ఓట్లు వేయించే బాధ్యత మీది అని తెలిపారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిపై నమ్మకం పెరిగిందని, ఆయనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నాడని సిఎం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను అందరినీ కలుపుకుని వెళ్తున్నాడని, వచ్చే సా ్థనిక సంస్థల ఎన్నికల్లో విజయదుందుబి మోగించాలని పిలుపునిచ్చారు. మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాల ఏర్పాటుకు సిఎం కృషి చేయడంపై కృతజ్ఞతలు తెలియజేవారు. సాగు, తాగునీరు అందించాలని, హాఫ్ టిఎంసి నీరు కేటాయించాలని సిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష ్ణ, మాజీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, ముత్తురెడ్డి, సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**వారం - వర్జ్యం**

26-06-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
ద్వాదశి రా.10.23, విశాఖ రా.7.16
వర్జ్యం : రా.11.45-రా.1.33
దు.ఉ.8.13-ఉ.9.05,
2) మ.12.36-మ.1.28
రాహుకాలం - ఉ.10.30-12.00

**వార్తాఫలం**

**మేషం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.బంధువుల కలయిక.

**వృషభం:** సకుటుంబంగా వివాహాది శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానపరంగా బాధ్యత కలిగి వుంటారు.

**మిథునం:** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు.సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** ఏది లాభించే అంశమో, ఏది నష్టపరిచే అంశమో తెలివిగా తెలుసుకొని తదతనుగుణంగా మసలుకుంటారు.

**సింహం:** అందరిలోనూ ప్రత్యేకమైన గుర్తింపు లాభిస్తుంది. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. బంధువుల కలయిక.

**కన్య :** అదృష్టానికి దగ్గరగా రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణ శుభ ఫలితాలు మాత్రం చేతికి అందవు. ఆస్తి వివాదాలు.

**తుల:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసి నప్పుడు ఆలోచించి ముందుకు సాగడం మంచిది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** అధిక ప్రయోజనాలు కలిగి చౌకగా వచ్చే వస్తువులను కొనుగోలు చేస్తారు. లలిత కళలు అభ్యసిస్తారు.

**ధనుస్సు:** డబ్బు కన్నా మానవత్వానికి విలువనిచ్చి కొన్ని మంచి పనులు చేస్తారు. వ్యాపార విస్తరణ చేస్తారు.వస్త్రలాభం.

**మకరం:** ముఖ్యమైన బరువు బాధ్యతలను దించుకోగలుగుతారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొన్నప్పటికీ చికాకులు తప్పవు.

**కుంభం:** మాతృవర్గీయులు మీ సహాయ సహకారాలు అందుకుంటారు. పూర్వంలా కాక కొత్త తరహా ఆలోచనలు చేస్తారు.

**మీనం:** మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తులకు, దుష్టులకు దూరంగా వుండండి.స్పెక్యులేషన్ లాభించదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైభవంగా సాగిన క్రెస్ట్‌గేట్ల ప్రారంభోత్సవం

## డ్యామ్ ప్రాంగణమంతా పండుగ వాతావరణం

**ఆదోని, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జీవనాడిగా పేరుగాంచిన తుంగభద్ర జలాశయంలో పునరుద్ధరించిన 33 క్రెస్ట్ గేట్ల ప్రారంభోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో కొత్త క్రెస్ట్ గేట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఒకేసారి నాలుగు గేట్లను తెరిచి జలాశయ భద్రతకు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. కర్ణాటక ముఖ్యమంత్రి డికె శివకుమార్ తన ఆరాధ్య దైవమైన గంగాధర అజ్జయ్య స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్యామ్ గేట్ల మరమ్మతు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తవడంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ప్రవేశ ద్వారాలను పూలతో, విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. దక్షిణ భారతదేశ దృష్టిని ఆకర్షించిన ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కట్టుదిట్టమైన భద్రత వివిఐపిల పర్యటన నేపథ్యంలో జలాశయం పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జలాశయంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ గుర్తింపు కార్డులు, అధికారిక పాస్‌లు పరిశీలించిన తర్వాతే అనుమతించారు. బాంబు నిర్వీర్య దళాలు, శునక దళాలు కీలక ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాయి. ప్రముఖులను క్రెస్ట్ గేట్ల ప్రారంభోత్సవ ప్రదేశానికి ప్రత్యేక బ్యాటరీ వాహనాల్లో తరలించారు. భద్రతా ఏర్పాట్లను సీనియర్ పోలీసు అధికారులు స్వయంగా పర్యవేక్షించారు. పర్యాటకులకు నిరా శప్రారంభోత్సవం సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యల కారణంగా పర్యాటకులను జలాశయ ప్రాంగణంలోకి అనుమతించలేదు. భద్రతకు హైటెక్ రక్ష ణతుంగభద్ర జలాశయం చరిత్రలో తొలిసారిగా క్రెస్ట్ గేట్ల భద్రత కోసం అత్యాధునిక ట్రైయాక్సియల్ టిల్ట్ సెన్సార్ సాంకేతికతను అమలు చేశారు. సాంప్రదాయ తనిఖీ విధానాలకు బదులుగా డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అత్యాధునిక సెన్సార్ల ఏర్పాటు క్రెస్ట్ గేట్ల కీలక భాగాల్లో 10 ప్రాంతాల్లో ట్రైయాక్సియల్ టిల్ట్ సెన్సార్లను అమర్చారు. ఈ సెన్సార్లు గేట్లలో సంభవించే అతి సూక్ష్మమైన కదలికలు, వంపులు, ఒత్తిడి మార్పులను మూడు కోణాల్లో (ఎక్స్. వై. జెడ్ ) నిరంతరం పరిశీలిస్తాయి. గేట్లు మిల్లీమీటర్ స్థాయిలో కదిలినా వెంటనే గుర్తించే సామర్థం ఈ వ్యవస్థకు ఉంది. సెన్సార్లు సేకరించిన సమాచారాన్ని వైర్‌లెస్ రిపీటర్ల ద్వారా ప్రధాన నియంత్రణ కేంద్రానికి పంపిస్తాయి. దీంతో ఇంజనీర్లు ప్రతి క్షణం గేట్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించగలుగుతారు. లైవ్ డేటాతో ముందస్తు హెచ్చరికలు గరిష్ట నీటిమట్టం సమయంలో గేట్లపై పడే ఒత్తిడి, నిర్మాణ స్థిరత్వం, ఆపరేషన్ సమయంలో ఏర్పడే మార్పులను ఈ వ్యవస్థ నిరంతరం నమోదు చేస్తుంది. నిర్దేశిత పరిమితికి మించి కదలికలు లేదా ఒత్తిడి నమోదైతే వెంటనే హెచ్చరికలు జారీ అవుతాయి. దీంతో ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించే అవకాశం ఉంటుంది. భద్రతే ప్రథమ ప్రాధాన్య తగతంలో ప్లంబ్ లైన్ వ్యవస్థ ద్వారా గేట్లు, కాంక్రీట్ నిర్మాణాల స్థితిని పరిశీలించేవారు. ప్రస్తుతం అప్‌స్ట్రీమ్ ఒత్తిడి, లీకేజీలు తదితర అంశాలను కూడా కొత్త డిజిటల్ వ్యవస్థతో అనుసంధానించారు. లక్షలాది రైతులకు జీవనాధారమైన తుంగభద్ర జలాశయం భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రైవేటునుంచి ప్రభుత్వ బడులకు లక్షపైగా విద్యార్థులు



గురువారం పాఠశాల విద్యపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష దృశ్యం

>> యేడాది 159 పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా రూపాంతరం చెందాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణపైనా సమావేశంలో చర్చించారు. అధిక ఫీజుల నియంత్రణకు ఇతర రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ యేడాది సెప్టెంబర్ 5 నుంచి ఫేజ్1 కింద 175 లీప్ పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రి పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. భవిష్యత్‌లో క్లిక్కర్స్‌కు ఎఐ ట్యూటర్‌ను అనుసంధానించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఐఇఆర్ పిఎస్ రెగ్యులరైజేషన్, హై స్కూల్ ప్లస్‌లలో గెస్ట్ లెక్చరర్ల రిక్రూట్ మెంట్ అంశంపైనా సమావేశంలో చర్చించారు.

**త్వరలో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన..**

అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీతో పాటు విశాఖలో డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీ, మంగళగిరిలో స్కిల్ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ఇందుకు సంబంధించిన భవననమూనాలను మంత్రి పరిశీలించి పలు సూచనలు చేశారు. వచ్చేనెలలో అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీకి శంకుస్థాప నకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులువివరించారు. సమావేశంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి (ఇన్‌ఛార్జి)శ్యామలరావు, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభలో నూతన ఎంపీల ప్రమాణ స్వీకారం

## పెద్దల సభలో అడుగుపెట్టిన జనసేన

**విజయవాడ.జూన్ 25, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ నుంచి రాజ్యసభ సభ్యులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేసారు. పార్లమెంట్ ఎగువ సభలో వీరు తమ పదవీ ప్రమాణ స్వీకారాన్ని లాంఛనంగా పూర్తి చేశారు. కొత్తగా ఎన్నికైన ఎపి నేతలు లింగమనేని రమేశ్, సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణలతో రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ ఈ ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో ఒక ఆసక్తికరమైన ఘట్టం చోటు చేసుకుంది. జనసేన పార్టీ తరఫున పెద్దల సభలో అడుగుపెట్టిన మొట్టమొదటి ఎంపిగా లింగమనేని రమేష్ బాబు సరికొత్త చరిత్ర సృష్టించారు. తద్వారా ఎగువ సభలో జనసేన పార్టీ తన తొలి ఖాతాను అధికారికంగా తెరిచి రికార్డులకెక్కింది. టిడిపి నుంచి ఎన్నికైన చింతకాయల విజయ్ జాతీయ భాష అయిన హిందీలో ప్రమాణం చేసి సభ దృష్టిని ఆకర్షించారు. ఇక మిగిలిన ఎంపీలు తమ మాతృభాష అయిన తెలుగులో ప్రమాణ స్వీకారం చేసి తమ ప్రాంతీయ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే నూతన ఎంపీలు వెళ్లి ఛైర్మన్‌కు అభివాదం చేశారు. రాజ్యసభ సభ్యులుగా కొత్త బాధ్యతలు స్వీకరించిన ఈ నలుగురు ఎంపీలకు ఛైర్మన్ రాధాకృష్ణన్ ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



గురువారం రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్‌ను కలుసుకున్న చింతకాయల విజయ్

# రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్‌ను కలిసిన ఎంపి విజయ్

**విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త:** నూతన రాజ్యసభ సభ్యుడిగా చింతకాయల విజయ్ పార్లమెంట్ భవనంలో లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన నేరుగా రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్ ఛాంబర్‌కు వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దల సభకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుని, తొలిసారి ఎంపీగా బాధ్యతలు చేపట్టిన చింతకాయల విజయ్‌కు ఈ సందర్భంగా ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరార్

## అనకాపల్లిలో పట్టివేత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్ 25 (ప్రభాత వార్త ):** కాకినాడ జిల్లాలోని పెద్దాపురం సబ్ జైలులో తీవ్ర కలకలం రేగింది. బైక్ దొంగతనం కేసులో రిమాండ్ అనుభవిస్తున్న ఓ ఖైదీ జైలు అధికారుల కళ్లు గప్పి పరారవ్వడం స్థానికంగా సంచలనంగా మారింది.అయితే, పారిపోయిన ఖైదీని పోలీసులు చాకచక్యంగా గాలించి,అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై జైలర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బైక్ దొంగతనం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోతుల సుందరం అనే వ్యక్తి జైలు నుంచి పరారైనట్లు సమాచారం అందడంతో ఒక్కసారిగా సబ జైలు సిబ్బంది ఉలిక్కిపడ్డారు. అయితే ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చేందుకు జైలు అధికారులు గట్టిగానే ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఖైదీ ఎక్కడికీ వెళ్లలేదని, సబ్ జైల్ క్యాంటీన్‌లోనే దాక్కున్నాడంటూ అధికారులు బుకాయించే ప్రయత్నం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.

అంతటి భద్రత ఉండే సబ్ జైలు నుంచి ఖైదీ సుందరం ఎలా పరారయ్యాడు అన్న విషయంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. జైలు సిబ్బంది సహకారంతోనే సుందరం పారిపోయాడా అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఖైదీ తప్పించుకున్న తీరును తెలుసుకునేందుకు అధికారులు అర్ధరాత్రి వరకు జైలులోని సీసీటీవీ కెమెరాల పుటేజీని క్షుణ్ణంగా పరిశీలించారు.ఖైదీ పరారీ వెనుక అసలు నిజాలు ఏంటి జైలు సిబ్బంది నిరక్ష ్యం ఉందా లేక ఎవరైనా సహకరించారా? అనే కోణంలో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

# రెండేళ్లలో 4.51లక్షల ఇళ్ల నిర్మాణం

## ● డిసెంబర్‌కి మరో 4లక్షల పిఎంఎవై ఇళ్ల నిర్మాణం: మంత్రి పార్థసారథి

**విజయవాడ, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈరెండేళ్ళ కాలంలో రాష్ట్రంలో 4.51లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసామని, ఈఏడాది డిసెంబర్ నాటికి మరో 4లక్షల పియంఏవై (అర్బన్) ఇళ్ళను పూర్తిచేయటానికి చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గృహ నిర్మాణ సమస్యలపై నిరంతరం ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఫోన్ ద్వారా ప్రజల తెలిపి సమస్యలను తెలుసుకుంటున్నామని వాటిని విని వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం ఇళ్ళనిర్మాణానికి అనువుగా లేని ప్రాంతాల్లో పేదలకు ఇళ్ళస్థలాలు కేటాయించిందన్నారు. గతంలో కేటాయించిన లేఅవుట్‌లలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పియంఏవై-యు2 పథకం కింద పట్టణ ప్రాంతాల్లో గిరిజనులతోపాటు, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని, కొత్తగా వచ్చిన 10లక్షల దరఖాస్తుల్లో 8 నుండి 9లక్షల మంది అర్హులను గుర్తించినట్లు మంత్రి చెప్పారు. అర్హులకు త్వరలో ఇళ్ళస్థలాలు కేటాయిస్తామన్నారు. నూజివీడు నియోజకవర్గ అభి



వృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు సారధి స్పష్టం చేసారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజిలు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నూజివీడు పట్టణంల ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రింగ్‌రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు నిధులు విడుదలయ్యాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. మామిడి రైతుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందన్నారు. నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆదిపత్య రాజకీయాలు, ఆరాచక, విధ్వంసక చర్యలను ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఫోన్ ద్వారా తెలిపిన సమస్యలను సత్వరమే పరష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి సారధి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.

# జులైలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్

## ● నవ్యాంధ్రలో సరికొత్త క్రియేటివ్ ఎకానమీ విప్లవం: మంత్రి కందుల దుర్గేష్
## ● సినిమా మేకింగ్‌తో 'ఎఐ' అనుసంధానం ● 24 క్రాఫ్ట్స్‌పై ట్రైనింగ్‌కు 'జాడెక్స్' ప్లాన్
## ● సచివాలయంలో మంత్రి దుర్గేష్‌తో 'జాడెక్స్' ప్రతినిధులు భేటీ



**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర రంగానికి సరికొత్త గ్లామర్, గ్లోబల్ టెక్నాలజీని అద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సరికొత్త క్రియేటివ్ ఎకానమీకి తెరలేపింది. ఏపీ యువతలోని సినిమా ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ, ఫిల్మ్ డెవలప్‌మెంట్‌కు అత్యంత ప్రాధాన్యత నిచ్చేలా జూలైలో క్రియేటివ్ ఎకానమీపై ఒక వర్క్‌షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్‌ను 'జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్' ఫౌండర్ దివ్య కొనకళ్ల, కోఫౌండర్ శశికుమార్ పెయ్యాల మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ, ఫిల్మ్ మేకింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించాలన్న వారి వినూత్న ప్రతిపాదనకు మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. తద్వారా ఔత్సాహిక చిత్ర నిర్మాతలు, నూతన కళాకారులు, సాంకేతిక నిపుణులు, రచయితలు, డిజిటల్ కంటెంట్ క్రియేటర్లకు సినిమా నిర్మాణంలోని అత్యాధునిక సాంకేతికతలను పరిచయం చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక పరిశ్రమ నిపుణుల పర్యవేక్షణలో వెండితెర అద్భుతాన్ని ఆవిష్కరించే 24 క్రాఫ్ట్స్ లో మెళకువలపై ఈ వర్క్‌షాప్‌లో ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. కథాభివృద్ధి, స్క్రీన్ ప్లే, ఏఐ సహాయక చిత్ర నిర్మాణం తదితర అంశాలపై పాల్గొనే వారికి లైవ్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తామన్నారు.

"ఆంధ్రప్రదేశ్ యువతలో అద్భుతమైన సృజనాత్మకత ఉంది. వారికి సరైన వేదిక, ఆధునిక సాంకేతికత తోడైతే టాలీవుడ్‌లో సరికొత్త సంచలనాలు సృష్టిస్తారు. ఈ క్రియేటివ్ ఎకానమీ వర్క్‌షాప్ ద్వారా స్థానిక టాలెంట్‌కు పెద్దపీట వేసి, ఏపీని సినిమా హబ్‌గా మారుస్తాం" అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. జాడెక్స్ ఫౌండర్ దివ్య కొనకళ్ల మాట్లాడుతూ.. మంత్రి కందుల దుర్గేష్ విజనరీ ఆలోచనలకు తగ్గట్టుగా, ఈ వర్క్‌షాప్‌ను కేవలం థియరీ క్లాసుల్లా కాకుండా, ప్రతి ఒక్కరికీ ప్రాక్టికల్ అనుభూతిని ఇచ్చేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# అంతర్జాతీయ స్థాయికి ఎపి పర్యాటకం

## ● పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని ఆ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేసారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో పర్యాటక రంగాన్ని శరవేగంతో ముందుకు తీసుకుని వెళ్తామన్నారు. ఎపికి పెట్టుబడులను ఆకర్షించడం, పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తోందన్నారు. సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్‌ను ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా పర్యాటక రంగాభివృద్ధిపై పలు కీలక సూచనలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. త్వరలోనే రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లు, ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని మంత్రి దుర్గేశ్ తెలిపారు. జులై రెండవ వారంలో పర్యాటక శాఖతో ప్రత్యేకంగా భేటీ కానున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వారి సూచనలు, మార్గదర్శకాలతో తదుపరి కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

అలాగే, సెప్టెంబర్‌లో జరగనున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ సమావేశంపై అధ్యయనం చేసి ఒక నివేదికను సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. ప్రధాన పర్యాటక ప్రాంతాలలో స్థానిక ప్రజలు, అధికారులు, ఆపరేటర్ల భాగస్వామ్యంతో 'డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ కమిటీల్ను వేయాలని ప్రతిపాదించారు. ప్రత్యేక యాత్రా సర్క్యూట్‌ల కోసం రైల్వేలు, ఎయిర్‌లైన్స్, క్రూజ్ ఆపరేటర్లతో వెంటనే చర్చలు జరపాలని కోరారు. ఏపీ ఛాంబర్స్ చేసిన ఈ ప్రతిపాదనలపై మంత్రి కందుల దుర్గేశ్ సానుకూలంగా స్పందించారు. పెండింగ్‌లో ఉన్న పర్యాటక ప్రాజెక్టుల క్లియరెన్స్‌ను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. పర్యాటక ప్యాకేజీల ప్రమోషన్ కోసం ఏపీ ఛాంబర్స్ నెట్‌వర్క్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.


AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

**అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ ఇచ్చిన పట్టిక ప్రకారం పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 21630000013159, మేడిశెట్టి పట్టాభి రామారావు (రుణగ్రహీత), మేడిశెట్టి నాగ దుర్గ (సహ-రుణగ్రహీత), | 10-ఫిబ్రవరి-26 రూ. 8,80,206/- ఎనిమిది లక్షల ఎనభై వేల రెండు వందల ఆరు రూపాయలు మాత్రమే 09-ఫిబ్రవరి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా, మండపేట మండలం, అనపర్తి SRO పరిధిలోని కేశవరం గ్రామ పంచాయతీ, కేశవరం గ్రామంలోని RS నం. 199/9 కింద ఉన్న స్థలం మరియు అందులోని మంగళూరు పెంకుటి ఇల్లు. దీని విస్తీర్ణం 58.125 చదరపు గజాలు లేదా 48.600 చదరపు మీటర్లు మరియు ఇంటి విస్తీర్ణం 381 చదరపు అడుగులు ఇంటి నం. 3-449. సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పున: ప్రధాన రహదారి 33-10, పడమరన: తోటకూర సాంబయ్య స్థలం 33-10, ఉత్తరాన: పంచాయతీ రోడ్డు 15-05, దక్షిణాన: అల్లంపల్లి వెంకట కిషోర్ స్థలం 15-05.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660000355422, బొందాల జార్జి (రుణగ్రహీత), బొందాల అనూష (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,42,916/- ఐదు లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల పదహారు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి వివరాలు: పశ్చిమ గోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, అనంతపల్లి సబ్-రిజిస్ట్రీ పరిధి, ధుమంతునిగూడెం గ్రామ పంచాయతీ, ధుమంతునిగూడెం గ్రామం, RS నం. 81/4 లోని 121 చదరపు గజాల స్థలం మరియు అందులోని RCC భవనం పాత ఇంటి నం. 1-209 = కొత్త ఇంటి నం. 2-123 ఈ క్రింది సరిహద్దుల మధ్య - **తూర్పున: బొందాల బలరాజు గారి ఇల్లు మరియు 7 అడుగుల వెడల్పు గల దారి, పడమరన: పోలుమటి బలరాజు గారి ఇంటి స్థలం, ఉత్తరాన: బొందాల వెల్లారావు గారి ఇంటి స్థలం, దక్షిణాన: పంచాయతీ రోడ్డు**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000032729, మోపాటి నాగ శ్రీనివాసు (రుణగ్రహీత), మోపాటి దేవి (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 9,40,771/- రూపాయలు తొమ్మిది లక్షల నలభై వేల ఏడు వందల డెబ్బై ఒకటి మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, శ్రీ రాజానగరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, కలవచెర్ల గ్రామ పంచాయతీ ప్రాంతం, కలవచెర్ల రెవెన్యూ గ్రామం, సర్వే నం. 377/1 లోని 168 చదరపు గజాల స్థలం మరియు అందులోని డోర్ నం. 2-40/2 గల RCC డాబా ఇల్లు. ఈ సరిహద్దుల మధ్య ఉన్న 168 చదరపు గజాల స్థలం మరియు అందులోని డాబా ఇల్లు, తలుపులు, ద్వారబంధాలు, విద్యుత్ సదుపాయం, నీటి మార్గాలు మరియు సాధారణ వినియోగ హక్కులతో సహా. సరిహద్దులు - **తూర్పున: 56 అడుగులు - బిలం వెంకటలక్ష్మి గారి ఇల్లు, పడమరన: 56 అడుగులు - పిల్ల కనకమ్మ గారి ఇల్లు, ఉత్తరాన: 27 అడుగులు - పంచాయతీ సి.సి. రోడ్డు, దక్షిణాన: 27 అడుగులు - తత్ర సుబ్బారావు గారి స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000035913, మల్లిపూడి కిషోర్ (రుణగ్రహీత), మల్లిపూడి లక్ష్మి (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 7,72,394/- ఏడు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-2026 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు సబ్-డివిజన్ పరిధి, చాగల్లు మండలం, చిక్కాల గ్రామ పంచాయతీ ప్రాంతం, చిక్కాల గ్రామం, ఆర్.ఎస్. నం. 741/3 లోని మొత్తం ఎక.0-98 సెంట్ల స్థలంలో, ఆగ్నేయ దిశలో సమీప డోర్ నం. 6-57 వద్ద ఉన్న ఎక.0-12 ఎకరాల విస్తీర్ణంలో, 0-03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాల ఖాళీ స్థలం. ఇందులో 110 చదరపు గజాల స్థలం మరియు దాత ఏర్పాటు చేసిన దారి స్థలంలో 1/4 వంతు అవిభక్త ఉమ్మడి హక్కు 35.2 చదరపు గజాలు కలిపి మొత్తం 145.2 చదరపు గజాల ఖాళీ స్థలం, సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని సాధారణ అనుభవ హక్కులతో సహా. సరిహద్దులు: **తూర్పున: 28-0 అడుగులు 7 1/2 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి, పడమరన: 27-9 అడుగులు మల్లిపూడి బాబ్జీ స్థలం, ఉత్తరాన: 35-5 అడుగులు మల్లిపూడి అన్వేష్ స్థలం, దక్షిణాన: 35-5 అడుగులు మల్లిపూడి శేఖర్ భవనం మరియు కొంతమంది గ్రహీతల స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001386904 & 24660001849333, వజ్రగొట్టి సింహాచలం (రుణగ్రహీత), వజ్రగొట్టి బేబీకుమారి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-2026 రూ. 10,48,701/- పది లక్షల నలభై ఎనిమిది వేల ఏడు వందల ఒక రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, శ్రీ కొవ్వూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, కపావరం పంచాయతీ, దొమ్మేరు శివారు కపావరం గ్రామం, 15వ బ్లాక్, రివిజన్ సర్వే నం. 404/1లో ఉన్న 223.22 చదరపు గజాల స్థలం మరియు దానిలో ఉన్న పాత డోర్ నం. 15-67, (ప్రస్తుత డోర్ నం. 15-66, అసెస్‌మెంట్ నం. 477 కలిగిన ఆర్.సి.సి. డాబా ఇల్లు. సరిహద్దులు మరియు కొలతలు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 223.22 చదరపు గజాలు లేదా 186.640 చదరపు మీటర్లు స్థలం మరియు అందులో పైన పేర్కొన్న డోర్ సంఖ్యతో కూడిన ఆర్.సి.సి. డాబా ఇల్లు (తలుపులు, ద్వారాలు, అల్మారాలు, కిటికీలు, సీలింగ్, విద్యుత్ సర్వీసు, సాధారణ దారి, నీరు, డ్రైనేజీ మరియు అన్ని సాధారణ వినియోగ హక్కులతో సహా). **తూర్పున: 41.0 అడుగుల పంచాయతీ రోడ్డు, పడమరన: తుపాకుల గోపాల కృష్ణ గారి ఇంటి స్థలం 41.0 అడుగులు, ఉత్తరాన: పేరాబత్తుల కిట్టయ్య గారి ఇంటి స్థలం 49.0 అడుగులు, దక్షిణాన: కట్ట సత్యనారాయణ గారి ఇంటి స్థలం 49.0 అడుగులు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24630000007095, సభావతు బాబు నాయక్ (రుణగ్రహీత), సభావతు ఆదిలక్ష్మి బాయి (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 రూ. 5,45,858/- ఐదు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే 03-జనవరి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
పల్నాడు జిల్లా, నరసరావుపేట రోడ్డు, వినుకొండ SRO, బొల్లాపల్లి మండలం, లాలిపురం గ్రామ పంచాయతీ, మెల్లవాగు గ్రామం, సర్వే నం. 217/1, అసెస్‌మెంట్ నం. 325, ఇంటి నం. 3-125. ఇందులో 98 చదరపు గజాల స్థలం మరియు దానిపై నిర్మించిన 200 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC నివాస గృహం. దీని సరిహద్దులు: **తూర్పున - దాత సభావతు బాబు నాయక్ యొక్క మిగిలిన స్థలం, పడమరన - సిమెంట్ రోడ్డు, ఉత్తరాన - నడిచే దారి, దక్షిణాన - కేతావతు బుజ్జి నాయక్ ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24630000038796, దొప్పలపూడి వెంకట్రావు (రుణగ్రహీత), దొప్పలపూడి ఇంద్రమ్మ (సహ-రుణగ్రహీత), | 01-సెప్టెంబర్-25 రూ. 7,16,009/- ఏడు లక్షల పదహారు వేల తొమ్మిది రూపాయలు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
పల్నాడు జిల్లా, నరసరావుపేట రోడ్డు, వినుకొండ SRO, సావల్యాపురం మండలం, వెలుపూరు గ్రామ పంచాయితీ, వెలుపూరు గ్రామం, సర్వే నం. 270/E, ఇంటి నం. 2-153, అసెస్‌మెంట్ నం. 1431. ఇందులో 88.77 చదరపు గజాలు లేదా 74.56 చదరపు మీటర్లు విస్తీర్ణంలో, 700 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC పైకప్పుతో నిర్మించిన నివాస గృహం విద్యుత్ మీటర్, విద్యుత్ ఫిక్చర్లు మరియు ఇంటికి సంబంధించిన ఇతర సామాగ్రితో సహా ఉంది. దీని మొత్తం కొలత తూర్పు-పడమర మరియు ఉత్తర-దక్షిణ దిశలలో 798.93 చదరపు అడుగులు ఉంటుంది; ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలు కూడా కలిసి ఉంటాయి. సరిహద్దులు: **తూర్పున దొప్పలపూడి వెంకట స్వామి ఇల్లు, పడమరన దొప్పలపూడి రాజారావు ఇల్లు, ఉత్తరాన సిమెంట్ రోడ్డు, దక్షిణాన దొప్పలపూడి యేసు ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24630000044354, మేఘావతు అంజిబాయి (రుణగ్రహీత), మేఘావతు జీవల నాయక్ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 8,49,780/- ఎనిమిది లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, వినుకొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, ఇపూరు మండలం, ఇపూరు గ్రామ పంచాయతీ, ఇపూరు గ్రామం, సర్వే నం. 271-15, అసెస్‌మెంట్ నం. 1204, డోర్ నం. 885. దీనిలో 169.4 చదరపు గజాలు లేదా 141.635 చదరపు మీటర్లు విస్తీర్ణంలో, 570 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC పైకప్పు కలిగిన నివాస గృహం విద్యుత్ మీటర్, విద్యుత్ ఫిక్చర్లు మరియు ఇంటికి సంబంధించిన ఇతర అనుబంధ వస్తువులతో సహా. తూర్పు నుండి పడమర మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు మొత్తం 1524.6 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు అందులో ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. సరిహద్దులు: **తూర్పున పంచాయతీ బజార్, పడమరన బానావతు కోటేశ్వర నాయక్, ఉత్తరాన మేఘావతు సంధ్య నాయక్, దక్షిణాన మేఘావతు చంద్రు నాయక్.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001735917, అలూరి మోషే (రుణగ్రహీత), అలూరి యశోద (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,00,305/- ఐదు లక్షల మూడు వందల ఐదు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** : నరసరావుపేట రెవెన్యూ డివిజన్, నరసరావుపేట సబ్-డివిజన్, రొంపిచర్ల మండలం, సంతగుడిపాడు గ్రామ పంచాయతీ, సంతగుడిపాడు గ్రామం, సర్వే నం. 151/A, అసెస్‌మెంట్ నం. 1331, డోర్ నం. 5-261. దీనిలో 72.6 చదరపు గజాలు లేదా 60.70 చదరపు మీటర్లు విస్తీర్ణంలో, 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC పైకప్పు కలిగిన నివాస గృహం. మొత్తం 653.4 చదరపు అడుగుల విస్తీర్ణం అందులో ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. **తూర్పున: అలూరి నాగయ్య గారి స్థలం, పడమరన: లింగంగుంట్ల మాణిక్యరావు గారి స్థలం, ఉత్తరాన: అలూరి చిన్నీ గారి ఇల్లు, దక్షిణాన: పంచాయతీ రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 25660000335005, అనకాపల్లి శివ శంకర్ (రుణగ్రహీత), అనకాపల్లి నాగమణి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,43,448/- రూపాయలు ఆరు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల నలభై ఎనిమిది మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
డోర్ నం. 104-11-175 గల డాబా ఇల్లు మరియు 54.31 చదరపు గజాల స్థలం సర్వే నం. 46. ఇది శ్రీ కడియం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి లోని రాజమహేంద్రవరం రూరల్ మండలం, మోరంపూడి గ్రామం, హుకుంపేట గ్రామ పంచాయతీ, 11వ బ్లాక్‌లో ఉంది. ఆస్తి వివరాలు: 54.31 చదరపు గజాలు లేదా 45.40 చదరపు మీటర్ల స్థలం మరియు అందులోని డోర్ నం. 104-11-175 గల డాబా ఇల్లు విద్యుత్ సర్వీస్ నం. 1433806309018751. సాధారణ దారులు, నీటి ప్రవాహ మార్గాలు మరియు అన్ని సాధారణ అనుభవ హక్కులతో కూడినది. సరిహద్దులు: **తూర్పున 19.9 అడుగుల రోడ్డు, పడమరన 19.9 అడుగుల రోడ్డు, ఉత్తరాన 24.9 అడుగుల మేర చుక్కా పెద్దింట్ల గారి ఇల్లు, దక్షిణాన 24.9 అడుగుల మేర అనువులపూడి దుర్గా భవాని గారి ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660001205449, పుచ్చగింజల నారాయణస్వామి (రుణగ్రహీత), పుచ్చగింజల జయలక్ష్మి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,87,376/- ఐదు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
అనంతపురం జిల్లా, అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా, బుక్కరాయసముద్రం మండలం, రెడ్డిపల్లె గ్రామ పంచాయతీ మరియు గ్రామం పరిధిలోని 1వ వార్డులో ఉన్న ఇంటి నంబర్ 1-41 గల ఆస్తి. వివరాలు: ఇంటి నంబర్ 1-41, అసెస్‌మెంట్ నంబర్ 462, సర్వే నంబర్ 32/2, విస్తీర్ణం ఎక.0-03.75 సెంట్లు లేదా 181.5 చదరపు గజాలు / 589 చదరపు అడుగులు మరియు తూర్పు వైపున రాస్తా (దారి) ఉంది. సర్వే నంబర్ 32/2లో దక్షిణం నుండి ఉత్తరం వైపుకు ఎక.0.15 సెంట్ల విస్తీర్ణంలో గట్టు ఉంది. రుణగ్రహీతలు/దరఖాస్తుదారులు: 1) పుచ్చగింజల జయలక్ష్మి, 2) పుచ్చగింజల రాజు, 3) పుచ్చగింజల గోపి, 4) పుచ్చగింజల రామచంద్ర. సరిహద్దులు - **తూర్పు: పుచ్చగింజల నారాయణ స్వామి తండ్రి: పి. చిన్న రుసింగప్ప ఆస్తి; పడమర: పుచ్చగింజల నారాయణ స్వామి తండ్రి: చిన్న రుసింగప్ప ఆస్తి; ఉత్తరం: పుచ్చగింజల రామచంద్ర ఆస్తి; దక్షిణం: పుచ్చగింజల గోపి ఆస్తి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000541959, కరణం ప్రమీలమ్మ (రుణగ్రహీత), కరణం శ్రీనివాసులు (సహ-రుణగ్రహీత), | 01-సెప్టెంబర్-25 రూ. 8,71,187/- ఎనిమిది లక్షల డెబ్బై ఒక వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 20-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా (R.D.) మరియు అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా (S.R.D.) పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం, ఉంతలూరు గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆస్తి. వివరాలు: స్వభావం - ప్రభుత్వ భూమి, మెట్ట భూమి, సర్వే నం. 198-1, విస్తీర్ణం 0.03.67 ఎకరాలు, ఇంటి స్థలం 0.016 ఎకరాలు, ఇంటి నం. 1-119, అసెస్మెంట్ నం. 6. కొలతలు: తూర్పు-పడమర 40 అడుగులు 12.19 మీటర్లు, ఉత్తర-దక్షిణ 40 అడుగులు లేదా 12.19 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 177.77 చదరపు గజాలు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర 20 అడుగులు, ఉత్తర-దక్షిణ 30 అడుగులు; మొత్తం విస్తీర్ణం 600 చదరపు అడుగులు. మొత్తం విస్తీర్ణం: 0.03.67 ఎకరాలు లేదా 177.77 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున సి.సి. రోడ్డు, పడమరన ఎం. కొండమీద రాయుడు గారి ఇల్లు, ఉత్తరాన ఎం. కొండమీద రాయుడు గారి ఖాళీ స్థలం, దక్షిణాన రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001366483, పిన్నదారి శంకర్ (రుణగ్రహీత), పిన్నదారి పద్మావతి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 7,52,663/- ఏడు లక్షల యాభై రెండు వేల ఆరువందల అరవై మూడు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
అనంతపురం RD మరియు సింగనమల SRD పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం, చెన్నంపల్లి గ్రామ పొలం, బొమ్మలటపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం, 1వ వార్డులో ఉన్న ఆస్తి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. స్వభావం-ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నం. 484-3, విస్తీర్ణం ఎకరం 0.01.65, ఇంటి నం. 1-275, అసెస్మెంట్ నం. 275. ఖాళీ స్థలం కొలతలు: తూర్పు-పడమర: 18 అడుగులు లేదా 5.48 మీటర్లు; ఉత్తర-దక్షిణం: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 80 చదరపు గజాలు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర: 18 అడుగులు లేదా 5.48 మీటర్లు; ఉత్తర-దక్షిణం: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 720 చదరపు అడుగులు. ఇల్లు మరియు ఖాళీ స్థలం సరిహద్దులు: **తూర్పున కెంచల బయ్యమ్మ ఇల్లు, పడమరన బి. రాజా కుల్లయప్ప ఇల్లు, ఉత్తరాన రోడ్డు, దక్షిణాన సాకె తిరుపాలు ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660002606364 & 23660000278445, పోస వెంకటేష్ (రుణగ్రహీత), పోస ఉమాదేవి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,29,389/- (రూ. ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) & రూ. 7,24,670/- (రూ. ఏడు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల డెబ్బై మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
అనంతపురం R.D మరియు సింగనమల SRD పరిధిలోని కొండక్రింద అగ్రహారం పొలం హద్దులు, దయ్యాలకుంటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు: బాబు ప్రభుత్వ మెట్ట భూమి సర్వే నం. 149-1B, D.No. 4-371, Asst No. 371, విస్తీర్ణం 102.94 చదరపు గజాలు. కొలతలు: తూర్పు నుండి పడమరకు 42.5 అడుగులు లేదా 12.96 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 21.8 అడుగులు లేదా 6.64 మీటర్లు; ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమరకు 31.7 అడుగులు లేదా 9.66 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 21.8 అడుగులు లేదా 6.64 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 691.06 చదరపు అడుగులు మొత్తం విస్తీర్ణం 102.94 చదరపు గజాలు. హద్దులు - **తూర్పు: సి.సి. రోడ్డు, పడమర: జి. రామ్మోహన్ ఇల్లు, ఉత్తరం: పి. శ్రీనివాసులు ఇల్లు, దక్షిణం: రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001115846 & 24660000771995, తెలుగు పద్మావతి (రుణగ్రహీత), తెలుగు హేమసుందర్ (సహ-రుణగ్రహీత) | 01-సెప్టెంబర్-25 రూ. 5,66,273/- రూ. ఐదు లక్షల అరవై ఆరు వేల రెండు వందల డెబ్బై మూడు మాత్రమే రూ. 1,50,242/- ఒక లక్షా యాభై వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
డాక్యుమెంట్ ప్రకారం సర్వే నం. 156, డోర్ నం. 1-128/1, వీరభద్రస్వామి ఆలయం దగ్గర, తాటిపాడు గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నందికొట్కూరు, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన గృహ ఆస్తి. మొత్తం విస్తీర్ణం 96.77 చదరపు గజాలు. గృహ ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్) కొలతలు: తూర్పు వైపు 13.0, పడమర వైపు 13.0, ఉత్తర వైపు 67.6, దక్షిణ వైపు 67.6. మొత్తం విస్తీర్ణం 96.77 చదరపు గజాలు; ప్లాట్ విస్తీర్ణం 442.0 చదరపు అడుగులు (RCC నిర్మాణం). సరిహద్దులు: **తూర్పున రాముడు గారి ఇల్లు, పడమరన సురేంద్ర గారి ఇల్లు, ఉత్తరాన ఎడిగ ఎల్లప్ప గారి భూమి, దక్షిణాన రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660001360165, చాకలి మద్దిలేటి (రుణగ్రహీత), చాకలి మమత (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 7,06,901/- ఏడు లక్షల ఆరు వేల తొమ్మిది వందల ఒక రూపాయి మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఇంటి ఆస్తి H.No. 2-82/2, Sy. No. 149B, తాటిపాడు గ్రామ పంచాయతీ, జూపాడు బంగ్లా 35 బల్లవరం మండలం, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. మొత్తం విస్తీర్ణం 54.16 చదరపు గజాలు. కొలతలు (గ్రౌండ్ ఫ్లోర్): తూర్పు వైపు 37'5", పడమర వైపు 37'5", ఉత్తరం వైపు 13'0", దక్షిణ వైపు 13'0". మొత్తం వైశాల్యం 54.16 చదరపు గజాలు, ప్లాట్ వైశాల్యం 351 చదరపు అడుగులు (RCC). సరిహద్దులు - **తూర్పు: జయరాముడు ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: జనార్ధన్ గౌడ్ ఇల్లు, దక్షిణం: చాకలి మహేష్ ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660000273794, డి. మూర్తు జావలి (రుణగ్రహీత), రసూల్ బీ దూదెకుల (సహ-రుణగ్రహీత), | 10-ఫిబ్రవరి-26 రూ. 10,87,955/- పది లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే 09-ఫిబ్రవరి-26 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఇంటి ఆస్తి Sy. No. 183/B/2B, H.No. 2-373/B3, మండలం గ్రామం, జూపాడు బంగ్లా మండలం, మండలం జి.పి. నందికొట్కూరు సబ్-డివిజన్, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా సర్వే నం. 182/B/2B, ఇంటి నం. 2-373/B3, మండలం గ్రామం, జపాడు బంగ్లా, మండలం, మండలం జి.పి., నందికొట్కూరు సబ్-డివిజన్, నంద్యాల జిల్లా. మొత్తం విస్తీర్ణం: 145.70 చదరపు గజాలు. కొలతలు: ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్) కొలతలు - **తూర్పు వైపు: 32.8, పడమర వైపు: 32.8, ఉత్తరం వైపు: 40.0, దక్షిణం వైపు: 40.0.** మొత్తం విస్తీర్ణం 145.70 చ.గజాలు, ప్లాట్ సరిహద్దులు - **తూర్పున: దారి, పడమరన: ప్రభుత్వ భూమి, ఉత్తరాన: దారి, దక్షిణాన: పి. అబ్దుల్ అజీజ్ ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001451393, మేల మనోహర్ బాబు (రుణగ్రహీత), మైలామేరమ్మ (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 4,98,956/- నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
డాక్యుమెంట్ ప్రకారం సర్వే నం. 693/A2B, ఇంటి నం. 4-60, కాసా నగర్, జూపాడు బంగ్లా గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన గృహ ఆస్తి. బన్నూరు రెవెన్యూ గ్రామం, మొత్తం విస్తీర్ణం 245.44 చదరపు గజాలు. కొలతలు: (గ్రౌండ్ ఫ్లోర్): తూర్పున 47.0, పడమరన 47.0, ఉత్తరాన 47.0, దక్షిణాన 47.0; మొత్తం వైశాల్యం 245.44 చదరపు గజాలు, ప్లాట్ వైశాల్యం 650.00 చదరపు అడుగులు (RCC నిర్మాణం). సరిహద్దులు - **తూర్పు: చిన్న మల్లయ్య గారి ఇల్లు, పడమర: ప్రజా రహదారి, ఉత్తరం: మైల మనోహర్ బాబు గారి ఇల్లు, దక్షిణం: నాగరాజు గారి ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001289577, బత్తిని మహేశ్వరమ్మ (రుణగ్రహీత), బత్తిని రాజా కుమార్ (సహ-రుణగ్రహీత), | 04-ఫిబ్రవరి-26 రూ. 4,65,422/- నాలుగు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే 03-ఫిబ్రవరి-26 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
"డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఇంటి ఆస్తి - సర్వే నం. 47/5, ఇంటి నం. 262, తంగడెంచ గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. వివరాలు: డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, సర్వే నం. 47/5, ఇంటి నం. 262, తంగడెంచ గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నంద్యాల జిల్లా; మొత్తం విస్తీర్ణం 145.66 చదరపు గజాలు. ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్) కొలతలు: తూర్పు వైపు 28'5", పడమర వైపు 28'5", ఉత్తరం వైపు 46'0", దక్షిణం వైపు 46'0". సరిహద్దులు - **తూర్పున: సంజీవయ్య భూమి, పడమరన: మేదరి సుబ్బన్న ఇల్లు, ఉత్తరాన: తెప్పలి వెంకటేశ్వర్లు భూమి, దక్షిణాన: రోడ్డు."**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660000163012 & 23660002171132, యర్ర లక్ష్మీ దేవి (రుణగ్రహీత), యర్ర పుల్లన్న (సహ-రుణగ్రహీత), | 28-నవంబర్-24 రూ. 9,18,362/- తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల మూడు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే 13-నవంబర్-24 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని బి. యలేరు గ్రామ పొలం, బి. యలేరు గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఉన్న ఆస్తి. దీని కొలతలు: తూర్పు నుండి పడమరకు - 71 లింకులు లేదా 46.86 అడుగులు లేదా 14.30 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణానికి - 71 లింకులు లేదా 46.86 అడుగులు లేదా 14.30 మీటర్లు. సరిహద్దులు: **తూర్పున - రోడ్డు, పడమరన - ప్లాట్ నం. 11 మరియు 12, ఉత్తరాన - ప్లాట్ నం. 19, దక్షిణాన - ప్లాట్ నం. 17.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660002511452 & 23660002402089, కుంచం సోమశేఖర రెడ్డి (రుణగ్రహీత), కుంచం ముత్యాలమ్మ (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 రూ. 3,05,080/- మూడు లక్షల ఐదు వేల ఎనభై రూపాయలు మాత్రమే) ఎ రూ. 10,31,851/- పది లక్షల ముప్పై-ఒక వేల ఎనిమిది వందల యాభై-ఒక రూపాయలు మాత్రమే 01-జనవరి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
అనంతపురం జిల్లా, రాతాడు మండలం, పాలచర్ల గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని (అనంతపురం మరియు అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో) ఇంటి నంబర్ 1A-11 గల ఆస్తి. వివరాలు: అసెస్‌మెంట్ నం. 11, ఇంటి నం. 1A-11, సర్వే నం. 314, విస్తీర్ణం 172.33 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున బి. రమణ రెడ్డి గారి ఇల్లు, పడమరన ఎస్. అంజన రెడ్డి గారి ఇల్లు, ఉత్తరాన రోడ్డు, దక్షిణాన బి. శివ రెడ్డి గారి ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001793648, వేల్పూల నవ మోహన్ (రుణగ్రహీత), వేల్పూల కల్పన (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 7,98,682/- ఏడు లక్షల తొంభై-ఎనిమిది వేల ఆరు వందల ఎనభై-రెండు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - బుచ్చిరెడ్డిపాళెం సబ్-జిల్లా - బుచ్చిరెడ్డిపాళెం మండలం - ఇస్కపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మేజర్ పొల్లప్రోలు గ్రామం - సర్వే నం. 330 - హరిజనవాడ ప్రాంతం - అసెస్‌మెంట్ నం. 131 గల ఆర్.సి.సి. ఇల్లు. సరిహద్దులు/వివరాలు: 12.9 అంకణాలు లేదా 103.2 చదరపు గజాల స్థలం; ఇందులో 288 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్.సి.సి. ఇల్లు మరియు 270 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఏ.సి.సి. ఇల్లు ఉన్నాయి. నిర్మాణాలు మరియు అమరికలతో సహా, విద్యుత్ సర్వీస్ నం. 3241507000470 మొదలైనవి. **తూర్పున: ఎస్. బాలయ్య ఇల్లు & స్థలం, పడమరన: రోడ్డు, ఉత్తరాన: వి. పెద్ద రమణయ్య ఇల్లు & స్థలం, దక్షిణాన: రోడ్డు**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24630000044414, కాకని నాగేంద్ర (రుణగ్రహీత), కాకని శ్రావణి (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 7,03,682/- ఏడు లక్షల మూడు వేల ఆరువందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 20-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి వివరాలు: SPSR నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, పంచేడు గ్రామ పంచాయతీ, పంచేడు గ్రామం, L.P. నం. 29, సర్వే నం. 46లో 20 అంకణాలు లేదా 160 చదరపు గజాల స్థలం; ఇందులో అసెస్‌మెంట్ నం. 369 కలిగిన RCC స్లాబ్ ఇల్లు మరియు స్థలం మొదలైనవి. సరిహద్దులు: ఈ సరిహద్దుల మధ్య 20 అంకణాలు లేదా 160 చదరపు గజాల స్థలం, అందులో 06 అంకణాలు లేదా 432 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC స్లాబ్ ఇల్లు; ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపు చట్రాలు, కిటికీలు, సీలింగ్ సామాగ్రి, విద్యుత్ సర్వీస్ H.S.C. నం. 3724408000224 మీటర్ మొదలైనవి మరియు అన్ని అనుబంధ హక్కులతో సహా. **తూర్పున: పప్పు చిన వెంకయ్య భూమి, పడమరన: రోడ్డు, ఉత్తరాన: ముటకట్ల కనకమ్మ ఇల్లు, దక్షిణాన: రోకాటి రాజశేఖర్ ఇల్లు**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000383795, గొల్ల మనోహర్ (రుణగ్రహీత), గొల్ల రాధమ్మ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 7,83,155/- ఏడు లక్షల ఎనభై మూడు వేల నూట యాభై ఐదు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా - గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ - గూడూరు మండలం - చెన్నూరు బిట్ 2, చెన్నూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, బేస్తవారి వీధి. పాత వార్డు నం. 8 / కొత్త వార్డు నం. 9, సర్వే నం. 1688/2A పరిధిలో; అసెస్‌మెంట్ నం. 674 మరియు 675 క్రింద H.D. నం. 1 మరియు 1-A కలిగిన RCC ఇంటి నిర్మాణం. విస్తీర్ణం: 30 అంకణాలు లేదా 240 చదరపు గజాల స్థలం; ఇందులో 817 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు భాగాలుగా నిర్మించిన ACC షీట్ ఇల్లు, ఇతర నిర్మాణాలు మరియు అమరికలతో H.S.C. నం. 3526 మరియు 1338 మొదలైనవి సహా. సరిహద్దులు: **తూర్పున - ఈ ఆస్తి కాంపౌండ్ వాల్‌కు ఆనుకుని ఉన్న B.C. కాలనీ రోడ్డు; పడమరన - వీధి; ఉత్తరాన - ఈ ఆస్తికి ఆనుకుని ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ ఆలయ కాంపౌండ్ వాల్; దక్షిణాన - ఈ స్థలం కాంపౌండ్ వాల్‌కు ఆనుకుని ఉన్న ఇంటి గోడ & ముంగర కళ్యాణికి చెందిన స్థలం/దారి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001191641, కుంబా కనకయ్య (రుణగ్రహీత), కుంబా గంగమ్మ (సహ-రుణగ్రహీత), | 15-డిసెంబర్-25 రూ. 5,22,067/- రూ. 5,22,067/- అక్షరాలా ఐదు లక్షల ఇరవై రెండు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే 12-డిసెంబర్-25 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, గూడూరు మండలం, తిప్పవరపాడు గ్రామ పంచాయతీ, చెన్నూరు బిట్-1. సర్వే నంబర్ 1075లో, అసెస్‌మెంట్ నంబర్ 1029019704 మరియు HD నంబర్ 2/500-2 కలిగిన నివాస గృహం. దీని విస్తీర్ణం 22 అంకణాలు లేదా 176 చదరపు గజాల స్థలం మరియు దానిపై నిర్మించిన 378 చదరపు అడుగుల విస్తీర్ణం గల నివాస గృహం అందులోని నిర్మాణాలు మరియు అమరికలతో సహా. విద్యుత్ సర్వీస్ నంబర్ 3111201005347 మొదలైనవి. సరిహద్దులు: **తూర్పున సిమెంట్ రోడ్డు, పడమరన చలల చిన్నయ్య గారి ఇల్లు, ఉత్తరాన బదనపురి శేఖర్ గారి ఇల్లు, దక్షిణాన గోవిందు పెంచలయ్య గారి ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660000401527, మోర శ్రీనివాసులు (రుణగ్రహీత), మోర సుభాషిణి దేవి (సహ-రుణగ్రహీత), | 23-డిసెంబర్-25 రూ. 5,48,968/- ఐదు లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే 22-డిసెంబర్-25 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్, గూడూరు మండలం, గూడూరు మున్సిపాలిటీ ప్రాంతం, పశ్చిమ గూడూరు గ్రామం, సర్వే నం. 1810, వార్డు నం. 1, ఎగువవీరారెడ్డిపల్లి ప్రాంతం, ఇంటి నం. 4-213-B, అసెస్‌మెంట్ నం. 1029010159; 6 1/2 అంకణాలు లేదా 52 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన RCC మరియు ACC నిర్మాణాలు మొదలైనవి. సరిహద్దులు... 6 1/2 అంకణాలు లేదా 52 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో 324 చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో RCC భవనం నిర్మించబడింది మరియు 72 చదరపు అడుగుల విస్తీర్ణంలో ACC బాత్రూమ్ నిర్మించబడింది మరియు ఆ భవనానికి తలుపులు, వెంటిలేషన్లు, డోర్‌ఫ్రేములు, అలమరాలు, H.S.C. నెం. 3111402034025, విద్యుత్ సేవ, అన్ని ముఖ్యమైన వస్తువులు, ఉమ్మడి ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, అన్ని ఈజ్‌మెంట్ హక్కులు మరియు ఆ భవనంలోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు అమర్చబడ్డాయి. **తూర్పు: మున్సిపాలిటీ రోడ్డు, పడమర: మోరా శ్రీనివాసులు గారి ఖాళీ స్థలం, ఉత్తరం: మోరా వెంకటేశ్వర్లు గారి ఇల్లు, దక్షిణం: మోరా మురలి గారి ఇల్లు.**

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు (చట్టం 2002) సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది"
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 25.06.2026
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

మహనీయుడు మరణాసన్న దశలో మామూలు మాటలు మాట్లాడినా అవి దైవ వాక్యాలుగానే పరిణమిస్తాయి.

-లియో టాల్‌స్టాయ్

# అమలుకాని చట్టాలెందుకు?

మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు, ధూమపానాలను పారద్రోలే విషయంలో పాలకుల ఆరాటమే కానీ పోరాటం త్రికరణశుద్ధిగా లేదని చెప్పాలి. ఈ రెండు వ్యసనాల వల్ల ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయని, రోగస్తులై, మంచానికే పరిమితమై కృంగి,కృశించి ప్రాణాలు వదులుతున్నారనే విషయం పాలకులకు తెలియంది కాదు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ త్రికరణ శుద్ధిగా వీటిని నియంత్రించేందుకు మాత్రం ప్రయత్నాలు జరగడం లేదేమోననిపిస్తున్నది. కొందరిని కొంత కాలం మోసం చేయొచ్చు. అందరిని కొంతకాలంమోసం చేయొచ్చు. అందరినీ ఎల్లకాలం మోసం చేయాలంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు, రాజులు, మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులు ఎందరోఉన్నారు. మాదకద్రవ్యాల విషయంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వం నిరోధించేందుకు గట్టిప్రయత్నాలే చేస్తున్నట్లు చెబుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా కన్పించడం లేదు. రోజురోజుకు మాదకద్రవ్యాలు విస్తరించిపోతున్నాయి. ఒక వ్యూహం ప్రకారం ఎప్పటికప్పుడు దారులు మార్చుకుంటూ వినియోగదారులను పెంచుకుంటున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా ఇరవై యేళ్లలోపు ఉన్న యువతీయువకులు ఈ మత్తులోపడి వారు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. నేరాలు, ప్రమాదాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఇక మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలు అవుతున్నదో తెలుగు రాష్ట్రాల్లోనే కాదు అటు పొరుగునున్న మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. కొన్ని ప్రాంతాల్లో మంచినీరు దొరకని ప్రాంతాలు ఉన్నాయేమోకానీ సారా దొరకని గ్రామం లేదు. గుడుంబా, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా రూపుదిద్దుకున్నది. అయితే కొన్ని రాష్ట్రాలు సారాను నిషేధించేందుకు చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టి అమాయకులకు కిక్కెకిస్తున్నారు. ఎక్కువగా అమ్ముడుపోతున్నది చీప్ లిక్కరే. ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది కూడా ఈ చీప్ లిక్కరే అనేది అందరికి తెలిసిందే. కల్తీ చీప్ లిక్కర్ తాగి ఎందరో ప్రాణాలు వదిలిన సంఘటనలు కూడా తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మ రాక్షసి అయితే రెండోది పిశాచి. ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని ఆదాయం దృష్ట్యానియంత్రించలేకపోతున్నారు. ధూమపానం విషయంలో కూడా విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, కిడ్నీ వ్యాధులు, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువుగా ఎందరో వైద్య నిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా నూట ముప్పైకోట్లమందికి పైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. యేడాది యేడాదికి విస్తరిస్తూనే ఉన్నది. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటు పడ్డట్టు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇందులో బీడీ తాగే వారే ఎక్కువ శాతం ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆతర్వాత అలవాటుగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఇందువల్ల రోగాల బారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకు పైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయి. అవిఅనేక రోగాలకు కారణమవుతున్నాయి. అయితే ఈ బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడువుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తున్నది. దీంతో వారంతా ఏకమై ఎదురుతిరగడం, రాజకీయ ఒత్తిడి తోడువకావడంతో విరమించుకోవాల్సి వస్తున్నది. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. యేటా నలభై వేలకోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నదని అంచనా. లక్షలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. వారితోపాటు మరెంతో మంది కూలీలు దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలుచేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధికోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయంచూపి పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ ఆచరణ సాధ్యం కానీ, అమలు చేయలేని చట్టాలు చేస్తే నవ్వుల పాలుకాక తప్పదు.

నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించటం ముఖ్యం.



ఆల్బర్ట్‌కామూ

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

## ప్రజావాక్కు



### బ్రిటన్‌లో పూటకొక్క ప్రధాని చందం

ఈపదేళ్లలో బ్రిటన్ ఆరుగురు ప్రధానమంత్రుల్ని చూసింది. ఇప్పుడు ఏడో ప్రధానిగా బర్న్ హామ్ రాబోతున్నారు. రెండేళ్ల క్రితం ఎన్నికల్లో లేబర్ పార్టీని ఘనంగా గెలిపించి, అప్పటికి 15ఏళ్లుగా అధికారంలో కొనసాగుతున్న కన్సర్వేటివ్‌పార్టీని సాగనంపి, సగౌరవంగా ప్రధాని పదవి చేపట్టిన కీర్ స్టార్మర్ తక్కువ సమయంలోనే రాజీనామా చెయ్యవలసి వచ్చింది. యూరోపియన్‌యూనియన్ నుండి వైదొలగి బ్రెక్సిట్ అమల్లోకి వచ్చిపదేళ్ల నిండకుండానే వరసగా ఆరుగురు ప్రధాన మంత్రులు తమ పదవీకాలం పూర్తిచేసుకోలేకపోయారు. సంవత్సరంలోపే దిగిపోయిన ఉదంతాలు కూడా ఉన్నాయి. రాజీనామాలకు ఒక్కొక్కరిదీఒక్కోకారణమైన నేపథ్యంలోఉన్న అసలైన కారణాలు.. ఒకదానికొకటి పెనవేసుకున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక అస్థిరతలు. స్పష్టమైన విధానాలతో నాయకత్వ పటిమ చూపిస్తేనే పదవీకాలం పూర్తి చేయగలడు. లేదంటే ఈ క్యూ లైన్ ఇలాగే కొనసాగుతుంది.

- డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### జర భద్రం

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో కొందరు మోసగాళ్లు అమాయక ప్రజలను వలలో వేసుకుంటున్నారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి లక్షల రూపాయలు కాజేస్తున్నారు. ఆశ్చర్యకరంగా విద్యావంతులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు సైతం ఈ మోసాలకు బలవుతున్నారు. సోషల్‌మీడియా ప్రకటనలు, నకిలీ యాప్‌లు, తప్పుడు వెబ్‌సైట్లద్వారా ప్రజలను ఆకర్షించడం జరుగుతోంది. అపరిచితుల సూచనలపై డబ్బులు పెట్టుబడిగా పెట్టకుండా, ఆర్థిక విషయాల్లో అప్రమత్తత అవగాహనతో ఉంటెప్రజలుమోసాల బారినపడకుండాఉండగలుగుతారు.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి

కరీంనగర్లోని చింతకుంట పరిధిలో బిఆర్‌అంబేద్కర్ లైబ్రరీకొరకు గతంలో ప్రభుత్వ భవనం ఆవిష్కరణ చేసినారు కానీ నేటివరకు కూడా గ్రంథాలయంఏర్పడక విద్యార్థులు సెంట్రల్ లైబ్రరీకి టూటౌన్ వద్దకు పోయి చదువుకోవటం జరుగుతుంది. ఇప్పటికైనా దాన్నిప్రారంభించాలి. నిరుద్యోగులు గ్రూప్ 1,2,3,4, ఇతర ఉద్యోగ పోలీస్ వాటికి కొరకు ప్రిపేర్ అయ్యేవారికి అనుగుణంగా లైబ్రరీని అతి త్వరగా ఏర్పాటు చేయాలి.

- సింగు.లక్ష్మీనారాయణ,కరీంనగర్

### నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టవద్దు

ఇప్పటికే దేశంలో నిరుద్యోగం తాండవిస్తుంటే, మూలిగే నక్కపై తాటికాయపడినట్లు మన రాష్ట్రప్రభుత్వాలు తరచు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచుతూ పోతున్నాయి. అందుకు కారణంనిరుద్యోగులు అసంఘటితంగా వుండటమే. కనుక నిరుద్యోగులంతా సంఘటితమై ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీచేయాలనీ, పెరిగిపోతున్న జనాభాకు తగిన నిష్పత్తిలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాలపై ఒత్తిడితేవాలి. ప్రజల మద్దతుకూడా తప్పక లభిస్తుంది. అత్యధిక పేదల జనాభాగల మన దేశంలో అల్పజనాభా గల అమెరికా వలె ఎక్కువ జీతాలూ తక్కువ వుద్యోగుల వ్యవస్థ కుదరదు. దీనివలన అమెరికావలె ఆర్థిక అసమానతలు పెరుగుతూ సామాజిక న్యాయం దెబ్బ తింటుంది. నిధుల కొరత పేరుతో వుద్యోగుల పదవీ విరమణ వయస్సులు పెంచుతూ పోతుంటే పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లు మారింది నిరుద్యోగుల పరిస్థితి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### కలుషితమవుతున్న నదులు

భారతీయసంస్కృతిలో నదులకు ప్రత్యేకస్థానం ఉంది. గోదావరి, కృష్ణానదులు దక్షిణ భారతదేశ జీవనాడులుగా, కోట్లాది ప్రజలకుతాగునీరు, సాగునీరు, జీవనోపాధిని అందిస్తున్నాయి. అయితే పారిశ్రామికవ్యర్థాలు, మురుగునీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పూజా సామగ్రి, రసాయనాల కలుషితంతో ఈ నదులు తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయి. ఇది పర్యావరణంతో పాటు ప్రజారోగ్యానికి కూడాముప్పుగా మారుతోంది. ఉత్తర భారత దేశంలో గంగానదిని పరిశుభ్రపరిచేందుకు చేపట్టిన "నమామి గంగే" కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అదే తరహాలో గోదావరి, కృష్ణా నదుల సంరక్షణకు సమగ్ర కార్యాచరణ అవసరం. నదుల్లోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి. ప్రతిపట్టణంలో ఆధునిక మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. పారిశ్రామిక సంస్థలు పర్యావరణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షణ చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సమయానికి రాని బస్సులు

నగర పరిసర ప్రాంతాల్లో ప్రజలు నిరంతరం రాకపోకలు కొనసాగిస్తారు. కానీ సమయానికి బస్సులు రాకపోవడంతో బస్టాండ్లలో వేచి ఉండాల్సి వస్తుంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున అధికారులు సమయానికి బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలి.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# మాదక ద్రవ్యాల అడ్డుకట్టకు గట్టి కృషి

**చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, నిల్వ, వినియోగం వంటి చర్యలు కఠినశిక్షార్హమైన నేరాలు. అయినప్పటికీ సమస్య పూర్తిగా అదుపులోకి రావడం లేదు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై నిరంతర అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలి. సమాజంలోని ప్రతివర్గం ఈ సమస్యను కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ముఖ్యంగా వ్యసనానికి గురైన వారిని నేరస్థులుగా కాకుండా బాధితులుగా పరిగణించి వారికి వైద్య చికిత్స, మానసిక సలహా, పునరావాస సేవలు అందించాలి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) నేడు ప్రపంచ వ్యాప్తంగా మానవ సమాజాన్ని, ముఖ్యంగా ఆధునిక నాగరికతను వేధిస్తున్న అత్యంత ప్రమాదకరమైన సామాజిక సంక్షోభం. ఒకప్పుడు కేవలం సంపన్న వర్గాలకో, విలాసవంతమైన నగరాలకో లేదా అంతర్జాతీయ స్మగ్లర్ల రహస్య స్థావరాలకో పరిమితమైన ఈ వ్యసన సంస్కృతి, నేడు నిశ్శబ్దంగా గ్రామీణ ప్రాంతాలకు, చివరకు పల్లెల్లోని సామాన్య కుటుంబాలకు సైతం విస్తరించడం అత్యంత ఆందోళనకరం. దేశ ప్రగతికి, భవిష్యత్తుకు వెన్నెముక లాంటి యువశక్తిని ఈ మహమ్మారి నీరుగారుస్తోంది. వ్యక్తిగత జీవితాలను ఛిన్నాభిన్నం చేయడమే కాకుండా కుటుంబ వ్యవస్థలను, సామాజిక సంబంధాలను, దేశాల ఆర్థిక వ్యవస్థలను సైతం దెబ్బతీస్తున్న ఈ దురాచారాన్ని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు నిరంతరం పోరాడుతున్నాయి. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, వ్యాపారాన్ని నిరోధించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాలదుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1987 డిసెంబర్ 7న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఆమోదించిన తీర్మానం 42/112 ప్రకారం ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ప్రపంచాన్ని మాదక ద్రవ్యాల ముప్పు నుండి రక్షించాలనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి మాదక ద్రవ్యాలు నేరాల కార్యాలయం అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. యువత మాదక ద్రవ్యాల బారిన పడటం అనేది కేవలం ఒక వ్యక్తిగత ఆరోగ్య సమస్య లేదా నైతిక పతనం మాత్రమే కాదు, అది ఒక కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నానికి, ఆర్థిక నష్టానికి, శాంతిభద్రతల క్షీణతకు, దేశ జాతీయ భద్రతకే పెనుసవాలుగా పరిణమించిన ఒక బహుముఖ సంక్షోభం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి మాదక ద్రవ్యాలు, నేరాల నియంత్రణ సంస్థ విడుదలచేసిన అంతర్జాతీయ నివేదికలను పరిశీలిస్తే భయంకరమైన వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 కోట్లకు పైగా ప్రజలు వివిధ రకాల మాదకద్రవ్యాలను వినియోగిస్తుండగా, అందులో సింహభాగం 15నుంచి 35సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులే కావడం గమనార్హం. భారత దేశంలో కూడా గత దశాబ్దకాలంలో డ్రగ్స్ వినియోగం ఊహించని రీతిలో, గణనీయమైన శాతంలో పెరిగింది. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ స్థాయిసర్వేల ప్రకారం, దేశంలో లక్షలాది మంది యువత సంప్రదాయ గంజాయి, అఫీముల తో పాటు హెరాయిన్, కొకైన్ వంటి ప్రాణాంతక డ్రగ్స్, ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ, మెథాంఫెటమైన్ వంటి సింథటిక్, రసాయన పదార్థాలకు తీవ్రంగా బానిసలవుతున్నారు. ముఖ్యంగా దేశఆర్థిక రాజధాని ముంబై, జాతీయ రాజధాని ఢిల్లీతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైవంటి ఐటీ హబ్‌లు, పంజాబ్, మణిపూర్ వంటి సరిహద్దు రాష్ట్రాలు ఈడ్రగ్స్ మాఫియాకు ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయి. యువత ఇంతలా ఈ వ్యసనాల వైపు ఆకర్షితులు కావడానికి వెనుక అనేక సామాజిక, మానసిక, సాంస్కృతిక కారణాలు దాగి ఉన్నాయి. ఆధునిక విద్యావ్యవస్థలో విపరీతంగా పెరిగిపోయిన పోటీ, మార్కులకోసం తల్లిదండ్రుల ఒత్తిడి, పరీక్షల భయం, ఉన్నత ఉద్యోగాల సాధనలో ఎదురవుతున్న వైఫల్యాలు యువతలో తీవ్ర మానసిక ఆందోళనకు దారితీస్తున్నాయి. ఈ ఒత్తిడి నుంచి తాత్కాలిక ఉపశమనం కోసం, మానసిక ఒంటరితనాన్ని మరిచి పోవడం కోసం కొందరు



ఈ తప్పుడు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. దీనికితోడు 'పీర్ ప్రెషర్' అనబడే స్నేహితుల ఒత్తిడి, సమ వయస్కుల మధ్య తాము తక్కువ అయిపోకూడదనే అహంకారం కూడా ఒక ముఖ్య కారణం. వీటన్నింటికీ మించి, ఆధునిక సమాజంలో వినోద మాధ్యమాల ప్రభావం విపరీతంగా పెరిగింది. చలనచిత్రాలు, పాశ్చాత్య వెబ్ సిరీస్‌లు, సామాజిక మాధ్యమాలలో డ్రగ్స్ తీసుకోవడాన్ని ఒక 'ఫ్యాషన్'గా, ఆధునికతకు ప్రతీకగా, గొప్ప సాహసంగా ఆకర్షణీయంగా చూపించడం వల్ల పసి మనస్సులు తప్పుదోవ పడుతున్నాయి. ప్రారంభంలో కేవలం కుతూహలంతోనో లేదా స్నేహితుల ముందు గొప్పలు చెప్పుకోవడానికో ఒకసారి ప్రయత్నించే సరదా, క్రమంగా మెదడును తన ఆధీనంలోకి తెచ్చుకొని జీవితాంతం వదిలించుకోలేని భయంకరమైన వ్యసనంగా మారిపోతోంది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు మొదటగా వ్యక్తిగత ఆరోగ్యాన్ని పూర్తిగా ఛిన్నాభిన్నం చేస్తాయి. డ్రగ్స్ శరీరంలోకి ప్రవేశించగానే కేంద్ర నరాల వ్యవస్థపై, ముఖ్యంగా మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దీనివల్ల జ్ఞాపకశక్తి మందగించడం, ఆలోచనా సామర్థ్యం హరించుకుపోవడం, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వంటి నష్టాలు వాటిల్లుతాయి. కాలక్రమేణా ఇది తీవ్రమైన మానసిక అస్థిరతకు, లేనివి ఉన్నట్లు ఊహించుకునే భ్రాంతులకు, ఆందోళన, తీవ్ర నిరాశకు దారితీసి, చివరకు ఆత్మహత్యా ఆలోచనలను రేకెత్తిస్తుంది. శారీరకంగా గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి ముఖ్య అవయవాలు క్రమంగా క్షీణిస్తాయి. మోతాదు మించి తీసుకోవడం వల్ల శ్వాస వ్యవస్థ స్తంభించి ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్ష లాది మంది నడివయస్సులోనే ఆకస్మిక మరణాల బారిన పడుతున్నారు. విద్యావ్యవస్థపై, విద్యార్థులపై ఈ ప్రభావం మరింత వినాశకరంగా ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైనవిద్యార్థి చదువుపై ఏకాగ్రతను పూర్తిగా కోల్పోతాడు. తరగతులకు హాజరు కాకపోవడం, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోవడం, చివరకు చదువును మధ్యలోనే విడిచిపెట్టడం వంటి పరిణామాలు సంభవిస్తాయి. ప్రవర్తనలో విపరీతమైనమార్పులు వచ్చి, హింసాత్మకంగా మారడం, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుంది. విద్యాసంస్థల్లో ఇటీవల కాలంలో తరచూ బయటపడుతున్న డ్రగ్స్ ముఠాల ఉదంతాలు, విద్యారంగాన్ని ఈ మహమ్మారి ఎంతలా కబ్జా చేసిందో స్పష్టం చేస్తున్నాయి. వ్యక్తిగత వినాశనంతో ఆగని ఈ వ్యసనం, ఆ వ్యక్తి ఉన్న కుటుంబ వ్యవస్థను కూడా అగాధంలోకి నెట్టేస్తుంది. డ్రగ్స్ కొనుగోలు చేయడానికి భారీగా డబ్బు అవసరం కావడంతో, విద్యార్థులు లేదాయువకులు ఇంట్లో డబ్బు దొంగిలించడం, అబద్ధాలు చెప్పడం మొదలు పెడతారు. అది చాలనప్పుడు బయటమోసాలకు, చిన్న చిన్న నేరాలకు పాల్పడతారు. దీనివల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి దిగజారడమే కాకుండా, సమాజంలో తల్లిదండ్రులు తలదించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. తమ బిడ్డ భవిష్యత్తు నాశనమవడాన్ని చూస్తూ ఆ తల్లిదండ్రులు అనుభవించే మానసిక వేదన వర్ణనాతీతం. ఈ మాదక ద్రవ్యాల వ్యాపారానికి, నేర ప్రపంచానికి అవినాభావ సంబంధం ఉంది. ఇది అంతర్జాతీయ మాఫియా ముఠాలకు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. భౌగోళికంగా భారతదేశం అక్రమ రవాణాకు అత్యంత అనుకూలమైన, ప్రమాదకరమైన ప్రాంతంలోఉంది. పశ్చిమాన ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లతో కూడిన 'గోల్డెన్ క్రెసెంట్' (బంగారు నెలవంక) ప్రాంతం, తూర్పున మయన్మార్, థాయిలాండ్, లావోస్‌లతో కూడిన 'గోల్డెన్ ట్రయాంగిల్' (బంగారు త్రిభుజం) ప్రాంతాల మధ్య భారత్ విస్తరించి ఉండటం వల్ల, అంతర్జాతీయ స్మగ్లర్లు దేశ సరిహద్దులను సులభంగా వాడుకుంటున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టాన్ని అమలుచేస్తోంది. ఈ చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, నిల్వ, వినియోగం వంటి చర్యలు కఠినశిక్షార్హమైన నేరాలు. అయినప్పటికీ సమస్య పూర్తిగా అదుపులోకి రావడం లేదు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై నిరంతర అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలి. సమాజంలోని ప్రతివర్గం ఈ సమస్యను కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ముఖ్యంగా వ్యసనానికి గురైన వారిని నేరస్థులుగా కాకుండా బాధితులుగా పరిగణించి వారికి వైద్య చికిత్స, మానసిక సలహా, పునరావాస సేవలు అందించాలి. ●

# ఇజ్రాయెల్ మొండిపట్టుతో ఫలించని చర్చలు!

కనుమ ఎల్లారెడ్డి

అమెరికా, ఇరాన్ శాంతి చర్చలు ఫలించినట్లే ఫలించి మళ్ళీ మొదటికి వచ్చింది. కారణం ఇజ్రాయెల్ చేసిన నిర్వాకమే. ఒక ప్రక్క శాంతి చర్చలు జరుగుతుండగా ఇజ్రాయెల్ మాత్రం వాటితో మాకు సంబంధం లేదు అని లెబనాన్‌పై విరుచుకు పడింది. లెబనాన్, ఇరాన్‌కు మిత్ర దేశం. ఇజ్రాయెల్, లెబనాన్‌పై దాడులు ఆపితే సంధి ఫలిస్తుంది అని ఇరాన్ తేల్చిచెప్పింది. కానీ ఇజ్రాయెల్ మాత్రం హెజ్బుల్లాను అంతం చేయడమే మా లక్ష్యం అనే ధోరణిలో ఉంది. ఇదే పెద్ద చిక్కు వచ్చింది. ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే మేము అమెరికాతో చేసే సంతకాలతో ప్రయోజనం ఉంటుంది. ఇక్కడ ఇజ్రాయెల్‌కు అమెరికా నచ్చ జెప్పాలి. కానీ నెతన్యాహూ ఒక పట్టనా వినే రకం కాదు. అందుకే హార్ముజ్‌ను మూసి వేస్తున్నామని ఇరాన్ చెబుతోంది. ఇది ఇలా ఉండగా అమెరికా, ఇరాన్ హెచ్చరించింది. లెబనాన్, హెజ్బుల్‌ను ఆపకపోతే ఇరాన్ పై దాడికి సిద్ధంగా ఉన్నామని ఈసారి మా దాడి చాలా తీవ్రంగా ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ శాంతి చర్చల సారాంశం గ్రహించాలని కోరారు. కాని ఇరాన్ విదేశాంగ మంత్రి మాత్రం ఇజ్రాయెల్, లెబనాన్‌తో దాడులు ఆపితేనే అమెరికాతో ఒప్పందం అమలులోకి వస్తుందని చెప్పడం గమనార్హం. హెజ్బుల్లాతో మా సంబంధం కొనసాగుతుందని లెబనాన్ చెప్పడంతో, దాడులు మొదలు అవుతాయాని అమెరికా అంటోంది. ఇలా నాయకులలో చిత్తశుద్ధి కరువవుతుంది. ఇక్కడ అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్, లెబనాన్, హెజ్బుల్లా నాయకులు మాటలు శాంతి చర్చలకు ఆటంకంగా వున్నాయి. అయితే ఇరాన్‌తో సాగిన మా చర్చలలో ఒక అంగీకారానికి వచ్చామని, ఇక శాంతి మంత్రం రావడమే తరువాయి అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ చెప్పడం ఆలోచన రెక్కేతిస్తోంది. ఇరాన్‌తో యుద్ధం నివారించడానికి మేము సిద్ధంగా వున్నామని, అందుకు రెండు దేశాలు కలసి పని చేయవల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దిశలో ఇరాన్ న్యూక్లియర్ సమస్యను పరిష్కరిస్తుందని, మధ్య ప్రాచ్యం పూర్తిగా మారిపోతుందని, చర్చలలో లెబనాన్ కూడా చేర్చాలని అభిప్రాయపడ్డారు. వాన్స్ చెప్పినట్లుగా హార్ముజ్ జలసంధి తాత్కాలికంగా తెరవడం అని చెబితే ఇరాన్ ఎట్టి పరిస్థితులలో హార్ముజ్‌ను తెరవడానికి తాము సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. ఇలా నాయకుల మాటలలో చిత్త శుద్ధే కనిపించడం లేదు. అసలు అమెరికా, ఇరాన్ మధ్య సంధిపై స్పష్టమైన అవగాహన లేదు. ఒక్కో నాయకుని తీరు స్పష్టంగా లేక అస్పష్టంగా ఉంది. ఇక్కడ ప్రధాన అజెండాఏమిటంటే లెబనాన్ పై ఇజ్రాయెల్ దాడులను అదుపు చేయాలి. ఈఅంశం పై స్విట్జర్లాండ్‌లోని బర్గన్ స్టాక్‌లో ఓఅధునాతనమైన హోటల్‌లో చర్చలు మొదలయ్యాయి. ఈసమావేశంలో అమెరికా, ఇరాన్‌తో పాటు పాక్, ఖతర్ దేశ నాయకులు పాల్గొంటున్నారు. అయితే ఇక్కడ ఇజ్రాయెల్, లెబనాన్‌పై దాడి చేసి చర్చలకు విఘాతం కలిగించింది. ఇజ్రాయెల్ దాడి వలన, ఇప్పటివరకు మృతులసంఖ్య దాదాపు నాలుగు వేలకు పైచిలుకు ఉంటుందని లెబనాన్ చెబుతోంది. అసలుఅమెరికా, ఇజ్రాయెల్‌ను నమ్మశక్యంగా ప్రవర్తించడం లేదు. వారినాయకుల మాటలలో చిత్తశుద్ధి లేదు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందానికి ఇజ్రాయెల్ తూట్లు పొడిచింది, తీవ్ర దాడులకు పాల్పడుతున్నది. ఇది ఇలాగే జరిగితే తగిన మూల్యం అనుభవించక తప్పదనిఇరాన్ హెచ్చరిక చేసింది. ఇదే విధమైన హెచ్చరిక ఇరాన్‌లోని ఐఆర్‌జిసి, లెబనాన్‌లోని హెజ్బుల్లా చేసినట్లు భోగట్ట. నాయకుల మాటలలో చిత్తశుద్ధి ఉంటే ఈ యుద్ధం ఆగిపో వటానికి అవకాశం ఉంది. యుద్ధం ఆగిపోతుందని మనం కోరుకుందాం. ●

# సవాళ్ల మధ్య సాగుతున్న వ్యవ'సాయం'


నిలేష్

భారత్ వ్యవసాయ ప్రధాన దేశంగా పేరుగాంచినప్పటికీ నేడు వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లతో సతమతమవుతోంది. దేశానికి అన్నం పెట్టే రైతు అనేక సమస్యలమధ్య జీవన పోరాటం సాగిస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న పెట్టుబడులు, నకిలీ విత్తనాల మోసం, ఎరువుల కొరత, పంటలకు మద్దతు దక్కకపోవడం వంటి సమస్యలు రైతుల ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తున్నాయి. ప్రకృతి రైతుకు వరంగా ఉండాల్సింది శాపంగా మారుతోంది. ఒకవైపు కరవు, మరోవైపు అకాల వర్షాలు, వరదలు, వడగండ్ల వానల కారణంగా పంటలు నాశనమవుతున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావంతో పంటల సాగు అనిశ్చితంగామారింది. రైతు ఎంత కష్టపడి పంట పండించినా ప్రకృతి వైపరీత్యాలు అతని ఆశలను ఆవిరి చేస్తున్నాయి. వ్యవసాయంలో పెట్టుబడులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు భారీగా పెరిగాయి. పంటదిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడం, మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. దీంతో అప్పులు చేయడం తప్ప రైతుకు మరో మార్గం కనిపించడం లేదు. నకిలీ విత్తనాల సమస్య రైతులను తీవ్రంగా వేధిస్తోంది. అధిక దిగుబడి వస్తుందని నమ్మించి విక్రయించే నకిలీ విత్తనాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, పంటలు దెబ్బతినడంతో రైతు కుదేలవుతున్నాడు. మరోవైపు ఎరువుల కొరత రైతులకు తలనొప్పిగా మారింది. సీజన్ సమయంలో ఎరువుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోవడంతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కొందరు దళారులు ఈ కొరతను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు ఎరువులు విక్రయించడం రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇప్పుడు కొత్తగా వచ్చిన యాప్ మరింత చిక్కులు తెచ్చి పెడుతోంది. స్మార్ట్‌ఫోన్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని చెప్పడం, రైతులకు దానిపై సరైన అవగాహన లేకపోవడం, నెట్వర్క్ సమస్యలు వారిని మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. వీటన్నిటి కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. బ్యాంకులతో పాటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తీసుకుంటున్నారు. పంట నష్టాలు, ఆదాయం లేకపోవడం వల్ల అప్పులు తీర్చలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మనోవేదనతో కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి కుటుంబాలను కష్టాల సుడిగుండంలోకి నెట్టివేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంనుంచి గట్టెక్కించాలంటే ప్రభుత్వాలు రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి. నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎరువుల సరఫరాను సకాలంలో అందుబాటులో



ఉంచాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే రైతు బాగుండాలి. రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి మూలాధారం అనే విషయాన్ని పాలకులు గుర్తించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 'జై జవాన్ – జై కిసాన్' అనే నినాదంతో దేశాన్ని నడిపించే శక్తులలో రైతు ప్రథమ స్థానంలో ఉంటాడు. కోట్ల మందికి అన్నం పెట్టే అన్నదాత నేడు కన్నీళ్ల పర్యంతమవుతున్నాడు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభమైన వ్యవసాయ రంగం ప్రస్తుతం అనేక సవాళ్లతో కొట్టుమిట్టాడుతోంది. ప్రకృతి వైపరీత్యాల నుండి మొదలై మార్కెట్ మాయాజాలం వరకు ప్రతి ఒక్కటి రైతును అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. రైతు పెట్టుబడి పెట్టే కాలం నుండి పంట చేతికి వచ్చే వరకు అంతా ప్రకృతి చేతుల్లోనే ఉంటుంది. వాతావరణ మార్పుల వల్ల ఒక ఏడాది తీవ్రమైన కరవు ఏర్పడితే, మరో ఏడాది అకాల వర్షాలు, తుఫానులు, వరదలు పంటలను ముంచెత్తుతున్నాయి. చేతికి వచ్చిన పంట కళ్లముందే నీటిపాలు కావడంతో రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. పంట బీమా పథకాలు ఉన్నప్పటికీ అవి సకాలంలో అందకపోవడం రైతులకు పెను శాపంగా మారుతోంది. వ్యవసాయానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ప్రాణాధారం. కానీ మార్కెట్లో స్వార్థపరుల లాభాల కోసం నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు రాజ్యమేలుతున్నాయి. రాత్రింబవళ్లు కష్టపడి, అప్పులు తెచ్చి విత్తనాలు విత్తుకుంటే అవి మొలకెత్తకపోవడంతో పంట దిగుబడి రాక రైతు ఘోరంగా నష్టపోతున్నాడు. దీనికితోడు సాగు సమయానికి ఎరువుల కొరత ఏర్పడటం, వాటిని బ్లాక్‌మార్కెట్లో ఎక్కువ ధరలకుకొనాల్సి రావడం రైతుపై అదనపు భారాన్ని మోపుతోంది. నేడు వ్యవసాయం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. కూలీలఖర్చులు, ట్రాక్టర్ల అద్దెలు, డీజిల్ ధరలు, విత్తనాలు, ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెట్టుబడి రెట్టింపవుతున్నా దానికి తగ్గట్టుగా పంటకు మద్దతుధర లభించడం లేదు. మార్కెట్లలో దళారుల వ్యవస్థ, సిండికేట్లుగా మారిన వ్యాపారులు రైతు శ్రమను దోచుకుంటున్నారు. ఎంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతుది. పెట్టుబడులు పెరిగి, పంట చేతికిరాక, వచ్చిన పంటకు సరైన ధర దక్కకపోయేసరికి రైతు పూర్తిగా అప్పుల్లో మునిగిపోతాడు. బ్యాంకుల నుండి రుణాలు దొరకని చిన్న, సన్నకారు రైతులు గ్రామీణ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు. వారు విధించే చక్రవడ్డీలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు తీరే మార్గం కనిపించక సమా జంలో గౌరవం కోల్పోతామనే భయంతో ఎంతో మంది రైతులు పురుగుల మందుతాగి తనువు చాలిస్తున్నారు. ఇంకొందరు ఉరివేసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒక అన్నదాత ఆత్మహత్య కుటుంబాలనే కాకుండా దేశాన్నే కుదిపేసే పెను విషాదమని ఈ సమాజం గుర్తించలేకపో తుంది. రైతు లేకపోతే దేశానికి ఆహార భద్రతలేదు. అన్నదాత సుఖీభవ అనేది కేవలం నినాదంగా మిగిలిపోకూడదు. ప్రభుత్వం, సమాజం కలిసికట్టుగా రైతుకు అండగా నిలవాలి. వ్యవసాయాన్ని కేవలం జీవనాధారంగానే కాకుండా ఒక లాభసాటి రంగంగా మార్చినప్పుడే దేశానికి నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. ●

# 9వ తరగతి పాఠ్యాంశంగా 'ఎమర్జెన్సీ'




### ఎన్‌సిఇఆర్‌టి నిర్ణయాన్ని స్వాగతించిన బిజెపి

### సరైన నిర్ణయం తీసుకుంది: కేంద్ర మంత్రి ప్రధాన్

### ఎన్‌సిఇఆర్‌టిపై మండిపడిన కాంగ్రెస్, ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ, జూన్ 25:** స్వాతంత్ర్యానంతర భారత చరిత్రలో అత్యంత సంక్షోభ భరితమైన ఘట్టాలలో ఒకటైన 1975-77 నాటి అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) గురించి, తొలిసారిగా 9వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకంలో ప్రస్తావించారు. భారత ప్రజాస్వామ్యం ఎదుర్కొన్న, అధిగమించిన ప్రధాన సవాళ్లలో ఒకటిగా ఎన్‌సిఇఆర్‌టి దీనిని ఇందులో పొందుపరిచింది. 'అండర్‌స్టాండింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్' అనే కొత్త సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకం ద్వారా, మాధ్యమిక పాఠశాల పాఠ్యప్రణాళికలో అత్యవసర పరిస్థితికి సంబంధించిన అంశాన్ని తొలిసారిగా చేర్చింది. గతంలో 9వ తరగతి పాఠ్యపుస్తకంలో దీని ప్రస్తావన లేదని, అయితే సవరించిన పాఠ్య ప్రణాళికలో భాగంగా దీనికోసం ఒక ప్రత్యేక విభాగాన్ని జోడించామని ఎన్‌సిఇఆర్‌టి అధికారి పేర్కొన్నారు. 1975లో అత్యవసర పరిస్థితి విధించి ఇటీవల 50 యేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం విశేషం. ఈ అధ్యాయం అత్యవసర పరిస్థితిని కేవలం ఒక వివిక్త చారిత్రక ఘటనగా కాకుండా, భారత రాజ్యాంగ వ్యవస్థకు ఎదురైన ఒక పరీక్షగా పరిగణిస్తూ, ప్రజాస్వామ్య బలాలు, బలహీనతల విస్తృత పరిశీలనలో భాగంగా దీనిని విశ్లేషిస్తుంది. 1970ల ప్రారంభంలో నెలకొన్న రాజకీయ అసంతృప్తి (ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం, ఇందిరా గాంధీ నేతృత్వంలోని ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత వంటివి) నుండి తదనంతర పరిణామాల వరకు ఉన్న సంబంధాన్ని ఈ పుస్తకం స్పష్టంగా వివరిస్తుంది.

**ఎన్‌సిఇఆర్‌టిది సరైన నిర్ణయమే**

"ఎన్‌సిఇఆర్‌టి సరైన పని చేసింది. భవిష్యత్ తరాలు అత్యవసర పరిస్థితి నాటి చీకటి కోణాలను తెలుసుకోవాలి. అర్థం చేసుకోవాలి, తద్వారా అటువంటి పరిస్థితి మళ్లీ తలెత్తకుండా ఉంటుంది. అందుకే ఎన్‌సిఇఆర్‌టి దీనినిప్రధానాంశంగా తీసుకు వచ్చింది. ఎన్‌సిఇఆర్ మంచిపనిచేసింద్ని అని కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభిప్రాయ పడ్డారు. "భారత రాజ్యాంగ చరిత్రలోని ఆ "చీకటి అధ్యాయం" మళ్లీ పునరావృతం కాకుండా చూసేందుకు దానిని గుర్తుంచుకోవాలని పేర్కొంటూ బిజెపి కూడా ఈ నిర్ణయానికి మద్దతు తెలిపింది. అయితే, ఎన్‌సిఇఆర్‌టి నిర్ణయంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. రాబోయే తరాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతికూలతను, విద్వేషాన్ని పెంచేందుకే కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో పాఠ్యపుస్తకాల్లో ఇలా మార్పులు చేశారని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మండిపడ్డారు. విద్యావ్యవస్థను సైతం రాజకీయాలకు వాడుకుంటు న్నారంటూ విమర్శలు గుప్పించారు.

**ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలపై నదుల పేర్లు**

ఎన్‌సిఇఆర్‌టి తమ నూతన పాఠ్యపుస్తకాల రూపకల్పనలో భారతదేశ సాంస్కృతిక, భౌగోళిక వారసత్వానికి పెద్దపీట వేసింది. ఇందులో భాగంగా వివిధ భాషల పాఠ్యపుస్తకాలకు భారతదేశంలోని ప్రముఖ జీవనదుల పేర్లను పెట్టింది. హిందీ పాఠ్యపుస్తకానికి 'గంగ', ఇంగ్లీష్ పుస్తకానికి 'కావేరి', ఉర్దూ పాఠ్యపుస్తకానికి 'జమున' (యమున) అని నామకరణం చేశారు. కర్ణాటకలో ప్రవహించే ముఖ్య నదులలో ఒకటైన కృష్ణా నది గుర్తుగా కన్న పాఠ్యపుస్తకానికి 'కృష్ణ' అని పేరు పెట్టింది. అలాగే తెలుగు భాషకు 'గోదావరి' అనే పెట్టే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుండగా, అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# 27న సీషెల్స్‌కు ప్రధాని



### మూడ్రోజులు పర్యటించనున్న మోడీ

### ఆ దేశ స్వర్ణోత్సవ వేడుకలకు హాజరు

**న్యూఢిల్లీ, జూన్ 25:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 27 నుంచి 29 వరకు సీషెల్స్‌లో పర్యటించనున్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ప్రధాని మోడీ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మిని ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ సీషెల్స్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా, ద్వైపాక్షిక సహకారం పూర్తి స్థాయిని సమీక్షించడానికి, పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ప్రధాని మోడీ, అధ్యక్షుడు హెర్మినితో చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ప్రధాని మోడీ సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు, ప్రవాస భారతీయులతో కూడా సమావేశం కానున్నారు. "భారత్, సీషెల్స్ దేశాలు ఉమ్మడి చారిత్రక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాల ఆధారంగా సుదీర్ఘకాల భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఒక కీలకమైన సముద్ర సరిహద్దు పొరుగు దేశంగా, భారతదేశపు 'మహాసాగర్ విజన్' (వివిధ ప్రాంతాలలో భద్రత, వృద్ధి కోసం పరస్పర, సంపూర్ణ పురోగతి)లో 'గ్లోబల్ సౌత్' పట్ల మా నిబద్ధతలో సీషెల్స్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది," అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రధాని మోడీ సీషెల్స్ పర్యటన, రెండు దేశాల మధ్య ఉన్న బలమైన, శాశ్వతమైన స్నేహాన్ని పునరుద్ఘాటిస్తుందని, అలాగే అన్ని రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకోవడానికి ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతను బలోపేతం చేస్తుందని వివరించింది.



### నా ప్రతిష్టను దిగజార్చేందుకు

# రాజకీయ కుట్రలు

### పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ధ్వజం

**చండీఘడ్,జూన్ 25:** తన ప్రతిష్టను దిగజార్చేందుకు ఫేక్ వీడియోలను వినియోగిస్తున్నారని పంజాబ్ సింఎ భగవంత్ సింగ్ మాన్‌అన్నారు. రాజకీయ లబ్ధికోసం తనపై మతపరమైన ఆదేశాలను జారీ చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. మద్యం సేవిస్తూ సిక్కు మతగురువుల ఫోటోలపై సిఎం భగవంత్ మద్యం చల్లుతున్నట్లుగా ఉన్న ఓ వీడియో ఇటీవల వైరల్ అయ్యింది. ఆ వీడియో నేపథ్యంలో విపక్ష పార్టీలన్నీ పంజాబ్ సిఎంపై తీవ్ర విమర్శలు చేశాయి. తక్షణమే ఆయన రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో ఇవాళ మీడియాను ఉద్దేశించి సిఎం భగవంత్ మాన్ మాట్లాడారు. ప్రజల మెదళ్లలో తన పట్ల ద్వేషం కలిగేలా విపక్షలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాళ్లు ఆ ప్రయత్నంలో సఫలం కాలేరని ఆయన అన్నారు. మతపరంగా తనను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. గురుద్వారాల ముందు తనకు వ్యతిరేకంగా శిరోమణి గురుద్వారా ప్రబందక్ కమిటీలు బోర్డులు ఏర్పాటు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. మద్యం తాగుతున్న వైరల్ క్లిప్‌లో ఉన్నది తాను కాదని, కెనడాకు చెందిన ఓవ్యక్తి ఆ క్లిప్‌ను తయారు చేసినట్లు సిఎం ఆరోపించారు.

# ఎమర్జెన్సీ ఓ చీకటి అధ్యాయం : ప్రధాని



**న్యూఢిల్లీ,జూన్ 25:** దేశంలో ఎమర్జెన్సీ విధించి 51 యేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఇది అత్యంత చీకటి అధ్యాయమని, కాంగ్రెస్‌చేసిన ఘోరమైన పాపమని అభివర్ణించారు. ఎమర్జెన్సీని విధించిన వారిని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించవద్దు.. ఎప్పటికీ మర్చిపోవద్దు అని ఆయన పిలుపునిచ్చారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోడీ ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎమర్జెన్సీ 51వ వార్షికోత్సవం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎంతటి చీకటి అధ్యాయమో తెలుసుకోండి అనేశీర్షికతో ఆనాటి పరిస్థితులను వివరించారు. ఎమర్జెన్సీకాలంలో పౌరుల హక్కులను, మీడియా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారు. ప్రతిపక్ష నాయకులందరినీ అరెస్టు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన వారిని, రాజకీయ అసమ్మతి తెలిపిన వారిని తీవ్రంగా అణచివేశారు. రచయితలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులతో పాటు సామాన్య పౌరులను కూడా జైళ్లలో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు" అని మోడీ ఆరోపించారు. ఆనాడు రాజ్యాంగాన్ని కాలరాశారని, న్యాయ వ్యవస్థను రాజకీయ నియంత్రణలోకి తెచ్చేందుకు నీచమైన ప్రయత్నాలు జరిగాయని మోడీవిమర్శించారు. మీడియాపై తీవ్రమైన ఆంక్షలు విధించారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని వారిని బెదిరించారు లేదా పత్రికలను మూసివేశారు. ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేశారు. పౌరులను రక్షించాల్సిన ప్రతి వ్యవస్థ వారికే వ్యతిరేకంగా మారింది. పార్లమెంటును కేవలం ఒక రబ్బరు స్టాంపుగా మార్చేశారని ఆయన పేర్కొన్నారు. అంతటి నిర్బంధం మధ్య కూడా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందరో పోరాడారని మోడీగుర్తుచేశారు. వివిధ నేపథ్యాలు, సిద్ధాంతాలకు చెందిన ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ముందుకువచ్చారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జరిగిన ఆ ఉద్యమంలో పాలుపంచుకునే గౌరవం నాకు కూడా దక్కిందని ఆయన తెలిపారు. ప్రజల పోరాట స్ఫూర్తి ముందు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పలేదని, చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేసి ఎన్నికలు నిర్వహించగా, దానిని విధించిన వారు ఘోరంగా ఓడిపోయారని వివరించారు.

# జమ్మూ కాశ్మీర్‌లో పోలీసు స్టేషన్‌పై దాడి..

### కల్నల్, మేజర్ సహా 40 మంది సైనికులపై కేసు



**శ్రీనగర్, జూన్ 25:** కమాండింగ్ ఆఫీసర్, మేజర్ సహా 40 మంది సైనిక సిబ్బందిపై జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కిష్టావర్ జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్‌పై దాడి చేయడమే కాకుండా, అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులు, పోలీసులను కొట్టారనేది ప్రధాన ఆరోపణ. అథోలి పోలీస్‌స్టేషన్‌పై 17 రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్ అరుణ్‌గాంధీ, మేజర్ వికాస్ శర్మ, నయిబ్ సుబేదార్ శంకర్ గుర్ఖేతోపాటు 30 నుంచి 40 మంది జవాన్లు దాడికి పాల్పడినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. హత్యాయత్నం, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం తదితర సెక్షన్లు నమోదయ్యాయి. దీనిపై స్పందించిన ఆర్మీ.. విచారణకు సహకరిస్తామని తెలిపింది. 'ఈ వివాదం కిష్టావర్ అథోలిలో స్థానిక పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌కు సంబంధించింది.. ఈ అంశం సంబంధిత సంస్థాగతయంత్రాంగాల ద్వారా పరిశీలనలోఉంది.

న్యాయప్రక్రియలోభారత సైన్యం పూర్తి సహకారం అందిస్తుంది. సంయుక్త దర్యాప్తు ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటాం. దర్యాప్తు కొనసాగుతున్నందున, ఈ దశలో దీనిపై మరింత వ్యాఖ్యానించడం తొందరపాటు అవుతుంది' అని ఒక రక్షణ శాఖ ప్రతినిధి తెలిపారు.

# జూలై 1 నుంచి పాస్‌పోర్ట్ దరఖాస్తు ఫీజులు పెంపు




### ఇక రూ.2500 ఫీజు, తత్కాల్ రూ.5వేలు

**న్యూఢిల్లీ,జూన్ 25:** కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్ట్ దరఖాస్తు ఫీజులను పెంచింది. పెంచిన కొత్త ఫీజులు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ గురువారం నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పాస్‌పోర్ట్ చట్టం-1967లోని సెక్షన్ 24 ప్రకారం, పాస్‌పోర్ట్ నిబంధనలు-1980లో సవరణలు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ సవరణలతో పాస్‌పోర్ట్ జారీ, పునరుద్ధరణ, పోయిన లేదా దెబ్బతిన్న పాస్‌పోర్ట్‌లకు సంబంధించి ఫీజులను పెంచారు. కొత్త ఫీజుల ప్రకారం, 18 యేళ్లు పైబడిన వారు అలాగే ఈ కేటగిరీలో దరఖాస్తు చేసే 15-18 యేళ్ల మైనర్లు 36 పేజీల పాస్‌పోర్ట్‌ను కొత్తగా పొందడానికి లేదా పునరుద్ధరించుకోవడానికి సాధారణ (నార్మల్) విభాగంలో రూ.2,500 చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు 36 పేజీల పాస్‌పోర్ట్ బుక్‌లెట్‌కు పెద్దలు రూ.1,500, 60 పేజీల బుక్‌లెట్‌కు రూ.2,000 చెల్లించేవారు. 18 యేళ్లలోపువారికి రూ.1,000 ఫీజుఉండేది. అలాగే 8 యేళ్ల లోపు పిల్లలకు కొత్త పాస్‌పోర్ట్ దరఖాస్తులపై 10 శాతం రాయితీ లభించేది. తత్కాల్ సేవలకు కేంద్రం భారీగా ఫీజులు పెంచింది. తత్కాల్ కేటగిరీలో 36 పేజీల పాస్‌పోర్ట్‌కు ఫీజును రూ.3,500 నుంచి రూ.5,000కు పెంచారు. 60 పేజీల పాస్‌పోర్ట్ కోసం సాధారణ దరఖాస్తుకు రూ.3,500, తత్కాల్ దరఖాస్తుకు రూ.6,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్ పోయిన లేదా దెబ్బతిన్న సందర్భాల్లో కొత్తగా జారీ చేయించుకోవడానికి మరింత అధిక ఫీజులు వసూలు చేయనున్నారు. 36 పేజీల పాస్‌పోర్ట్ రీప్లేస్‌మెంట్‌కు సాధారణ కేటగిరీలో రూ.5,000, తత్కాల్‌లో రూ.7,500 చెల్లించాలి. 60 పేజీల పాస్‌పోర్ట్ రీప్లేస్‌మెంట్‌కు సాధారణ కేటగిరీలో రూ.6,000, తత్కాల్‌లో రూ.8,500 ఫీజు నిర్ణయించారు.మైనర్లకు కూడా కొత్త ఫీజులు18 యేళ్లలోపు మైనర్లకు 36 పేజీల పాస్‌పోర్ట్‌ను కొత్తగా పొందడానికి లేదా పునరుద్ధరించుకోవడానికి సాధారణ కేటగిరీలో రూ.1,750, తత్కాల్‌కేటగిరీలో రూ.4,250 చెల్లించాల్సి ఉంటుంది. మైనర్లకు చెందిన 36 పేజీల పాస్‌పోర్ట్ పోయినా లేదా దెబ్బతిన్నా, రీప్లేస్‌మెంట్‌కోసం సాధారణకేటగిరీలో రూ.4,250, తత్కాల్ కేటగిరీలో రూ.6,750 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని కేంద్రవిదేశాంగశాఖ స్పష్టం చేసింది.

### 12 యేళ్లుగా పాకిస్థానీ

# గృహనిర్బంధంలో ఫ్రాన్స్ మహిళ

**క్వెట్టా,జూన్ 25:** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో ఒక భయంకరమైన గృహ నిర్బంధం ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని బారా అనే మారుమూల పట్టణంలో తన భర్త చేతిలో 12 యేళ్లుగా బందీగా ఉంటూ, తీవ్రమైన గృహ హింసను ఎదుర్కొంటున్న 54 ఏళ్ల ఫ్రెంచ్ మహిళ సిల్వీ యాస్మినాను, ఆమె ఐదుగురు పిల్లలను పాకిస్థాన్ పోలీసులు రక్షించారు. ఈ నెల 18న అందిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. యాస్మినా కుమారుల్లో ఒకరు ఎలాగోలా ఇల్లు దాటి బయటకు వచ్చి పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం బయటపడింది. వెంటనే స్పందించిన జిల్లా పోలీసు చీఫ్ వకార్ అహ్మద్ నేతృత్వంలోని బృందం బారాలోని ఒక మట్టి ఇటుకల ఇంటిపై దాడి చేసి ఆ కుటుంబాన్ని రక్షించింది. ఆ బాధితురాలు యాస్మినా తెలిపిన వివరాల ప్రకారం 2000వ దశకం ప్రారంభంలో ఆమెకు ఆస్ట్రేలియాలో ఒక పాకిస్థాన్ జాతీయుడితో పరిచయమైంది. ఆ తర్వాత వారు వివాహం చేసుకున్నారు. 2014 నుండి వారు పాకిస్థాన్‌లోని ఈ మారుమూల ప్రాంతంలో నివసిస్తున్నారు. 12 ఏళ్లుగా భర్త తనను, పిల్లలను బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా గృహ నిర్బంధం చేశాడని, రోజూ శారీరక, మానసిక హింసకు గురిచేస్తున్నాడని ఆమె పోలీసులకు వివరించింది. పాకిస్థాన్‌లోనే జన్మించిన ఆమె పిల్లలను కనీసం స్కూళ్లకు కూడా పంపించలేదని తేలింది. యాస్మినా ఇచ్చిన ఫిర్యాదు మేరకు గృహ హింస, అక్రమ నిర్బంధం కేసుల కింద ఆమె భర్త అహ్మద్ ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధిత మహిళ, పిల్లలను ప్రస్తుతం పెషావర్‌లోని మహిళా పోలీస్ స్టేషన్‌కు తరలించి రక్షణ కల్పించారు. సుదీర్ఘ కాలం పాటు బందీలుగా ఉన్న కారణంగా పిల్లలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం యాస్మినా తన పిల్లలతో కలిసి తిరిగి ఫ్రాన్స్ వెళ్లిపోవాలని కోరుకుంటోంది.

# హర్మూజ్‌ను దాటి వచ్చిన 30 భారతీయ నౌకలు




### అనుమతుల కోసం వేచి ఉన్న మరో 26 నౌకలు

**న్యూఢిల్లీ,జూన్ 25:** ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్తతలు ఎట్టకేలకు తగ్గుముఖం పట్టడంతో నౌకల రాకపోకలు పెరిగాయి. భారత్‌కు వస్తున్న 30 నౌకలు ఇప్పటికే సురక్షితంగా ఈ జలసంధిని దాటాయని, మరో 26 నౌకలు ప్రయాణ అనుమతి కోసం వేచి ఉన్నాయని భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుండి వచ్చే ముడిచమురు, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజీ), వ్యవసాయానికి అవసరమైన ఎరువుల సరఫరా కోసం భారతదేశం ప్రధానంగా ఈ మార్గంపైనే ఆధారపడుతుంది. తాజా పరిణామాలతో దేశంలో ఇంధన భద్రతకు ఉన్న ముప్పు తప్పినట్లయింది. ఇటీవలి ప్రాంతీయ ఘర్షణల కారణంగా ఇరాన్ ఈ జలసంధిపై పట్టు బిగించి, నౌకల రాకపోకలను అడ్డుకోవడంతో వందలాది నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే నిలిచిపోయాయి. అమెరికా-ఇరాన్ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం రాకపోకలను క్రమంగా పునరుద్ధరిస్తున్నారు. ఇంకా వేచి ఉన్న 26 భారతీయ నౌకల్లో 3 నౌకలు ఇంధన లోడుతో, 10 నౌకలు ఎరువులతో, మిగిలిన 13 నౌకలు ఇతర నిత్యావసర వస్తువులతో ప్రయాణానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ఏడీఎన్‌వోసీ)కి చెందిన రెండు భారీ ఎల్ఎన్‌జీ ట్యాంకర్లు సురక్షితంగా ప్రయాణించి తమిళనాడులోని ఎన్నూర్, కేరళలోని కొచ్చి టెర్మినల్స్‌కు గ్యాస్ చేరవేశాయి. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా సాఫీగా సాగితే దేశంలో ఇంధన ధరలు స్థిరపడతాయని, ఎరువుల కొరత తీరి వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే, యుద్ధం ముగిసినప్పటికీ బీమా ఖర్చులు పెరగడం, సముద్రంలో మైన్ల తొలగింపు వంటి సవాళ్లు ఉన్నందున రవాణా పూర్వస్థితికి రావడానికి మరికొన్ని వారాల సమయం పట్టే అవకాశం ఉంది.

# మీ నాన్న ఎక్కడ?.. ఆయన వస్తారు!

### సిఎం విజయ్ వ్యాఖ్యలపై డిఎంకె శ్రేణుల ఆగ్రహం

### విజయ్ అలా మాట్లాడకూడదన్న విపక్షాలు

**చెన్నై,జూన్ 25:** తమిళనాడు సిఎం జోసెఫ్ విజయ్ అసెంబ్లీలో చేసిన మీ తండ్రి ఎక్కడ అనే పదునైన వ్యాఖ్య రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఒక్క వ్యాఖ్యతో డిఎంకే శ్రేణుల్లో కొత్త ఆవేశం పెల్లుబుకింది. మాజీ సిఎం, డిఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌ను తిరిగి శాసనసభకు తీసుకు రావాలనే డిమాండ్లు బహిరంగంగా వినిపిస్తున్నాయి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకేను నడిపించిన ఎంకే స్టాలిన్, తన సొంత నియోజకవర్గం కొలత్తూరులో టివికె అభ్యర్థి చేతిలో అనూహ్యంగా ఓటమిపాలయ్యారు. అప్పటినుంచి ఆయన అసెంబ్లీకి దూరంగా ఉంటుండగా, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సిఎం విజయ్ మాట్లాడుతూ ఒక కథ చెబుతూ మీనాన్న ఎక్కడ?అని ప్రశ్నించారు. ఇది ఉదయనిధిని, సభలో లేని ఆయన తండ్రి స్టాలిన్‌ను ఉద్దేశించి చేసిన పరోక్ష విమర్శగా అందరూ భావించారు. అయితే, డిఎంకె సీనియర్ నేత కేఎన్ నెహ్రూ మరింత ఘాటుగా స్పందించారు. మా నాయకుడిని, మీ నాన్న ఎక్కడ అని అడిగారు కదా? ఆయన వస్తారు. తిరిగి బాధ్యతలు స్వీకరిస్తారు. కానీ ఈ వ్యాఖ్య తర్వాత తమిళనాడు వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు ఆయన రావాలని కోరుకుంటున్నారని అన్నారు. మరోవైపు సిఎం విజయ్ వ్యాఖ్యలపై ఆయన కూటమిలోని భాగస్వామ్య పక్షాల నుంచి కూడా విమర్శలు వచ్చాయి. వీసీకే అధినేత థోల్ తిరుమావళవన్ మాట్లాడుతూ, సిఎం హోదాకు ఇటువంటి వ్యాఖ్యలు తగవని, సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత సిఎంపై ఉందని హితవు పలికారు. ఈ రాజకీయ మాటల యుద్ధం కాస్తా వ్యక్తిగత దూషణల స్థాయికి చేరింది.

# సంక్షిప్త వార్తలు

## పదిలక్షల ఓట్లు!: ఇటలీ ప్రధాని మెలోనీ



**రోమ్, జూన్ 25:** ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి భారత్‌పై ప్రత్యేక అభిమానం. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలే అందుకు నిదర్శనం. ఇటీవల ఆ దేశ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీ ఆమెకు 'మెలోడీ' చాకెట్లు కానుకగా ఇచ్చిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. తాజాగా తన పుస్తకంలో భారత్ పర్యటన గురించి ప్రస్తావించి మన దేశంపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మెలోనీ తన కొత్త పుస్తకంలో 'జార్జియా విజన్'లో భారత్ పర్యటన గురించి రాసుకొచ్చారు. పర్యటన సందర్భంగా ఆమెకు స్వాగతం పలుకుతూ రోడ్డుకు ఇరువైపులా భారీగా పోస్టర్లు ఏర్పాట్లు చేశారు. ఢిల్లీలో ప్రయాణిస్తుండగా పక్కనే ఉన్న ఉప ప్రధాని ఆంటోనియో తజని ఓ సరదా వ్యాఖ్య చేశారట. ఈ పోస్టర్లు చూస్తుంటే.. ఢిల్లీ నియోజకవర్గం నుంచి మీరు పోటీ చేస్తే కనీసం 10 లక్షల ఓట్లు వచ్చేలా ఉన్నాయని ఆయన చమత్కరించారట. ఈ విషయాన్ని మెలోని పుస్తకంలో ప్రస్తావించారు.

## ఇథనాల్ కలిపిన పెట్రోల్ సురక్షితం: కేంద్రం

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశవ్యాప్తంగా 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఇ20) విక్రయాల నేపథ్యంలో, వినియోగదారుల్లో నెలకొన్న ఆందోళనలను కేంద్రం తొలగించే ప్రయత్నం చేసింది. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వినియోగం వాహన బీమా క్లెయిమ్‌పై ప్రభావం చూపుతుందన్న ప్రచారంలో నిజం లేదని, ఇది ఆర్థికంగా ప్రయోజనకరమని స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా ఆమోదం పొందిన ఈవిధానం యూఎస్, జపాన్ వంటి దేశాల్లో విజయవంతంగా అమలవుతోందని, దీనివల్ల ఇంధన భద్రతతో పాటు కర్బన ఉద్గారాల విడుదలను తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపింది.

## బలోచ్ హక్కుల కార్యకర్తకు జీవిత ఖైదు



**ఇస్లామాబాద్, జూన్ 25:** పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ బలోచ్ హక్కుల కార్యకర్త మహ్రాంగ్ బలోచ్‌కు స్థానిక కోర్టు జీవిత ఖైదు విధించింది. బలోచిస్తాన్ ప్రాంతంలో మానవ హక్కుల ఉల్లంఘనలు, బలవంతపు అదృశ్యాల అంశాలపై మహ్రాంగ్ బలోచ్ ఉద్యమం కొనసాగిస్తున్నారు. ఈ తీర్పుపై మానవ హక్కుల సంస్థలు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే చర్యలు తీసుకున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం తెలిపింది. ఈ పరిణామం బలోచిస్తాన్ సమస్యపై అంతర్జాతీయ దృష్టిని మరింత ఆకర్షించే అవకాశముందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## లెగో ట్రోఫీకి వజ్రాలు.. ధర రూ.70 లక్షలు

**షార్జా, జూన్ 25:** దుబాయ్‌కు చెందిన ప్రముఖ ఆభరణాల వ్యాపారి హేమంత్ కరమ్‌చందానీ తన కుమారుడు లెగో బ్లాక్‌లతో రూపొందించిన ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీని అరుదైన కళాఖండంగా మార్చారు. ఆ ట్రోఫీపై వజ్రాలు, విలువైన రత్నాలను పొదిగి అలంకరించడంతో దాని విలువ దాదాపు రూ.70 లక్షలకు చేరింది. సాధారణ లెగో మోడల్‌ను అత్యంత విలాసవంతమైన జ్యువెలరీ కళాఖండంగా తీర్చిదిద్దిన ఈ వినూత్న ప్రయత్నం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ తండ్రీకొడుకుల సృజనాత్మక నైపుణ్యానికి నెటిజన్లు ఫిదా అవుతూ ప్రశంసిస్తున్నారు.

## ఆ శిలల వయసు 302 కోట్ల సంవత్సరాలు



**సిడ్నీ, జూన్ 25:** వెస్ట్రన్ ఆస్ట్రేలియాలోని 'నార్త్ పోల్‌డోమ్' ప్రాంతంలో భూగర్భ శాస్త్రవేత్తలు అత్యంత పురాతనమైన శిలలను గుర్తించారు. కర్టిన్ యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం వీటి వయసు దాదాపు 302.4 కోట్ల సంవత్సరాలుగా నిర్ధారించారు. భూమిపై మొట్టమొదటి ఖండాలు, ప్రాథమిక జీవం ఏర్పడుతున్న అత్యంత పురాతన కాలమైన ఆర్కియన్ యుగానికి చెందిన ఏకైక ఉల్కాపాత గుంత ఇదేనని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు. రాళ్లపైన ఉన్న జర్కాన్, అపటైట్ అనే సూక్ష్మ ఖనిజాలను సేకరించి వయసును నిర్ధారించామని వెల్లడించారు.

## తిరుమల సమాచారం



### అన్నప్రసాదం ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం

**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వస్తున్న శ్రీవారి భక్తులకు నిత్యం రుచిగా శుచిగా ఉచితంగా అన్నప్రసాద సేవలను అందిస్తున్న టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.11 లక్షలు విరాళం అందాయి. బెంగుళూరుకు చెందిన హైషాని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ విరాళాన్ని అందించింది. డిడిని శ్రీవారి ఆలయంలో రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### కృష్ణస్వామిగా పద్మావతి.. తెప్పపై జలవిహారం

**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతీఅమ్మవారి పద్మసరోవరంలో కృష్ణస్వామి దివ్య తెప్ప విహారించింది. పద్మావతి అమ్మవారి ఆలయ వార్షిక తెప్పోత్సవాలు గురువారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి పద్మసరోవరంలో సుందరంగా అలంకరించిన తెప్పపై మూడు ప్రదక్షిణల చొప్పున భక్తులకు దివ్య మంగళ దర్శనం ప్రసాదించారు.

**పద్మసరోవరంలో దివ్య తెప్ప విహారం:** సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు జరిగిన తెప్పోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పద్మసరోవరంలో విద్యుద్దీపాల వెలుగుల్లో సాగిన ఈ దివ్య విహారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తెప్పోత్సవాలలో భాగంగా ఆలయ నాలుగు మాడవీధుల్లో నిర్వహించిన భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్, డిప్యూటీ ఇఒ పి.హరింద్రనాథ్, సూపరింటెండెంట్లు సురేష్, రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్ చలపతి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### నేటి నుండి శ్రీవారి జ్యేష్ఠాభిషేకాలు

- ఉత్సవమూర్తుల పరిరక్షణకు జాగ్రత్తలు



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్ఠాభిషేకాలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్ఠానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్ఠాభిషేకంలో ఉత్సవమూర్తులకు సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపంలో నిర్వహించే ఈ క్రతువులో ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్ఠాభిషేకం జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు నేడు శుక్రవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాడవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యథావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు 28వతేదీ ఆదివారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌లో జరిగే ఈ మూడురోజుల జ్యేష్ఠాభిషేకానికి ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు. జ్యేష్ఠాభిషేకాన్ని పురస్కరించుకుని 28వ తేదీ కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలను టిటిడి రద్దు చేసింది.

### హర్యానా కురుక్షేత్రంలో శ్రీవారి బ్రహ్మోత్సవం



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** హర్యానా రాష్ట్రంలోని పుణ్యక్షేత్రం కురుక్షేత్రంలో వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదఘోషలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణలతో ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు పాంచరాత్ర ఆగమోక్త విధానంలో ధ్వజారోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు అధికారిక శ్రీకారం చుట్టగా, భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.రాత్రి పెద్దశేష వాహనం వేడుకగా నిర్వహించారు. నేటి ఉదయం చిన్నశేష వాహనం,రాత్రి హంస వాహనం,27న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం,28న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 29న ఉదయం మోహినీ అవతారం, సాయంత్రం శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, రాత్రి గరుడ వాహనసేవ, 30న ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజ వాహనం, జులై 1న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 2న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహనం, 3న చక్రస్నానం, ధ్వజావరోహణంతో ముగిస్తాయి. జూన్ 29న ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనుండగా, సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. అనంతరం గరుడ వాహనసేవ జరగనుంది. బ్రహ్మోత్సవాల అనంతరం 4న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీవారికి పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎఇఒ బాలరాజు, ఆలయ ఇన్స్పెక్టర్ మోహన్‌రెడ్డి, అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ కోసం అన్వేషణ?

- సిఎం సొంత జిల్లా వారికి అవకాశముంటుందన్న ఊహాగానాలు

**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆలయ పాలనా వ్యవహారాలు పర్యవేక్షించేందుకు కీలకమైన బోర్డు చైర్మన్ పదవికోసం ప్రభుత్వం అన్వేషణ మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. దేశంలోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న టిటిడి చైర్మన్ పదవికి సిఎం చంద్రబాబు సొంత జిల్లా వాసుల్లో ఆధ్యాత్మిక, భక్తిభావం సేవానిరతి కలిగిన వారికి అవకాశం కల్పించాలని సిఎం ఆలోచనగా ఉన్నట్లు సమాచారం. ఈ దఫా టిటిడి చైర్మన్ పోస్టు నియామకంలో ఆచితూచి అడుగేయ నుండటం వల్ల 2029లో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అంతేగాక ఇప్పటికే తన సొంత జిల్లాలో నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేస్తున్న నాయకులకు తగిన ప్రాధాన్యత లేదనేది సీనియర్ నేతలు అసహనం వ్యక్తం చేసిన సందర్భాలు లేకపోలేదు.

రానున్న నవంబర్‌కు బిఆర్‌నాయుడు పదవీకాలం ముగియనుండటంతో 2029 ఎన్నికలే ప్రామాణికంగా టిటిడి బోర్డు నూతన చైర్మన్ కోసం చంద్రబాబు అన్వేషణ మొదలుపెట్టినట్లు పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. చైర్మన్ పదవీకాలం గడువు లోపుగా మంచి సమర్థుడైన వ్యక్తిని ఎంపిక చేయడానికి ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించారని తెలుస్తోంది. చైర్మన్ పదవికి తగిన ముగ్గురి పేర్లు సూచించమని పార్టీ సర్వే విభాగం వారిని కోరినట్లు తెలిసింది. ఇక బోర్డు సభ్యుల పేర్లు కూడా పరిశీలిస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. టిటిడి పవిత్రత కాపాడుతూ భక్తుల సేవలో తరించగల వ్యక్తిని చైర్మన్‌గా నియమించాలన్న లక్ష్యంతో ఉన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం చూసే వ్యక్తికి బాధ్యత అప్పగించాలని చూస్తున్నారు. దీని కోసం, దైవభక్తి, నిబద్ధత, పరిపాలనా దక్షత కల వ్యక్తి అయితే మంచిదని భావిస్తున్నారు.

### 'బాబు' మదిలో అదృష్టం ఎవరికో!?

ఈ నేపధ్యంలో తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన విద్యావంతుడు, టిటిడి పట్ల అవగాహన, అనుభవం ఉన్న వారి కోసం పరిశీలన ప్రారంభించారు. అయితే సామాజిక న్యాయం, రాజకీయ ప్రయోజనం కూడా కాపాడుకోవాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా టిటిడిలో గత వైసిపి హయాంలో జరిగిన అనేక అక్రమాలు, పొరబాట్లపై తాజా బోర్డు చర్యలకు ఉపక్రమించడంతో వైసిపి నేత ,మాజీ టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి బి ఆర్ నాయుడుపై అనేక ఆరోపణలు చేసి ఇబ్బంది పెట్టారు. ఇప్పటికీ అడుగడుగునా వైసిపి నేతలు టిటిడిని లక్ష్యం చేసుకుని ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. దీనికి తోడు రెండేళ్లుగా టిటిడికి చెందిన ఎస్వీబీసీ చానల్ సిఇఒ, ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి, శ్వేత డైరెక్టర్



నియామకాలు జరగలేదు. ఈ నేపధ్యంలో సమర్థుడైన వ్యక్తి కోసం అన్వేషిస్తున్నారు. దీని కోసం చంద్రబాబుకు నమ్మిన వ్యక్తిగా ఉన్న ఒక ఎమ్మెల్యే పేరు పరిశీలనలోకి వచ్చిందని తెలిసింది. అయితే ఆయన అందుకు సుముఖంగా లేరని సమాచారం. టిడిపి అధికారంలో ఉండగా బలిజ, బిసి, కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించారు. కాబట్టి ఇతర సామాజిక వర్గానికి చెందిన వారి పేర్లు పరిశీలనలోకి వస్తాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. విషయం తెలిసి ఇప్పటికే ఒకరిద్దరు ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారనేది గుప్పుమంటోంది.

# ఏపిలో ఆర్థిక వ్యవస్థ ఛిద్రం!

- ప్రభుత్వ అసమర్ధ విధానాలను కప్పి పుచ్చుకునేందుకు వాస్తవాలను పక్కద్రోవ పట్టిస్తున్న సిఎం చంద్రబాబు: ఎక్స్ వేదికగా జగన్ ఆరోపణలు



**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ఛిద్రమైందని వైసిపి నాయకుడు,మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అసమర్ధ విధానాలను కప్పి పుచ్చుకునేందుకు వాస్తవాలను పక్కదోవ పట్టించే దిశలో సీఎం చంద్రబాబు వైఖరి ఉందన్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన కీలక హామీలను చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. వడ్డీ రాయితీ పథకాన్ని నిలిపివేసి మహిళా సంఘాలను నిర్వీర్యం చేస్తోందంటూ ఎక్స్ వేదికగా ఆయన సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ రాయితీ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని జగన్ ఆరోపించారు. 2025-26 బడ్జెట్‌లో రూ.100 కోట్లు, మళ్లీ ఇప్పుడు 2026-27 బడ్జెట్‌లోనూ రూ.100 కోట్లు కేటాయించినప్పటికీ ఆ నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, గ్రౌండ్ లెవెల్లో ఒక్క పైసా కూడా విడుదల కాలేదన్నారు. ఈ వడ్డీ రాయితీ అమలు చేయకపోవడం వల్ల గత రెండేళ్లలో డ్వాక్రా మహిళలకు సుమారు రూ.6 వేల కోట్ల మేర నష్టం జరిగిందని విమర్శించారు. 2023-24లో రూ.49,696 కోట్లుగా ఉన్న డ్వాక్రా రుణ వృద్ధి, కూటమి పాలనలో 2024-25 నాటికి రూ.41,623 కోట్లకు, 2025-26లో మరింత తగ్గి రూ.41,105 కోట్లకు పడిపోయిందని అన్నారు. అంతేకాదు, 2025-26లో రాష్ట్ర పన్ను ఆదాయ వృద్ధి 3.22 శాతంగా నమోదైందని, ఇది ఏపీలో స్పష్టమైన ఆర్థిక మాంద్యానికి సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రం మరింత సంక్షోభంలో పడుతుందని హెచ్చరిస్తూ, బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీలో పన్ను ఆదాయ వృద్ధి పడిపోయిందని, రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళ్తోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం డ్వాక్రా సంఘాల రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని సూపర్ సిక్స్ తరహాలో హామీ ఇచ్చిందని జగన్ అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పారని మండిపడ్డారు. తమ వైసీపీ ప్రభుత్వ హయాంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.4,969 కోట్ల మేర వడ్డీ రాయితీతో పాటు ఆసరా, చేయూత వంటి స్కీమ్స్‌తో ఆర్థిక భరోసా ఇచ్చామని జగన్ తెలిపారు.

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**ఎఐసిసి నేత రాగిణి నాయక్**

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త:** దేశంలో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దు ఉదంతాలపై ఏఐసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రాగిణి నాయక్ మండిపడ్డారు. భవిషత్ డాక్టర్లను నిర్ణయించే నీట్ పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జూన్ 30నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభమయ్యే ఛాత్రోం కీ గూంజ్ ఉద్యమంలో భాగంగా గురువారం విజయవాడకు వచ్చిన డాక్టర్ రాగిణి నాయక్ స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఛాత్రోం కీ గూంజ్ పోస్టర్‌ను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. ఎన్‌టీఏను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో పేపర్ లీకేజీల వల్ల కోట్లాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత, విద్యార్థుల బాధలను, భయాలను అర్థం చేసుకోవాలంటే స్పందించే గుండె కావాలని, అది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేదని ఏఐసీసీ అధికార ప్రతినిధి రాగిణి విమర్శించారు.

### భక్తుల ఆరోగ్య రక్షణకు అత్యాధునిక ఆహార పరిశోధనాశాల

**- తొలి అనాలిసిస్ నివేదిక పరిశీలించిన అదనపు ఇఒ**



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఆహార నీటి అనాలిసిస్ పరిశోధనశాల పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ఈ పరిశోధనశాలను గురువారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పరిశీలించారు. తొలి అనాలిసిస్ రిపోర్ట్‌ను తనిఖీ చేశారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల ఆరోగ్య భద్రతకు టిటిడిఅత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఏడాది మార్చి 21న ప్రారంభించిన ఈ అనాలిసిస్ ల్యాబ్‌లో కేవలం రెండున్నర నెలల్లోనే అన్ని ప్రమాణాలను పూర్తి చేసి, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌ఓపీ) మేరకు పరీక్షలు నిర్వహించి తొలి రిపోర్ట్ సిద్ధం చేయడం విశేషమన్నారు.

ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌లో 50కి పైగా అత్యాధునిక పరికరాలు ఉన్నాయని తెలిపారు. 30 మంది శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ల్యాబ్ టెక్నీషియన్లు సేవలందిస్తున్నారని చెప్పారు. త్వరలో ప్రభుత్వ అనుమతి మేరకు 20 మంది శాశ్వత ఉద్యోగులను నియమించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విభాగం డిప్యూటీ ఇఒసోమన్నారాయణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, ల్యాబ్ క్వాలిటీ మేనేజర్ లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.



### మళ్లీ ఆడపిల్లే పుడుతుందని 6 నెలల గర్భవతి ఆత్మహత్య

- ఇంటి పైకప్పుకు చీరతో ఉరి వేసుకొని మృతి చెందిన వైనం
- అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం షేక్షానుపల్లిలో విషాదం



మృతురాలి కుమార్తెలు వైష్ణవి, యశస్విని



విలపిస్తున్న మృతురాలి తల్లి

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త:** ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మళ్లీ ఆడపిల్లే పుడుతుందని మనో వేదనకు గురైన 6 నెలల గర్భవతి సుంకమ్మ (26) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న హృదయ విదారక ఘటన ఉరవకొండ మండల పరిధిలోని షేక్షానుపల్లిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ బి.మహానంది, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే లత్తవరం తండాకు చెందిన సుంకమ్మకు దాదాపు 8 సంవత్సరాల క్రితం షేక్షానుపల్లికు చెందిన రమేష్‌నాయక్‌తో వివాహం జరిగింది. వారికి 6 సంవత్సరాల వయసుగల వైష్ణవి, 4 సంవత్సరాల వయసుగల యసశ్విని సంతానం. ఈ క్రమంలోనే మరొకమారు గర్భం దాల్చగా ప్రస్తుతం ఆమె 6 నెలల గర్భవతని సమాచారం. అయితే ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మళ్లీ ఆడపిల్లే పుడుతుందేమోనని ఆమె నిత్యం మదన పడేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈక్రమంలో అబార్షన్‌కు కూడా సిద్ధం కాగా భర్త, కుటుంబ సభ్యులు ఎవరైతే ఏముందిలే బాధపడవద్దని సర్దిచెబుతూ వస్తున్నట్లు సమాచారం. మనోవేదనకు గురైన సుంకమ్మ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ఇంటిలో చీరతో ఉరి వేసుకొంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు, అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. నిండు గర్భిణీ మృతితో షేక్షానుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలి తండ్రి తులసీనాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25 చీకటి రోజు

**- బిజెపి రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు**

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25 అర్ధరాత్రి ఒక చీకటి రోజుగా నిలిచిపోయిందని, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్రమైన దెబ్బగా మారిందని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు పేర్కొన్నారు.ఎమర్జెన్సీ విధించి 51 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఇందిరా గాంధీ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారని విమర్శించారు. 1971 ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, ఎన్నికల అవకతవకలకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు ఆమె ఎన్నికను చెల్లదని ప్రకటించిన నేపథ్యంలో, ప్రజాస్వామ్య విలువలను పక్కనబెట్టి ఎమర్జెన్సీని విధించారని అన్నారు. ఎమర్జెన్సీ ప్రకటించిన వెంటనే దేశవ్యాప్తంగా వేలాది మంది రాజకీయ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారని గుర్తు చేశారు. జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్‌కృష్ణ అద్వానీ, చంద్రశేఖర్ వంటి జాతీయ నాయకులను 21 నెలల పాటు జైళ్లలో నిర్బంధించారని శ్రీనివాస్ రాజు తెలిపారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడిన కాలంగా ఎమర్జెన్సీని దేశ ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, దేశ చరిత్రలో జరిగిన ఈ ఘటనల నుంచి పాఠాలు నేర్చుకుని ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలని ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు పిలుపునిచ్చారు

**ఆంక్షలు విధించి, మీడియా గొంతు నొక్కారు:** కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎలా దెబ్బతిన్నాయో ఎమర్జెన్సీ ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్ విమర్శించారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ తన అధికారాన్ని కాపాడుకోవడం కోసం దేశంపై ఎమర్జెన్సీని రుద్ది, ప్రజాస్వామ్య విలువలను కాలరాశారని ఆయన విమర్శించారు. పత్రికా స్వేచ్ఛపై తీవ్ర ఆంక్షలు విధించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రచురించకుండా సెన్సార్ విధానాలను అమలు చేశారని దిలీప్ పేర్కొన్నారు. మీడియా గొంతును నొక్కివేసి, ప్రజలకు నిజాలు తెలియకుండా చేయడం ఎమర్జెన్సీ కాలంలోని అత్యంత దురదృష్టకర పరిణామమని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ప్రజలు ఎప్పటికీ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.



### నిజాయితీకి నిదర్శనం

- రూ.45 లక్షల విలువైన బంగారు ఆభరణాల అప్పగింత

**తిరుపతి, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో కుటుంబ వివాహ కార్యక్రమం ముగించుకుని బెంగళూరుకు తిరుగు ప్రయాణం అవుతున్న ఓ కుటుంబం మార్గమధ్యలో అలిపిరి సమీపంలోని గరుడాద్రి హోటల్‌లో భోజనం చేశారు. అక్కడే సుమారు రూ.45 లక్షలు విలువైన 300 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను మరిచిపోయి వెళ్లిపోయారు. బెంగళూరుకు చేరుకున్న తర్వాత బ్యాగ్ కనిపించక పోవడంతో బాధితుడు భరత్ కుమార్ డయల్112కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే తిరుపతి పోలీసులు స్పందించి హోటల్ వద్ద విచారణ చేపట్టారు. గరుడాద్రి హోటల్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న శశి కస్టమర్లు మరిచిపోయిన బ్యాగ్‌ను గమనించి అందులో విలువైన బంగారు ఆభరణాలు ఉన్నాయని తెలుసుకుని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా అత్యంత భద్రంగా దాచిపెట్టి సంరక్షించినట్లు గుర్తించారు. పోలీసుల సమక్షంలో బ్యాగ్‌ను తెరిచి పరిశీలించగా అందులో ఉన్న సుమారు 300 గ్రాముల బంగారు ఆభరణాలు సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం ఆ బ్యాగ్‌ను బాధితుడు భరత్ కుమార్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం బాధితుడు భరత్ కుమార్ మాట్లాడుతూ తమ కుటుంబంలో జరిగిన వివాహానికి సంబంధించిన విలువైన బంగారు ఆభరణాలన్నీ ఆ బ్యాగ్‌లోనే ఉన్నాయని, బ్యాగ్ తిరిగి దొరకకపోతే కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని తెలిపారు. హోటల్ క్యాషియర్ శశి చూపిన నిజాయితీ, డయల్112కు సమాచారం అందిన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న పోలీసుల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విలువైన ఆభరణాలు దొరికినా వాటిని యథావిధిగా యజమానికి అప్పగించడం గొప్ప మానవీయ విలువలకు నిదర్శనమని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పేర్కొన్నారు. శశి చూపిన బాధ్యత, నిబద్ధత, నిజాయితీ సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో శశిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, చంద్రగిరి డిఎస్పి ప్రసాద్, రూరల్ సిఐ మద్దయ్యాచారి పాల్గొన్నారు.

### తిరుమలలో దుకాణంలో నెమలి



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం అడవిలో ఉన్న జంతువులు, పక్షులు, వన్యమృగాలు తరచూ జనావాసంలోకి వచ్చేస్తున్నాయి. గురువారం ఎస్ఎన్‌సి షెడ్‌పరిధిలోని 36వ నంబర్ దుకాణంలో నెమలి కనిపించింది దీంతో భక్తులు, స్థానికులు నెమలిని ఆసక్తిగా చూశారు. దుకాణంలోపలకు నెమలి రావడంతో గమనించిన యజమాని వెంటనే అటవీ శాఖకు, విజిలెన్స్‌కు తెలిపారు. అటవీశాఖ సిబ్బంది గమనించి ఆరోగ్యంగా ఉండటంతో నెమలిని అడవిలో వదలిపెట్టారు.

### నేటి నుండి తిరుపతిలో జాతీయ స్థాయి జానపద నృత్య మహోత్సవం




**తిరుపతి, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక సాంస్కృతిక నగరమైన తిరుపతిలో కళా వైభవానికి ప్రతీకగా నిలిచే రాయలసీమ రంగస్థలి శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ 36వ జాతీయ శాస్త్రీయ-జానపద నృత్య పోటీలు నేటి నుండి 28వ తేదీ వరకు మూడు రోజులపాటు మహతి కళాక్షేత్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి కేఎన్ రాజా మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో శాస్త్రీయ, జానపద సంగీత-నృత్య పోటీలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ ఏడాది కూడా తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి సైతం కళాబృందాలు పాల్గొనడం ఈ ఉత్సవాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిరంతరాయంగా వివిధ కళారూపాల ప్రదర్శనలు, పోటీలు కొనసాగుతాయని తెలిపారు. శాస్త్రీయ నృత్యాల సౌందర్యం, జానపద కళల ఉత్సాహం, దేశం నలుమూలల నుంచి వచ్చే కళాకారుల ప్రతిభతో ఈ ఉత్సవాలు తిరుపతిలో సాంస్కృతిక పండుగ వాతావరణాన్ని సృష్టించనున్నాయని చెప్పారు. పోటీల చివరి రోజు ఆదివారం విజేతలకు ప్రతిభా పురస్కారాలు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళలను ప్రేమించే నగర ప్రజలు, యువత, విద్యార్థులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ జాతీయ స్థాయి శాస్త్రీయ-జానపద నృత్య పోటీలను ఆస్వాదించి కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో రాయలసీమ రంగస్థలి వ్యవస్థాపక కార్యదర్శి కే ఎన్ రాజా, చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, గౌరవ కార్యదర్శి డాక్టర్ విద్వాన్ కస్తూ పద్మనాభన్, సభ్యులు పొన్నాల జేజిరెడ్డి, కొట్టే సుబ్రమణ్యం రెడ్డి, కుప్పిరెడ్డి రామకృష్ణారెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు దొంగలు అరెస్టు

**రూ.18 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం**



**ఓబులవారిపల్లె, జూన్ 25 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం వైకోట పంచాయతీ యద్దలవారిపల్లి గ్రామానికి చెందిన అనంతమ్మ, తన అన్న యద్దల ఈశ్వరయ్య నివాసంలో బీరువాలో భద్రపరిచిన సుమారు 10గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన యద్దల మోనిక తన నివాసంలో కబోర్డులో భద్రపరిచిన సుమారు 9 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు స్థానిక పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో రేణిగుంట డిఎస్పి వై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బృందం కేసును సునాయాసంగా ఈ రెండు దొంగతనాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. అయితే నిందితులు పొందెటి జ్యోతి ప్రకాష్, ఉమ్మక శివ మనోజ్, నందలూరు కౌశిక్ కుమార్ రెడ్డిలను పట్టుకొని విచారించగా కేసు వివరాలను తెలియజేశారు. ఇందులో మరో నిందితుడు ఎద్దుల అఖిల్ వర్ధన్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు. అధిక మొత్తంలో బంగారు నగదు లేదా ఇతర విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన సీఐ శ్రీనివాసులను, పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

# జనసైనికులకు గుడ్‌న్యూస్



## నాగబాబు, బాలినేనికి కీలక బాధ్యతలు



**ఒంగోలు, జూన్ 25 ప్రభాతవార్త:** జనసేన పార్టీలో సంస్థాగత మార్పులకు, భవిష్యత్ వ్యూహాలకు అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. కేవలం ఎన్నికల వేళ మాత్రమే కాకుండా క్షేత్రస్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేసి, సాధారణ కార్యకర్తలను సైతం రేపటి తరం నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఒక భారీ కార్యాచరణను ప్రకటించారు. తన స్వీయ పర్యవేక్షణలో జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలను నియమిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ ట్విట్టర్(ఎక్స్) ద్వారా వెల్లడించారు. 2014 నుంచి ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటూ పార్టీ జెండాను భుజాన మోసిన అసలైన జన సైనికులకు గుర్తింపునివ్వడం ఈ కమిటీల ప్రధాన ఉద్దేశం.

**పార్లమెంట్ నుంచి విలేజ్ స్థాయి వరకు పక్కా స్కెచ్:** పార్టీ నిర్మాణంలో ఎలాంటి పక్షపాతం లేకుండా, కేవలం ప్రతిభ, అంకితభావానికే పెద్దపీట వేసేలా పవన్ కళ్యాణ్ ఈ కమిటీల నిర్మాణాన్ని డిజైన్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించడమే ఈ కమిటీల ప్రధాన ఉద్దేశం. (ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కనీసం ముగ్గురు సాధక్(సభ్యత్వ నమోదులో మరుగా పాల్గొన్నారు.) చొప్పున, ఒక సీనియర్ పరిశీలకుడు, స్థానిక అంశాలపై పట్టున్న ముగ్గురు సీనియర్ నాయకులతో కూడిన 28 మంది సభ్యుల భారీ కమిటీ ప్రతి లోక్‌సభ స్థానంలో పని చేస్తుంది. వీరికి సహాయంగా కేంద్ర కార్యాలయం నుంచి ప్రత్యేక సిబ్బంది కూడా ఉంటారు.

**ఎవరు ఏ బాధ్యతకు అర్హులు..? అభ్యర్థుల నుంచి దరఖాస్తులు:** ఈ సరికొత్త పద్ధతిలో భాగంగా, తొలి నుంచి పార్టీ కోసం కష్టపడిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. నియోజకవర్గాల్లో ఏ కార్యకర్త ఏ స్థాయిలో బాధ్యతలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు..? ఎవరికి ఏ విభాగంలో పట్టు ఉంది..? అనే వివరాలను సేకరించేందుకు 25 పార్లమెంట్ స్థానాలకు ఒక్కో పరిశీలకుడిని నియమించారు. పార్లమెంట్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీలో పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్న వారి సమాచారాన్ని వీరు సేకరిస్తారు. ఆ తర్వాత.. నేరుగా పవన్ కళ్యాణ్ సమక్షంలో అభ్యర్థుల లీడర్‌షిప్ క్వాలిటీస్, నైపుణ్యాన్ని బట్టి తుది బాధ్యతలు కేటాయించనున్నారు. శ్రీకాకుళం వంశీకృష్ణ శ్రీనివాస్, విజయనగరం కొరికాన రవికుమార్, విశాఖపట్నం కోనాల రామకృష్ణ, అరకు కొణిదెల నాగబాబు, అనకాపల్లి పెండెం దొరబాబు, అమలాపురం పంతకర్ల రమేష్‌బాబు, కాకినాడ సామినేని ఉదయభాను, రాజమహేంద్రవరం కొటికలపూడి గోవిందరావు, ఏలూరు బత్తుల బాలరామకృష్ణ, నరసాపురం వంతం నానాజీ, విజయవాడ కందుల దుర్గేష్, మచిలీపట్నం పిడుగు హరిప్రసాద్, గుంటూరు బొలిశెట్టి శ్రీనివాస్, నరసరావుపేట బాలినేని శ్రీనివాసరెడ్డి, బాపట్ల దేవ వరప్రసాద్, ఒంగోలు కిలారు వెంకట రోశయ్య, నెల్లూరు బొమ్మిడి నాయకర్, తిరుపతి లోకం నాగమాధవి, చిత్తూరు పత్సమట్ల ధర్మరాజు, రాజంపేట కళ్యాణం శివశ్రీనివాస్, కడప చిలకం మధుసూదన్‌రెడ్డి, కర్నూలు టి.ఉదయ శ్రీనివాస్, నంద్యాల వల్లభనేని బాలశౌరి, హిందూపురం చిల్లపల్లి శ్రీనివాసరావు, అనంతపురం వేములపాటి అజయ్‌కుమార్. సాధారణంగా ప్రాంతీయ పార్టీల్లో పదవులు పెంపకం అనేది కేవలం సిఫార్సులు, పైస్థాయి పరిచయాల ఆధారంగా జరుగుతుంటుంది. కానీ, పవన్ కళ్యాణ్ ఏకంగా సమాచార సేకరణ కమిటీలను వేయడం వెనుక ఒక పెద్ద రాజకీయ వ్యూహం ఉంది. క్షేత్రస్థాయిలో కష్టపడిన నిజమైన కేడర్‌ను గుర్తించి వారికి పదవులు ఇస్తే.. పార్టీ పునాదులు మరింత గట్టిపడతాయనేది జనసేనాని ఆలోచన. ఈ సరికొత్త ప్రయోగం రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందో చూడాలి.

# నేటి నుంచి రొట్టెల పండుగ

- దేశ విదేశాల నుంచి కదిలి వస్తున్న భక్తజనం
- భక్తులతో కళకళలాడుతున్న దర్గా ప్రాంగణం




**నెల్లూరు (కలెక్టరేట్), జూన్ 25 ప్రభాతవార్త:** మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధమైంది. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. భక్తజన కోర్కెల తరంగాలతో స్వర్ణాల చెరువు సరికొత్త శోభను సంతరించుకుంది. నేటి నుంచి ఈనెల 30 వరకు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల నుంచి భక్తజనం తరలి రావడంతో దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడుతుంది. ఈనెల 26న తేదీ సందల్ మాల్, 27న గంధ మహోత్సవం, 28న రొట్టెల పండుగ, 29న తహలీల్ ఫాతేహా, 30న ముగింపు వేడుకలతో రొట్టెల పండగ ముగియనుంది. రొట్టెల పండుగకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎస్పీ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# ఒంగోలులో ఎసిబి సోదాలు

- మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారుల ఇళ్లలో తనిఖీలు...

**13 మందిపై కేసులు**



**ఒంగోలు (క్రైమ్), జూన్ 25 ప్రభాతవార్త:** ఒంగోలు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరిగినట్లు ఆరోపణలు ఉన్న అవినీతి, అక్రమాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడు పెంచింది. విభాగానికి చెందిన 13 మంది అధికారులు, ఉద్యోగులపై కేసులు నమోదు చేసిన ఏసీబీ అధికారులు గురువారం తెల్లవారుజాము నుంచే వారి నివాసాలపై ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఒంగోలు ఇన్‌చార్జి డీఎస్పీ రామకృష్ణుడు పర్యవేక్షణలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. సోదాల్లో కీలక పత్రాలు, బ్యాంకు లావాదేవీల వివరాలు, ఆస్తులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు సమాచారం. గత మార్చి నెలలో రాష్ట్రవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ విభాగాలపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఆ సమయంలో ఒంగోలు టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న టీపీఎస్ షేక్ రసూల్, వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శులు మూల రఘురాం ప్రకాష్ రెడ్డి, కాకర్ల మణిరావు, కాసినబోయిన ముఖేష్ కుమార్, బక్కమంతుల ప్రవీణ్ కుమార్, పుల్లేటికుర్తి తరుణ్ కుమార్, దీపావత్ రవికుమార్, బలగాని శరత్, ద్వారశీల శశినాద్ రావు రెడ్డి, కనగల లక్ష్మీపావని, గండు శ్రీకాంత్, వల్లభుని పార్థివ్ హర్ష, దేవరపల్లి శశిధర్‌ల వ్యవహారాలపై విచారణ చేపట్టారు. భవన నిర్మాణ అనుమతులు, లేఔట్ల క్రమబద్ధీకరణ, అక్రమ కట్టడాల అనుమతుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించిన అధికారులు పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. విచారణలో లభించిన ఆధారాలు, రికార్డుల పరిశీలన అనంతరం సంబంధిత 13 మందిపై కేసులు నమోదు చేయడానికి అనుమతులు లభించడంతో ఏసీబీ బృందాలు రంగంలోకి దిగాయి. ప్రస్తుతం వారి ఆస్తులు, ఆదాయ వనరులు, కుటుంబ సభ్యులు మరియు సన్నిహితుల పేర్లపై ఉన్న స్థిర, చరాస్తుల వివరాలను కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. భవన అనుమతులకు సంబంధించిన ఫైళ్లు, లేఔట్ ఆమోద పత్రాలు, కార్యాలయ రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ పథకం అమలులో భారీగా అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది. గతంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్రాథమిక విచారణలో లభించిన సమాచారాన్ని కూడా ఏసీబీ అధికారులు క్రాస్ చెక్ చేస్తున్నారు. అనుమతుల జారీ సమయంలో నిబంధనలు ఎంత మేరకు ఉల్లంఘించారనే అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కొన్ని నిర్మాణాలకు సంబంధించి అనుమతులు మంజూరు చేసిన విధానాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. సంబంధిత ఫైళ్లలో నమోదైన వివరాలు, వాస్తవ పరిస్థితుల మధ్య వ్యత్యాసాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ సాగుతోంది. సోదాల్లో లభించిన డిజిటల్ రికార్డులు, కంప్యూటర్ డేటాను కూడా అధికారులు విశ్లేషిస్తున్నారు. అవసరమైతే మరికొంతమందిని విచారణకు పిలిచే అవకాశముందని సమాచారం. సోదాల్లో లభించిన పత్రాల ఆధారంగా మరిన్ని కేసులు నమోదు చేసే అవకాశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై చాలా కాలంగా వినిపిస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ చేపట్టిన ఈ చర్యలు ఒంగోలు నగరంలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ కేసులో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. సోదాలు పూర్తయిన అనంతరం సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నారు. గురువారం సాయంత్రం వరకు సోదాలు కొనసాగుతుండగా, దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి

# ఎర్రచందనం డంప్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి

- అనంతలో ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్
- రూ.2కోట్ల ఎర్రచందనం స్వాధీనం
- 109 రెడ్ శాండిల్, కారు సీజ్



**అనంతపురం క్రైమ్ జూన్ 25 ప్రభాతవార్త:** శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికించి డిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ నెట్‌వర్క్ బట్టబయలు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో, ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ ఎస్పీపీ. శ్రీనివాస్ ఆడిషినల్ జె. కులశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా రూపొందించారు. శేషాచల అడవుల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడంతో పాటు, ఎర్రచందనం కేసుల్లో ముద్దాయిలుగా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న రెడ్ శాండిల్ డంప్ పై టాస్క్ ఫోర్స్ అమాంతం దాడి చేసింది. అనంతపురం జిల్లాలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. స్మగ్లర్ల నుండి 2 కోట్ల రూపాయల విలువైన 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లు ఉపయోగిస్తున్న కారును సీజ్ చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతపురం జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 24న సాయంత్రం టాస్క్‌ఫోర్స్ బృందం, అటవీ సిబ్బందికి రాబడిన విశ్వసనీయమైన సమాచారంతో ముగ్గురు నిందితులను అనంతపురం జిల్లా, నార్పల మండలం, బొందల వాడ గ్రామ పొలిమేరలో అదుపులోకి తీసుకున్నారు. ఎర్ర చందనం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన రెడ్ శాండిల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అనంతపురం జిల్లాకు చెందిన నల్లాని నంద కుమార్ (32), నల్లాని జయ రామయ్య, బొట్టు రాఘవేంద్రలను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి ఒక కారుతో సహా 109 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు ఒక ముఠాగా ఏర్పడి ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని డంప్‌గా చేసి ఎక్కువ మొత్తంలో ఇతర రాష్ట్రాల్లో విక్రయించేందుకు పన్నాగం పన్నుతున్నారు. ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక కు చెందిన భడా ఎర్ర చందనం స్మగ్లర్లు కు అమ్ముకుందాం అని కూలీల ద్వారా శేషాచలం అడవిలో ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని దుంగలుగా చేసి వాటిని నార్పల మండలం బొందలవాడ గ్రామ సమీపంలో ఎర్రచందనం డంప్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడి నుండి బొమ్మలాటపల్లి గ్రామానికి వెళ్ళు మట్టి రోడ్డు మార్గంలో జయరామయ్యకు చెందిన పొలంలో ఉన్న ఒక రేకుల షెడ్ పక్కన డంప్ చేశారు. అక్కడ దాచిన 109 ఎర్ర చందనం దుంగలతో సహా ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. స్మగ్లర్లు వినియోగించే కార్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం 109 ఎర్రచందం దుంగలు వాహనముతో సహా విలువ సుమారు రూ.కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అంతర రాష్ట్ర స్మగ్లర్‌ను అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ బృందాన్ని టాస్క్‌ఫోర్స్ హెడ్ యల్. సుబ్బ రాయుడు అభినందించారు.

# ఘనంగా శ్రీ పైడితల్లి ఆలయ శిఖర ప్రతిష్ట



**విజయనగరం, జూన్ 25 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. గోవా గవర్నర్, ఆలయ అనువంశిక ధర్మకర్త, మాన్సాస్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతుల చేతుల మీదుగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పి ఏఆర్ దామోదర్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, పూసపాటి వంశీయులు, పలువురు ప్రముఖులు, అధికారులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శిరీష పర్యవేక్షణలో సింహాచలం దేవస్థానం ఆగమ పాఠశాల శైవాగమ పండితులు కాళ్లకూరి సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో వేదపండింతులు ఈ క్రతువును పూర్తి చేశారు. ఆలయ విస్తరణ అనంతరం అమ్మవారి విగ్రహా పునః ప్రతిష్టా కార్యక్రమం పూర్తి కావడంతో, మధ్యాహ్నాం నుంచి సాధారణ భక్తులకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ, అమ్మవారి ఆలయ విస్తరణ పనులు విజయవంతంగా పూర్తి అయినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అమ్మవారి కృప అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు.

# భక్తిశ్రద్ధలతో గురువుకు అభిషేకాలు



**శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం భక్తి శ్రద్దలతో ప్రత్యేకాభిషేకాలు, హోమాలు, అర్చనలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణా కర్ గురుకుల్ సారథ్యంలో గురువుకు సేవలు అందించారు. ఈ కార్యక్రమాలకు వచ్చిన భక్తులు కూడా అభిషేకాలకు సుగంధ ద్రవ్యాలతో పాటు పాలు, పన్నీరు, పెరుగు, గంధం, విభూది తదితరాలను అందించారు. ఆలయ ఇఓ బికె వెంకటేశు, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ హాజరయ్యారు.

# ఎన్టీఆర్ ఆశయాల అమలే లక్ష్యం

- సిఎం చంద్రబాబు సారథ్యంలో సంక్షేమ పథకాలు అమలు
- మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో పెట్టుబడుల వరద: మంత్రి శ్రీనివాస్



**విజయనగరం(గంట్యాడ) జూన్ 25 ప్రభాతవార్త:** పేద ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గంట్యాడ మండలం పెదవేమలి గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ జన సందోహం మధ్య అభిమానులు జేజేలు పలుకుతూ, డిజె సౌండ్ సిస్టంతో, కోలాటం నృత్యాలతో, మహిళలు హారతులు ఇచ్చి, తిలకం దిద్దుతూ మంత్రికి స్వాగతం పలికారు. పెదవేమలి గ్రామంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి కొండపల్లి ప్రారంభించారు. అనంతరం రైతులకు విత్తన ధాన్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాడు స్వర్గీయ ఎన్టీఆర్ పెన్షన్ పథకాన్ని ప్రారంభిస్తే అదే పథకాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు 4వేల రూపాయలకు పెంచి అందజేస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందన్నారు. నేడు గ్రామాల్లో మౌలిక వసతులు సమకూర్చడంతో పాటు సంక్షేమ పథకాలను అందిస్తున్నా మన్నారు. తొలకరి ప్రారంభంలోనే అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఎకౌంట్లోకి వేయటం శుభపరిణామం అన్నారు. విబిజి రాంజీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశాలకు వెళ్లి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకు వస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు, కొప్పుల వెలమ రాష్ట్ర డైరెక్టర్ అల్లు విజయ్, తాటిపూడి ప్రాజెక్టు చైర్మన్ జగన్నాథం, క్లస్టర్ ఇంచార్జ్ బూడి అప్పలనాయుడు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో మంత్రి అనిత



**ఇంద్రకీలాద్రి, జూన్ 25 ప్రభాతవార్త:** దుర్గమ్మని రాష్ట్ర హోంమంత్రి అనిత గురువారం దర్శించుకున్నారు. హోంమంత్రికి పాలకమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పి రాఘవరాజు, వెలగపూడి శంకరబాబు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషశస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116ల విరాళాన్ని గురువారం విజయవాడకు చెందిన ఎం భారతి, ప్రభుకుమార్ అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషశస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# ఉద్యోగుల స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణకు గడువు పొడిగింపు

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియకు ప్రభుత్వం మరింత గడువును పొడిగించింది. పోస్టుల ఫ్రీజింగ్, కేడర్ మార్పులపై అమలులో ఉన్న పరిమితులను జూలై 5, 2026 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఈ గడువు జూన్ 25తో ముగియాల్సి ఉండగా, స్థానిక కేడర్ల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసేందుకు శాఖలకు అదనపు సమయం అవసరమని భావించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో కొత్త పోస్టుల సృష్టి, పోస్టుల అప్‌గ్రేడేషన్, పునర్విభజన వంటి ప్రక్రియలను చేపట్టేందుకు అవకాశం కల్పించింది. అలాగే శాఖల వారీగా డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ సమావేశాలను త్వరితగతిన నిర్వహించి ప్రమోషన్ల ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించింది. ఇప్పటివరకు ప్రమోషన్లు ఇవ్వని విభాగాల్లో అర్హులైన ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం సూచించింది. నాన్‌సెలెక్షన్ పోస్టుల్లో అర్హత సాధించిన ఉద్యోగులకు కూడా పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అవసరమైన చోట బదిలీలు, డిప్యుటేషన్‌లు, అపాయింట్‌మెంట్ ట్రాన్స్ ఫర్‌లకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం, వాటికి అవసరమైన చోట ఆర్థిక శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేసింది. అన్ని శాఖల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు ఈ ప్రక్రియను వేగవంతం చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు సర్వీసెస్ అండ్ హెచ్ఆర్ఎం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్ పేరుతో సర్క్యులర్ జారీ అయింది. స్థానిక కేడర్ల ఏర్పాటు ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికే ప్రభుత్వం ఈ చర్యలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# టిడ్కో ఇళ్లు వద్దనుకుంటే సొమ్ములు వాపసు

**రూ.4కోట్లు విడుదల... లబ్ధిదారుల ఖాతాల్లో జమ**



టిడ్కో గృహాలు వద్దనుకున్న లబ్దిదారులకు సొమ్ములు తిరిగి చెల్లిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి

**శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పురపాలకసంఘం పరిధిలో 2017లో చేపట్టిన టిడ్కో గృహాలకు దరఖాస్తు చేసుకొని సొమ్ములు జమచేసిన లబ్దిదారులు 2019 -2024 మధ్య వద్దనుకొని రద్దు చేసుకున్నారు. వారికి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత లబ్దిదారుల సొమ్ములు వాపసు ఇస్తామంటూ ప్రకటించారు. ఈ నేపథ్యంలో పూర్తి అయిన ఇళ్ళను గత నెల లబ్దిదారులకు అందించారు. రద్దు చేసుకున్న వారికి వారు చెల్లించిన సొమ్ములను వారి ఖాతాల్లోకి జమ చేసారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో మొత్తం 6వేల టిడ్కో ఇళ్ళను మంజూరు చేసారు. శ్రీకాళహస్తి పురపాలకసంఘంలో ఎపి టిడ్కో పథకంలో ముందస్తు చెల్లింపులు చేసిన వారికి గురువారం మున్సిపల్ కార్యాలయంలో సొమ్ములు తిరిగి చెల్లించారు. ఈ సందర్భంగా కమిషనర్ కెవి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో టిడ్కో ఇళ్ళ కోసం లబ్దిదారులు ముందస్తు సొమ్ములు చెల్లించారు. అయితే తరువాత విరమించుకున్నారు. అలాంటి వారికి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సొమ్ములు తిరిగి చెల్లించుటకు రూ.4.34కోట్లు విడుదల చేసారన్నారు. ఈ మొత్తాన్ని లబ్దిదారులకు వెంటనే తిరిగి చెల్లించాలని శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి సూచించారన్నారు. ఈ మేరకు లబ్దిదారులు 1468 మందికి తిరిగి చెల్లిస్తున్నట్లు వివరించారు. ఎవరైతే వద్దనుకున్నారో వారు సంబంధిత ఆధారిత పత్రాలను సమర్పించి తిరిగి తీసుకోవాలని కమిషనర్ కెవి కృష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ కెవి కృష్ణారెడ్డితో పాటు ఈ పథకాన్ని పర్యవేక్షిస్తున్న శ్రావణి పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఎన్‌జిఒ హర్షం



**విజయనగరం, జూన్ 24 ప్రభాతవార్త:** ఎన్జీవోస్ అసోసియేషన్ ఉద్యోగుల సంక్షేమం కోసం సాగించిన పోరాటంలో మరో మూడు చారిత్రాత్మక విజయాలు నమోదయ్యాయి. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల కీలక డిమాండ్లకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం (క్యాబినెట్) ఆమోదం తెలపడం పట్ల ఏపీ యన్‌జిఒ అసోసియేషన్ విజయనగరం జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ విజయనగరం జిల్లా చైర్మన్, ఏపీ యన్ జి జి ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ.సురేష్, ఏపీ జే ఏ సి సెక్రటరీ జనరల్ పైడిరాజు, జిల్లా కార్యదర్శి టి.శ్రీధర్ బాబు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించి, ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎపి జెఎసి, ఎపి ఎన్‌జిఒ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు ఐర్లాండ్‌తో టి20 పోరు

## టీమిండియా ఓపెనింగ్ రేసులో నలుగురు



**న్యూఢిల్లీ:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 చారిత్రాత్మక విజయానంతరం సరికొత్త రోడ్‌మ్యాప్‌తో బరిలోకి దిగుతున్న టీమిండియా, ఐర్లాండ్ పర్యటనలో తొలి సమరానికి సిద్ధమైంది. ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తుది జట్టు ఎంపిక ఇప్పుడు పెను సంచలనంగా మారింది. ముఖ్యంగా ఓపెనింగ్ స్థానం కోసం నలుగురు స్టార్ ఆటగాళ్లు పోటీ పడుతుండటంతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఐర్లాండ్‌తో జరిగే ఈ తొలి టీ20లో వైభవ్ సూర్యవంశీ బరిలోకి దిగడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే, వైభవ్ కేవలం ఓపెనర్‌గా మాత్రమే ఆడగలడు. దీంతో తుది జట్టులో అతనికి చోటు కల్పించాలంటే ఓపెనింగ్ స్థానాల్లో భారీ మార్పులు తప్పవని సెలక్టర్లు భావిస్తున్నారు.

ప్రస్తుతం అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఐసీసీ నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్న అభిషేక్ శర్మను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించే అవకాశాలు లేవు. ఇటీవల ముగిసిన ప్రపంచకప్‌లో కొన్ని మ్యాచ్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా, అతనికున్న హిట్టింగ్ సామర్థ్యంపై యాజమాన్యానికి పూర్తి నమ్మకం ఉంది. పైగా అభిషేక్ కూడా లోయర్ ఆర్డర్‌లో ఆడటం కష్టం. ఈ నేపథ్యంలో, లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం కాకుండా, ఇద్దరు విధ్వంసకర లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లయిన అభిషేక్ శర్మ, వైభవ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే వీలుంది. ఇక వైభవ్ ఓపెనర్‌గా బరిలోకి దించేందుకు సీనియర్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఓపెనింగ్ స్థానం నుండి తప్పుకోక తప్పడం లేదు. మొన్నటి ప్రపంచకప్‌లో అభిషేక్‌తో కలిసి ఓపెనర్‌గా అదరగొట్టి భారత్‌ను విశ్వవిజేతగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన సంజూ మారిన సమీకరణాలతో ఐదో స్థానంలో మిడిలార్డర్ బ్యాటర్‌గా రావాల్సి ఉంటుంది.

ఈ సిరీస్‌లో మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ ఇప్పటికే తన స్థానాన్ని కోల్పోయి మూడో ప్లేస్‌తో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. సంజూ శాంసన్‌ను ఐదో స్థానానికి పంపడం అనివార్యంగా మారింది. కాగా గాయంతో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ పర్యటనకు దూరం కావడంతో ఐదో స్థానంలో సంజూకు ప్లేస్ రానుంది. దీనివల్ల యువ ఆటగాడు తిలక్ వర్మకు తుది జట్టులో చోటు దక్కడం కష్టమే అవుతోంది. ఒకవేళ తిలక్‌ను తీసుకోవాలనుకుంటే సంజూను బెంచ్‌కే పరిమితం చేయాల్సి ఉంటుంది. ఇక నాలుగో స్థానంలో సూర్యకుమార్ యాదవ్ స్థానంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు చేపట్టనున్నాడు.

# ఫిఫా వరల్డ్ కప్‌లో బ్రెజిల్ జైత్రయాత్ర

**న్యూఢిల్లీ:** ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీలో బ్రెజిల్ తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. గ్రూప్‌సీలో అగ్రస్థానంలో నిలిచి నాకౌట్ దశకు అర్హత సాధించింది. మయామిలో గురువారం తెల్లవారుజామున జరిగిన మ్యాచ్‌లో బ్రెజిల్ 3-0 తేడాతో స్కాట్లాండ్‌ను చిత్తు చేసింది. స్టార్ స్ట్రైకర్ వినీషియస్ జూనియర్ రెండు గోల్స్‌తో బ్రెజిల్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో గ్రూప్ సీ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచిన బ్రెజిల్ మొరాకోను వెనక్కినెట్టింది. ఈ పరాజయంతో స్కాట్లాండ్ నాకౌట్ ఆశలు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడ్డాయి. మ్యాచ్ ప్రారంభమైన 7వ నిమిషంలోనే స్కాట్లాండ్ డిఫెండర్ చేసిన తప్పును అనుకూలంగా మార్చుకున్న రాయన్ అందించిన పాస్‌ను వినీషియస్ గోల్‌గా మలిచి బ్రెజిల్‌కు 1-0 ఆధిక్యాన్ని ఇచ్చాడు. ఆ తర్వాత మరో గోల్ చేసినా విఏఆర్ ఫౌల్‌గా ప్రకటించారు. ఫస్టాఫ్ అదనపు సమయంలో (45+3 నిమిషం) బ్రూనో గుమారెస్ ఇచ్చిన అద్భుతమైన క్రాస్‌ను వినీషియస్ హెడర్ ద్వారా నెట్‌లోకి పంపి బ్రెజిల్ ఆధిక్యాన్ని 2-0కు పెంచాడు. ఈ టోర్నీలో గ్రూప్ స్టేజ్ మూడు మ్యాచ్‌ల్లోనూ గోల్స్ చేసిన ఐదో బ్రెజిల్ ఆటగాడిగా వినీషియస్ రికార్డు సృష్టించాడు. సెకండాఫ్‌లోనూ బ్రెజిల్ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 60వ నిమిషంలో గుమారెస్ అందించిన మరో అసిస్ట్‌ను మాథ్యూస్ కున్హా గోల్‌గా మార్చడంతో బ్రెజిల్ 3-0తో తిరుగులేని విజయాన్ని ఖాయం చేసుకుంది. స్కాట్లాండ్ ఆటగాళ్లు స్కాట్ మెక్‌టోమినే, ఫెర్గూసన్ గోల్స్ చేయడానికి గట్టి ప్రయత్నాలు చేసినప్పటికీ, బ్రెజిల్ గోల్ కీపర్ అలిసన్ వారి ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకున్నాడు. బ్రెజిల్ జట్టు ఏకంగా 21 సార్లు గోల్ కోసం ప్రయత్నించి మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించింది.






## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో..

# రికార్డు బద్దలు

## సంచలనాత్మక ప్రదర్శనతో రాణించిన అనుష్క, దేవ్

**న్యూఢిల్లీ:** జాతీయ రికార్డును బద్దలు కొట్టి, 2026 ఆసియా క్రీడలకు అర్హత సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. 18 ఏళ్ల ఆ అమ్మాయి వరుసగా అద్భుతమైన త్రోలు చేసింది. ఆమె 62.07 మీటర్లతో ప్రారంభించి, ఆసియా క్రీడల అర్హత మార్కు అయిన 61.72 మీటర్లను సులభంగా అధిగమించింది. ఆ తర్వాత ఆమె తన దూరాన్ని 65.64 మీటర్లకు మెరుగుపరుచుకుని, తన చివరి ప్రయత్నంలో హ్యామర్‌ను 67.02 మీటర్లకు విసిరి, తన కెరీర్‌లోనే అత్యుత్తమ త్రోను నమోదు చేసింది. దీంతో తొమ్మిది సంవత్సరాల క్రితం సరితా సింగ్ నెలకొల్పిన 65.25 మీటర్ల సుదీర్ఘకాల జాతీయ రికార్డును బద్దలు కొట్టి, అనుష్కను భారతదేశానికి కొత్త జాతీయ రికార్డు హోల్డర్‌గా నిలిపింది. ఇదే రోజు పురుషుల పోల్ వాల్ట్‌లో మరో జాతీయ రికార్డు కూడా నమోదైంది. దేవ్ కుమార్ మీనా 5.46 మీటర్ల ఎత్తును అధిగమించి తన అద్భుతమైన ప్రస్థానాన్ని కొనసాగించాడు. ఈ మార్కుతో, అతను కుల్దీప్ కుమార్‌తో పంచుకున్న 5.45 మీటర్ల జాతీయ రికార్డును అధిగమించి, ఆసియా క్రీడల అర్హత ప్రమాణాన్ని అందుకున్నాడు. జాతీయ రికార్డును బద్దలు కొట్టడం దేవ్‌కు ఇది వరుసగా రెండవ ప్రదర్శన. ఇక మహిళల ట్రిపుల్ జంప్‌లో, ఐ. ఇషా ఎలాంగో 13.89 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, ఈ ఈవెంట్‌లో తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ పోటీలో అంతకుముందు 13.67 మీటర్ల దూరం దూకి, ఆమె ఇప్పటికే 13.34 మీటర్ల ఆసియా క్రీడల అర్హత ప్రమాణాన్ని అధిగమించింది.







# యుఎస్ ఓపెన్‌లో తన్వి, దేవిక, శ్రీకాంత్, రౌనక్ విజయం

**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్-2026 తొలి రోజు భారత షట్లర్లు విజయం సాధించారు. తన్వి శర్మ, దేవికా సిహాగ్, కిదాంబి శ్రీకాంత్, రౌనక్ చౌహాన్ అద్భుతమైన విజయాలు నమోదు చేసి, బిడబ్ల్యూఎఫ్ సూపర్ 300 టోర్నమెంట్ రెండో రౌండ్‌కు చేరుకున్నారు. ఫుల్లెర్టన్‌లో జరిగిన ఈ టోర్నీలో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ రజత పతక విజేత తన్వి శర్మ, మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో జర్మనీకి చెందిన యవోన్ లీపై 23-21, 21-16 తేడాతో విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన తొలి గేమ్‌లో గెలిచిన ఈ యువ క్రీడాకారిణి, ఆ తర్వాత పోటీపై పట్టు సాధించి వరుస గేమ్‌లలోనే మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. థాయ్‌లాండ్ మాస్టర్స్ ఛాంపియన్ దేవికా సిహాగ్ కూడా పెరూకు చెందిన ఇనెస్ లూసియా కాస్టిల్లోను 21-14, 21-14 తేడాతో ఓడించి, తన ప్రచారాన్ని విజయంతో ప్రారంభించింది. ఇక పురుషుల సింగిల్స్ డ్రాలో, ఇద్దరు భారతీయుల మధ్య జరిగిన పోరులో మొదటిదానిలో, మాజీ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ రజత పతక విజేత ఎస్. శంకర్ ముత్తుసామిని 23-21, 21-16 తేడాతో ఓడించి రౌనక్ చౌహాన్ విజయం సాధించాడు. ఆ తర్వాత ఐదవ సీడ్ కిదాంబి శ్రీకాంత్ మరో ఆధిపత్య ప్రదర్శన కనబరిచి, తన స్వదేశీయుడైన డి. సనీత్‌ను కేవలం 30 నిమిషాల్లో 21-14, 21-12 తేడాతో ఓడించి తదుపరి రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో కూడా భారత్ విజయం సాధించింది. రక్షితా శ్రీ చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెరెజా స్వాబికోవాను 21-15, 21-8 తేడాతో సునాయాసంగా ఓడించింది.

# శ్రీలంక టెస్ట్ మ్యాచ్‌లో.. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 333 రన్స్




**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్‌ఏ తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవరల్లో 4 వికెట్లకు 333 పరుగులు చేసింది. సాయి సుదర్శన్‌తో (175 బంతుల్లో 19 ఫోర్లతో 132) పాటు, కెప్టెన్ ధ్రువ్ జురెల్(138 బంతుల్లో 5 ఫోర్లతో 68 బ్యాటింగ్), తెలుగు తేజం షేక్ రషీద్ (92 బంతుల్లో 4 ఫోర్లతో 53) అజేయ హాఫ్‌సెంచరీలతో రాణించారు.శ్రీలంక బౌలర్లలో సుదీర 2 వికెట్లు తీయగా, చామిక గుణశేఖర,రావిందు ఫెర్నాండో తలో వికెట్ తీసారు. గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, ఆయుష్ పాండే(25) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 82 పరుగులు జోడించారు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి సాయి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. రుతురాజ్ గైక్వాడ్(22) ఎల్బీగా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా, సాయి సుదర్శన్ శతకం పూర్తి చేసుకున్నాడు. సెంచరీ అనంతరం సాయి సుదర్శన్‌ను గుణశేఖర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.




Print and Published by Gireesh Sangh, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at 11-37, Moramputi, Rajamahendravaram-533 103. Phone: 24 2460408. RNI No.64863/96, Editor: Damerla Sai Baba, Responsible for selection of News-under the PRB Act. Regd: No.H/SD/337/09-11 . Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం శుక్రవారం 26 జూన్ 2026 I



# జనసేన ఎమ్మెల్యే నానాజీపై పోలీసులకు ఫిర్యాదు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్25,ప్రభాతవార్త.** మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు(నానాజీ)పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చెక్క చక్రవర్తి కాకినాడ 3వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన సమర్పించిన ఫిర్యాదులో ఈ నెల 21న నిర్వహించిన 'మాటామంతి' ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే నానాజీ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ఉద్దేశించి అసభ్యకర, అవహేళనాత్మక పదజాలంతో వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. కుల ప్రస్తావనలు చేస్తూ మాట్లాడిన ఆ వ్యాఖ్యలు ప్రజల మనోభావాలను దెబ్బతీయడం తో పాటు రాజకీయ పార్టీల కార్యకర్తల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఆ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్‌తో పాటు ఇతర మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, దీనివల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నానాజీతో పాటు ఆయా వ్యాఖ్యలను ప్రోత్సహిస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వారిపై కూడా దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు చెక్క చక్రవర్తి తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్ ఇతర ఆధారాలను ఆ ఫిర్యాదుతో పాటు పోలీసులకు సమర్పించారు

## అక్రమ మట్టి ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

### తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వైసీపీ నాయకులు



**రాజమహేంద్రవరంఅర్బన్,జూన్25(ప్రభాతవార్త)** తూర్పుగోదావరి జిల్లాలో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడబడితే అక్కడ..ఇటు పర్యావరణానికి అటు ప్రజలకు ఇబ్బంది కలిగించేలా అక్రమ మట్టి తవ్వకాలు, ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి వేణు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని గురువారం కలిసి ఫిర్యాదు చేశారు అక్రమంగా మట్టి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని, స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన వారి మీదే తిరిగి పోలీసు కేసులు పెడుతున్నారని, అడ్డుకున్న వారిని అడుగుతున్న వారిపై ఈ అక్రమ మట్టి తవ్వకాలు ఇసుక తవ్వకదారులు భౌతిక దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు ఈ సందర్భంగా జక్కంపూడి రాజా పలు ఉదంతాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. తక్షణం అక్రమాలను అరికట్టి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, ప్రజాదాయాన్ని కొల్లగొట్టే పరిస్థితులను నివారించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..



**రామచంద్రపురం,జూన్ 25 ( ప్రభాత వార్త ):** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప భరోసా అని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. నియోజవర్గానికి చెందిన 45 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.32.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పేదల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,కూటమి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి

### రూ .5,00,000/-విరాళం.



**అన్నవరం జూన్ 25 (ప్రభాతవార్త)** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ దేవస్థానం నిత్య అన్నదాన పథకానికి విజయవాడ వాస్తవ్యులు అంబటి జై వెంకట చలపతి శ్రీమతి జయలక్ష్మి దంపతులు 5 లక్షల రూపాయలు విరాళం అందజేశారు. దేవస్థానం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నదాన పథకంలో ప్రతి సంవత్సరం 5 లక్షల రూపాయల వడ్డీతో శివరాత్రి రోజున అన్నదానం జరపాలని కోరారు. చెక్కు గురువారం ఉదయం ఈవో నల్ల సూర్య చంద్రరావు అందజేశారు. సందర్భంగా శ్రీమతి వెంకటలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న చైర్మన్ రోహిత్



**శంకవరం జూన్ 25 ప్రభాతవార్త** భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారిని అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ దర్శించుకున్నారు. శంఖవరం మండలం కత్తిపూడి లో జాతీయ నూతనంగా నిర్మించిన భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి శ్రీకృష్ణుడి ఆలయాన్ని దర్శించుకుంది విచ్చేసిన చైర్మన్ కు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్న శివ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఆలయ పురోహితులు వేమకోటి త్రినాథ్ శర్మ చైర్మన్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ కమిటీ తరపున సాలువా కప్పి, వేద ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రోహిత్ మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో ఆధ్యాత్మిక భావనలతో ఆలయాలు సందర్శనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని కత్తిపూడి లో జాతీయ రహదారి పక్కన శివాలయంలో సర్వ దేవతలను ప్రతిష్ఠించి, భక్తులు స్వయంగా అభిషేకం చేసేందుకు శివలింగం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆలయ నిర్మాణానికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కృష్ణమూర్తి , కేలంగి జనార్దన్ ,దేశ లంక వెంకటరమణ, కంచిబోయిన శ్రీను, సాధన లక్ష్మి బాబు, వీర్ల సూరిబాబు, ఒరుగంటి చక్ర, కర్రి బుజ్జి నక్క శీను, దొరబాబు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు ఉన్నారు

## పాత కోరంగిలో అగ్ని ప్రమాదం. రెండు పశువులు మృతి

### భారీగా ఆస్తి నష్టం.





**తాళ్లరేవు, జూన్ 25( ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరంగి పంచాయతీ పాత కోరంగిలో బుధవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పశువులు మృతి చెందగా మరో నాలుగు పశువులకు తీవ్ర గాయాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కరుటూరి శ్రీనివాస్ కి చెందిన పశువుల పాక అర్ధరాత్రి అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో మంటల్లో చిక్కుకుని ఒక ఆవు, ఒక గేదె, అక్కడికక్కడే మృతి చెందగా మరొక ఆవు, గేదె, రెండు దూడలు కాలిన గాయాలతో కొనఊపిరితో ఉన్నాయి. పశువుల పాకతో పాటు ఎండు గడ్డి మేటు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారురూ.3 లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సంఘటన స్థలానికి పటవల పశువుల ఆసుపత్రి వైద్యురాలు వివిఎస్ శుభశ్రీ, వెటర్నరీ అసిస్టెంట్ అజయ్, వీఆర్ఓ సుబ్రహ్మణ్యం, వీఆర్ఏ రాంబాబు చేరుకుని ప్రమాదాన్ని అంచనా వేశారు. పశు వైద్యురాలు శుభశ్రీ తీవ్ర గాయాలైన పశువులకు వైద్యం చేశారు. అయితే గాయాల తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల వాటి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయంతో పాటు పశువుల పాడితో జీవనోపాధి పొందుతున్న రైతు శ్రీనివాస్ ఈ ప్రమాదంతో దిగ్భ్రాంతికి లోనయ్యారు. దాదాపు రెండు లక్షల విలువైన పశువులు చనిపోవడం, మరో లక్ష రూపాయలు విలువైన పశువుల పాక, గడ్డి కాలిపోయాయని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా తెలుస్తోంది.

## సేవయే శ్వాసగా సామాన్యుడి నుంచి చట్టసభకు

### వరుసగా రెండోసారి రాజ్యసభకు

# ఎన్నికైన యువనేత సానా ప్రస్థానం!

**కాకినాడ రూరల్,జూన్ 25( ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ ఎంపీ సానా సతీష్ బాబు గురువారం న్యూఢిల్లీలో రాజ్యసభ సభ్యుడుగా రెండవసారి అధికారకంగా పార్లమెంటులోని రాజ్యసభ చాంబర్లో చైర్మన్ రాధాకృష్ణన్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు.కృషి ఉంటే మనుషులు రుషులవుతారు.. మహాపురుషులవుతారు అంటారు. ఈ మాట సానా సతీష్ బాబు జీవితానికి అక్షరాలా సరిపోతుంది. కాకినాడ రూరల్ మండలంలోని తమ్మవరం గ్రామానికి చెందిన సానా సతీష్ బాబు ప్రస్థానం స్ఫూర్తిదాయకం. ఆయన తండ్రి సుబ్బారావు విద్యుత్ శాఖ ఉద్యోగి కాగా, తల్లి సత్య ప్రభ గృహిణి, ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి, విద్యుత్ శాఖలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో డిప్లమో పూర్తి చేసి ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా పదోన్నతి పొందారు. 2005 లో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి సతీష్ బాబు హైదరాబాదులో వ్యాపార రంగంలో అడుగుపెట్టి విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగారు.ఒక సాధారణ ఉద్యోగిగా కెరీర్ ప్రారంభించి న సానా సతీష్ బాబు, నేడు దేశ అత్యున్నత చట్టసభ అయిన రాజ్యసభలో రెండవసారి అడుగుపెట్టడం అంటే అది సామాన్యమైన విషయం కాదు. పట్టుదల, నిజాయితీ, అంకితభావం ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించిన సానా సతీష్ బాబు ప్రస్థానం.. నేటి తరం యువతకు, రాజకీయాల్లోకి రావాలనుకునే వారికి ఒక అద్భుతమైన స్ఫూర్తిపాఠం. సమాజ అభివృద్ధి లక్ష్యంగా సేవను శ్వాసగా ముందుకు సాగుతున్న సానా సతీష్ బాబు.... ఒక సామాన్యుడు సైతం అసమాన్యమైన విజయాలు సాధించగలగడానికి నిలువెత్తు నిదర్శనం...సానా.... కాకినాడ ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు... పార్లమెంటులో ప్రజా సమస్యలపై గళం ఎత్తే గొంతుగా.... క్రీడారంగం పైన ప్రత్యేక ఆసక్తి కలిగిన యువనేత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా సేవలందించగా ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శిగా కొనసాగుతున్నారు.క్రికెట్ మైదానం లో ఉంటే ప్రతిభకు దారి చూపే మార్గదర్శిగా ముందుకు సాగుతున్న సానా సతీష్ బాబు



**జీవితం ఒక తెరిచిన పుస్తకం.**

సామాజిక సమస్యలపై ఉన్న అవగాహన, నాయకత్వ లక్షణాలు ఆయనను రాజకీయ రంగప్రవేశం –– టీడీపీతో విడదీయరాని అనుబంధం ఏర్పడి పార్లమెంటేరియన్ గా సానా సతీష్ బాబు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారు. యువశక్తి సాధికారత, క్రీడల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి కల్పన, రాష్ట్ర సంక్షేమం కోసం పార్లమెంటులో తన గలాన్ని వినిపిస్తానని తన కృషి కొనసాగిస్తానని మరోసారి పెద్దల సభలో రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన సానా సతీష్ బాబు 2026 నుంచి 2032 వరకు రాజ్యసభ సభ్యులుగా కొనసాగనున్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, నందమూరి తారకరామారావు ఆశయాలు, నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి సతీష్ బాబుని ఎంతగానో ఆకర్షించాయి. కేవలం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కాకుండా, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా ఒక నిబద్ధత కలిగిన సైనికుడిలా టీడీపీ వెన్నంటి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారు. పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అప్పగించిన ప్రతి చిన్న, పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నాయకత్వ నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు.

**యువనేత లోకేష్‌తో సాన్నిహిత్యం**

పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సరికొత్త ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా సతీష్ బాబు నడుచుకున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీ రంగం పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి, తనకున్న పారిశ్రామిక అనుభవంతో పార్టీ బలోపేతానికి ఎనలేని సహకారం అందించారు. లోకేష్ అచంచల విశ్వాసాన్ని, మన్ననలను పొంది పార్టీలో కీలక నేతగా ఎంపీ సానా సతీష్ బాబు ఎదిగారు. రాబోయే రోజుల్లో నారా చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశంలో, నారా లోకేష్ ఉత్సాహం యువ ఆలోచనల తోడుతో, సానా సతీష్ బాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తెలుగు ప్రజల సేవలో నిరంతరం కొనసాగుతూ రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం కావాలని ఆశిద్దాం. సామాన్యుడి నుంచి చట్టసభకు వరుసగా రెండవసారి చేరిన ఆయన ప్రస్థానం అజరామరం, స్ఫూర్తిదాయకం!



## అంగరంగ వైభవంగా వాడపల్లి వెంకన్న

# ఆలయ క్షేత్రపాలకుడు దివ్య కళ్యాణం...







**ఆత్రేయపురం, జూన్ 25,(ప్రభాత వార్త)** ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ క్షేత్రపాలకులైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పండితులు వేకువజామున మేల్కొలుపు అర్చన పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు శ్రీ స్వామివారి దర్శనం ప్రారంభించారు. అనంతరం స్వామివారిని అమ్మవార్లను పెండ్లి కుమారుని పెండ్లి కుమార్తెగా చేశారు. స్వామివారిని అమ్మవార్లను కళ్యాణ మండపం వద్దకు తీసుకువెళ్లి ఆశీనులు చేశారు. అనంతరం అర్చక బృందం నేతృత్వంలో కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావులు శ్రీ స్వామివారి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కంకణధారణ, మాధోపక్షాలన, కన్యాదానం, మధుపర్కప్రాశన, సూత్రధారణ, యజ్ఞోపవేతధారణ, వరపూజ, తలంబ్రాలు, క్రతువును పండితులు కనుల పండువగా నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి పులకించారు. అనంతరం స్వామివారిని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**వైభవపేతంగా ర్యాలి గోపాల స్వామి కళ్యాణోత్సవం...**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వారి ఆలయంలో క్షేత్రపాలకులైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత గోపాల స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణం గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ స్వామి వారికి అభిషేకం, అర్చన, అమ్మవారికి కుంకుమార్చన ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం శ్రీ స్వామి వారిని, అమ్మవార్లను పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తె లను చేశారు. సాయంత్రం శ్రీ స్వామి వారి అమ్మవార్లను గ్రామ పురవీధుల్లో వివిధ సంస్కృతక కార్యక్రమాల మధ్య సన్నాయి వాయిద్యాలతో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణ అనంతరం పండితులు శ్రీనివాసుల వేంకటాచార్యులు నేతృత్వంలో శాస్త్రోక్తంగా శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ కార్యనిర్వాహణాధికారి దారపు రెడ్డి సురేష్ బాబు స్వామివారి అమ్మ వాళ్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కంకణధారణ, మాధోపక్షాలన, కన్యాదానం, మధుపర్కప్రాశన, సూత్రధారణ, యజ్ఞోపవేతధారణ, వరపూజ, తలంబ్రాలు, క్రతువును పండితులు కనుల పండువగా నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనం, నీరాజన మంత్రపుష్పములు అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణం తిలకించి దర్శించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



**వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న' పాట్నా'హైకోర్టు జడ్జి దంపతులు...**

ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని గురువారం పాట్నా హైకోర్టు జడ్జి జి. అనుపమ చక్రవర్తి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

# పెద్దాపురం సబ్ జైలులో కలకలం

## రిమాండ్ ఖైదీ పరారీ.. అనకాపల్లిలో పట్టివేత!




**పెద్దాపురం, జూన్ 25 (ప్రభాత వార్త )** కాకినాడ జిల్లాలోని పెద్దాపురం సబ్ జైలులో తీవ్ర కలకలం రేగింది. బైక్ దొంగతనం కేసులో రిమాండ్ అనుభవిస్తున్న ఓ ఖైదీ జైలు అధికారుల కళ్ళు గప్పి పరారవ్వడం స్థానికంగా సంచలనంగా మారింది. అయితే, పారిపోయిన ఖైదీని పోలీసులు చాకచక్యంగా గాలించి, అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై జైలర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బైక్ దొంగతనం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోతుల సుందరం అనే వ్యక్తి జైలు నుంచి పరారైనట్లు సమాచారం అందడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అయితే ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చేందుకు జైలు అధికారులు గట్టిగానే ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఖైదీ ఎక్కడికీ వెళ్లలేదని, సబ్ జైల్ క్యాంటీన్ లోనే దాక్కున్నాడంటూ అధికారులు బుకాయించే ప్రయత్నం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. అంతటి భద్రత ఉండే సబ్ జైలు నుంచి ఖైదీ సుందరం ఎలా పరారయ్యాడు అన్న విషయంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. జైలు సిబ్బంది సహకారంతోనే సుందరం పారిపోయాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఖైదీ తప్పించుకున్న తీరును తెలుసుకునేందుకు అధికారులు అర్ధరాత్రి వరకు జైలులోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఖైదీ పరారీ వెనుక అసలు నిజాలు ఏంటి? జైలు సిబ్బంది నిర్లక్ష్యం ఉందా లేక ఎవరైనా సహకరించారా? అనే కోణంలో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

## జనసేన అరకు పార్లమెంట్ కమిటీలో

# చింతూరు యువకుడికి అవకాశం



**చింతూరు, జూన్ 25 ప్రభాత వార్త** జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం అరకు పార్లమెంట్ పరిధిలో పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ లో చింతూరు మండలానికి చెందిన యువ నాయకుడు బేడే సతీష్ ని ఎంపిక చేసింది. సతీష్ కు ఏంపిక పట్ల జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ నాగబాబు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో రంపచోడవరం నియోజకవర్గం నుండి బేడే సతీష్‌కు అవకాశం కల్పించడం ఆయన పార్టీ పట్ల చూపుతున్న అంకితభావానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బేడే సతీష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి, ఎమ్మెల్సీ నాగబాబు కి, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల గుర్తింపు, సమాచార సేకరణలో నిజాయితీగా పనిచేస్తూ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు.

## సమగ్ర శిక్ష ప్రతిపాదిత పనులను


# నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం సిటీ, జూన్ 25( ప్రభాతవార్త)** జిల్లాలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక విద్య ప్రాజెక్టుపై జిల్లా కలెక్టరేట్లో గురువారం కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనబడి మన భవిష్యత్తు కార్యక్రమం కింద జిల్లాలో ఎంపికైన 316 మోడల్ ప్రైమరీ పాఠశాలలో 10 కాంపోనెంట్ల పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలను వేగవంతం గా సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఒక తరగతి గది ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల సంఖ్య కనీసం 60 మంది ఉండే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమం లో బిఎల్వోలు విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు స్థానంలో ఇతర ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లేదా అసిస్టెంట్ ఇంజనీర్లను నియమించి ఆయా పనులు అంచనాలను ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా అన్ని ఎస్టిమేట్లను పూర్తి చేయలేని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సుభాషిని మండల విద్యాశాఖ అధికారులు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పశువులను అక్రమ రవాణా చేస్తున్న వాహనం స్వాదీనం..



**రాజవొమ్మంగి, జూన్ 25, ప్రభాతవార్త** రాజవొమ్మంగి లో గురువారం సాయంత్రం వాహన తనిఖీల్లో అనుమతులు లేకుండా బోలోరో వాహనంలో తరలిస్తున్న 9 పశువులను వ్యాన్ తో స్వాదీనం చేసుకొన్నట్లు ఎస్. ఐ. వెంకట్రావు తెలిపారు. పశు వులు రవాణాకు పశువైద్య శాఖ అనుమతులు లేవన్నారు. ముగ్గురు పై కేసు నమోదు చేసామన్నారు. పశువులను గోశాలకు తరలిస్తామన్నారు. వాహనాన్ని సీజ్ చేసినట్లు వెల్లడించారు. సిబ్బంది పాల్గొన్నారు.



## వడ్డిగూడెం పంచాయతీలో యుద్ధ ప్రాథిపదికన పారిశుధ్య పనులు



**వి.ఆర్.పురం, జూన్25, ప్రభాతవార్త** మండలంలోని వడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోగల ధర్మతాళ్లగూడెం, వి.ఆర్,పురం, వడ్డిగూడెం గ్రామాలలో గురువారం పారిశుద్ధ కార్మికులు యుద్ధ ప్రాథిపదికన పారిశుధ్య పనులు నిర్వహించారు. వీధుల వెంట పేరుకొనిపోయిన చెత్తా, చెదారాన్ని తొలగించారు. డ్రైనేజీలు, నీటి గుంతల వెంట బ్లీచింగ్ జల్లారు. వర్షాకాలం నేపధ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు గ్రామ పంచాయతీ అధికారులు చెప్పారు. పారిశుద్ధ పనులను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, మాజీ జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా సూరిబాబు, ముత్యాల చంద్రశేఖర్, కడుపు రాజు, అరవి సీతయ్య తదితరులు పరిశీలించారు.

## అంతర్వేది నృసింహుని సేవకులకు గుర్తింపు కార్డులు..



**సఖినేటిపల్లి జూన్ 25, ప్రభాత వార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కి ఈ నెల 28న జరిగే జేష్టాభిషేకం కొరకు రాజమండ్రి అఖండ గోదావరి నుండి నీరు సేకరించినట్లు, అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం లో వివిధ సేవకులకు ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నాగవర ప్రసాద్ తెలిపారు. ఏసీ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గతంలో స్వామివారి సేవకు వచ్చే భక్తులను అధికారాలు పట్టించుకోలేదని, ప్రస్తుతం గోదావరి జిల్లాల నుంచి వీరి సంఖ్య విపరీతంగా పెరిగిందని, ఆలయంలో ఒకటి రెండు రోజులు పాటు వసతి సౌకర్యాలు కల్పిస్తూ, తాజాగా గుర్తింపు కార్డు జారీ చేసే నిర్ణయించినట్లూ, ఎటువంటి నెర చరిత్ర లేని వారు దరఖాస్తు చేసుకోవాలని, అనుమతి పొందిన వారకి ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ లను సమర్పించాలని తెలియజేశారు. 9 బుధవారల 9 ప్రదక్షణలు తో దర్శనానికి వచ్చే భక్తులకు గుర్తింపు కార్డులు ఇస్తామని, వారికి ఉచిత అంతరాలయ దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యక్షులు శ్రీనివాస్ కిరణ్, స్థానాచార్యులు రామ రంగాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి ని పరామర్శించిన మంత్రి సుభాష్



**ముమ్మిడివరం జూన్ 25 (ప్రభాతవార్త )** మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు గురువారం ఆయన స్వగృహంలో రాష్ట్ర కార్మిక కర్మాగార వైద్య భీమా శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. ఇటీవల కాలంలో గొల్లపల్లి సూర్యారావు తనయుడు గొల్లపల్లి ప్రసాద్ మరణించిన విషయం విధితమే గొల్లపల్లి ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుకు మనోధర్యంగా ఉండాలని తెలిపారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ తో పాటు ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు విక్టరీ సంస్థల అధినేత విక్టరీ వెంకట్ రెడ్డి నేదునూరు వీర్రాజు యాళ్ల ఉదయ్ పెన్మత్స కృష్ణంరాజు గుబ్బల మూర్తి లతోపాటు పలువురు పాల్గొన్నారు

## తూ తూ మంత్రంగా మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం....

### -అధికారులు11 గంటలైన హాజరు కాకపోవడంతో లేటు గా మొదలైన సమావేశం...



**ఆత్రేయపురం జూన్ ,25,(ప్రభాత వార్త).** మండలంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయని, తూ తూ మంత్రంగా మండల సమావేశాలు నిర్వహిస్తున్నారని మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ నిరసన వ్యక్తం చేశారు. ఆమె అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో ఆమె కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలను పట్టించుకోవడంలేదని, సమావేశాలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని, అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదని ఆమె ఆరోపించారు. అధికారులు మండల పరిషత్తులు వైఎస్ఆర్సిపి నాయకులు చేతుల్లో ఉన్నందున అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. ఎంపీడీవో బి కే ఎస్ ఎస్ వి రామన్ ప్రభుత్వ పని మీద వేరే ప్రాంతానికి వెళ్లి నందున,ఉదయం కొంత ఆలస్యంగా సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి ముందు మండల పరిషత్ ఉపాధ్యక్షులు పెనుమత్స బంగారురాజు, ఎంపీటీసీ సభ్యులు పాల చిన్న వెంకటరమణ, తూము రాంబాబు, మెర్ల వీరబాబు తదితరులు మండల పరిషత్ సమావేశాలు అధికారులు నిబంధనల మేరకు నిర్వహించడం లేదని నిరసన వ్యక్తం చేశారు. అలాగే మూడు సంవత్సరాలుగా ఎంపీటీసీ లకు ఇచ్చే గౌరవ వేతనాలు బిల్లులు పెట్టకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.సమావేశ మందిరంలో రెండు ఫ్యాన్ లు తిరగకపోవడం అధికారులు అలసత్వమేమిటో అర్థమవుతుంది. వివిధ శాఖల అభివృద్ధి పనులపై అధికారులు సభ దృష్టికి తెచ్చారు. తహశీల్దార్ ఆర్డి రామచంద్రమూర్తి మాట్లాడుతూ రైతులందరికీ ఆయా గ్రామాలలోని సవరణలు పూర్తయిన పాస్ పుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కాగా సమావేశాన్ని డిప్యూటీ ఎంపీడీవో కే. రమేష్ బాబు, మండల పరిషత్ ఏవో రామస్వరూప్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యాశాఖ అధికారి పి.వరప్రసాదరావు మాట్లాడుతూ లొల్ల, తాడిపూడి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక మూసివేసే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. విద్యార్థులకు స్యూ స్, బాగ్స్ రావాల్సి ఉందన్నారు. మండలంలో 7 ప్రాథమిక పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు 97% ఉత్తీర్ణత సాధించినట్లు, 128 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. 11 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించినట్లు తెలిపారు. ర్యాలీ, ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ సౌమ్య లు మాట్లాడుతూ ఈనెల 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. సభలో పల్స్ పోలియో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఇందులో మండల వ్యవసాయ అధికారి జే.వి. పట్టాభిరామయ్య మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గవచ్చని, ఎరువులు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా మాత్రమే రైతులు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఐసిడిఎస్ సిడిపిఓ గజలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ 8 వేల వరకు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. వెటర్నరీ వైద్య పుణులు డాక్టర్ సాయి భాస్కర్ మాట్లాడుతూ 50 కిలోల దానా ప్యాకెట్లను సహకార సంఘాల ద్వారా 1వెయ్యి రూపాయలకే అందిస్తున్నట్లు, రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీధర్, మత్స్యశాఖ అధికారి డేవిడ్ రాజు, ఎంపీటీసీ సభ్యులు చల్లపూడి కుమారి, రత్నకుమారి, మట్ట లక్ష్మి, పీఎస్ఆర్ జైపాల్, సొసైటీ అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగా అనంతేశ్వర స్వామి వారి 18వ వార్షికోత్సవ వేడుకలుమహా అన్నాభిషేకం, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



**కడియం, జూన్ 26 (ప్రభాతవార్త)** కడియం మండలం కడియపులంకలోని శ్రీ అపర్ణా సమేత అనంతేశ్వర స్వామి వారి పంచాయతన క్షేత్ర ఆలయంలో గురువారం 18వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో మహా అన్నాభిషేకం, ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు.ఉదయం నుంచి ఆలయ ప్రధాన అర్చకులు దేవరబట్ల శ్రీనివాస శర్మ నేతృత్వంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి, శ్రీ అనంతేశ్వర స్వామివారికి మహా అన్నాభిషేకం చేశారు.అన్నాభిషేకం అనంతరం మహామంగళహారతి నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ కమిటీ అధ్యక్షులు మార్గాని సత్యనారాయణ మాట్లాడుతూ, భక్తుల సహకారంతో ఆలయంలో నిత్య పూజలు, పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వార్షికోత్సవ కార్యక్రమాల్లో మహిళలు, నర్సరీ రైతులు, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేసింది. వార్షికోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

## సంఘం బలోపేతమైతేనే హక్కుల సాధన..

### ఎమ్మెల్యే గిడ్డి.. ముక్కామలలో శెట్టిబలిజ కమ్యూనిటీ భవనంనకు భూమి పూజ..



**అంబాజీపేట,జూన్ 25, (ప్రభాతవార్త):** సంఘం పెడదాం.. దాని సంగతి ఏంటో చూద్దాం.. రండిరోయ్ రండన్న, మనమందరం కలిసి పోరాటం చేద్దాం..అని విప్లవకవి గద్దర్ అన్నట్లు సంఘం బలోపేతం అయితేనే మన హక్కులను సాధించుకోవచ్చని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ముక్కామల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మించనున్న శెట్టిబలిజ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ గురువారం భూమి పూజ చేశారు. అనంతరం ప్రాంతీయ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ముక్కామల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కుడుపూడి రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే గిడ్డి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ నిధులు రూ.25 లక్షలతో భవన నిర్మాణాన్ని ప్రారంభించనున్నారన్నారు.భవనం నిర్మాణానికి సుమారు ఒక కోటి రూపాయల ప్రతిపాదనలు సిద్ధం చేశారని, సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన 25 లక్షలు నిధులతో పాటు మరో రూ.75 లక్షలను అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ తో పాటు రాజ్యసభ సభ్యుల నుండి నిధులు తీసుకువచ్చి ఏడాదిలోపు భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సభాముఖంగా హామీ ఇచ్చారు.సంఘటితంగా ఉంటేనే మనకు రావలసిన హక్కులను పోరాటం చేసి సాధించుకోవచ్చని, దానికి ఉదాహరణ ప్రాంతీయ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ముక్కామల చేసిన కృషే నిదర్శనమన్నారు.బీసీలోని ఒక వర్గం వారిని ప్రత్యేకంగా శెట్టిబలిజలుగా నామకరణం చేసేందుకు పాటుపడిన శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను స్మరించుకోవాలని, అలాగే బిసి కులాల అభ్యున్నతికి పాటుపడిన జ్యోతిరావు పూలే ను బీసీ కులాలు కలకాలం గుర్తించుకోవాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు.రాజ్యసభ మాజీ సభ్యులు సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ముక్కామల గ్రామంలో పార్టీలకతీతంగా అన్ని కులాల సభ్యులు ఐక్యమత్యంగా ఉండడం చాలా సంతోషంగా ఉందని, ప్రస్తుత రాజకీయ విధానం దారి మళ్ళిందని, పాలనాపరమైన విమర్శలను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. తన హయాంలో ఇచ్చిన రూ.25 లక్షల నిధులతో ప్రారంభిస్తున్న కమ్యూనిటీ భవనంను మరిన్ని నిధులను సేకరించి పూర్తి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చెప్పటం శుభ పరినామమన్నారు.ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రమణ్యం తదితరులు మాట్లాడారు. సంఘ అధ్యక్షులు కుడుపూడి రాంబాబు మాట్లాడుతూ ప్రాంతీయ శెట్టిబలిజ సంఘంలో ముక్కామల,వక్కలంక, పసుపల్లి, నేదునూరు, నేదునూరి పెదపాలెం, కముజువారిలంక, ఇరుసుమండ గ్రామాలు ఉన్నాయని, అందరు సహకారంతో భవనం నిర్మించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణతో పాటు సుభాష్ చంద్రబోస్, రెడ్డి సుబ్రహ్మణ్యం, కుడుపూడి సూర్యనారాయణ రావు లను సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ,వైసీపీ కన్వీనర్ గన్నవరపు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మట్టపర్తి బాలభారతి,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి తాతాజీ, యనమదల రాజబాబు, వాసంశెట్టి పెదబాబు,కొప్పిశెట్టి పండు, కొప్పిశెట్టి గాంధీ, బొక్కా శ్రీనివాసరావు, కముజు శ్రీనివాసరావు, గుత్తుల పేరిశెట్టి, దూనబోయిన శ్రీనివాస్, దొమ్మేటి సాయికృష్ణ, కురసా ఆంజనేయులు,ఎంఎం శెట్టి, మైపాల తాతాజీ, విత్తనాల ఇంద్రశేఖర్, నముదూరి బాచి, బండారు మల్లి, వనచర్ల పండు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం.. ఎమ్మెల్యే గిడ్డి..



**అంబాజీపేట, జూన్ 25, (ప్రభాతవార్త):** బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు.మండలంలోని గంగలకుర్రు-మొసలపల్లి రహదారిపై ఈనెల 21న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు నందెపు ప్రణీత్‌నాగ చిత్రపటానికి నివాళులర్పించి, అతని తల్లిదండ్రులను, సోదరి, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ప్రమాదం జరిగిన విషయాన్ని మృతుని తండ్రి రామకృష్ణ, చిన్నాన్న రాజారావులను అడిగి తెలుసుకున్నారు.అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణా శాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ప్రణీత్ నాగ కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మైనర్లకు మోటార్ సైకిల్ ఇవ్వకూడదు అనే సామాజిక బాధ్యతను తల్లిదండ్రులు గుర్తించాలని డిటిఓ వివరించారు. వ్యక్తిగత భద్రత ఎంతో ప్రధానమైనదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమాలలో కొర్లపాటి గోపి, అరిగెల బలరామ్మూర్తి,కొర్లపాటి ఢిల్లీ, మైపాల తాతాజీ, పత్తి దత్తుడు, సూదాబత్తుల రాము,రవణం హరి,వీరా సతీష్, గొల్లకోటి రాజు తదితరులు ఉన్నారు.

## హిందూ,ముస్లింల ఐక్యతకు ప్రతీక అల్లవరం పీరు



**మామిడికుదురు.జూన్ 25(ప్రభాతవార్త)** మొహర్రం సంతాప కార్యక్రమాల్లో భాగంగా పదవ రోజు గురువారం అల్లవరం నుంచి వచ్చిన పీరును నగరం, మామిడికుదురు గ్రామాల్లో ఊరేగించారు. హిందూ,ముస్లింల ఐక్యతకు ప్రతీకగా ఈ పీరుకు హిందువులు దర్శించుకుని పూజలు చేసి ముడుపులు, మొక్కుబడులు చెల్లించారు.పూర్వ కాలం నుంచి అల్లవరం నుంచి వచ్చే పీరును హిందువులు దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందని ముస్లిం పెద్దలు తెలిపారు. నగరం,మామిడికుదురు గ్రామాల్లో ఊరేగించిన అనంతరం జాతీయ రహదారి మీదుగా ఊరేగిస్తూ తిరిగి అల్లవరం తీసుకు వెళ్లారు.దారి పొడవునా హిందువులు పీరును దర్శించుకుని మత సామరస్యాన్ని చాటుకున్నారు.పీరుకు హారతులు ఇచ్చి ప్రసాదాలు చెల్లించారు.ముస్లింలు ఇచ్చిన ప్రసాదాలను తిరిగి స్వీకరించారు.

## మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావును పరామర్శించిన మంత్రి సుభాష్



**రావులపాలెం, జూన్ 25 (ప్రభాతవార్త)** :పుత్ర వియోగంతో విషాదంలో ఉన్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి గురువారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు రెండవ కుమారుడు గొల్లపల్లి ప్రసాద్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కలిసి మంత్రి సుభాష్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, గొలుగూరి వెంకటరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేతా శ్రీను, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు తాడి నర్సింహారావు, రాష్ట్ర టీడీపీ హెచ్ఆర్డీ సభ్యుడు నేదునూరి వీర్రాజు, యాళ్ల ఉదయ్, పెన్మత్స కృష్ణవర్మ, గుబ్బల మూర్తి, బోయిడి వెంకన్నబాబు (విక్టరీ బద్రి) అచ్చిరెడ్డి, కోట వెంకటేశ్వరరావు, చిట్టూరి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## సాగరమాల రోడ్డుకోసం ఉప్పుటేరు కప్పెట్టడంపై అభ్యంతరం



**యు.కొత్తపల్లి, జూన్ 25(ప్రభాతవార్త) :** కాకినాడ పోర్ట్ ను జాతీయ రహదారి 216తో అనుసంధానం చేసే ప్రతిష్టాత్మక సాగరమాల రోడ్డు నిర్మాణంలో భాగంగా సంబంధిత గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని అమరవల్లి శివారు తమ్మయ్యపేట సమీపంలో భారీగా నీరు పారే ఉప్పుటేరుకు అడ్డుగా ఇసుక వేసి పూడ్చివేయడంతో వైఎస్ఆర్ సిపి నాయకులు రావు చిన్నారావు, అమరవల్లి మాజీ సర్పంచ్ పులి జయబాబు, నాగులాపల్లికి చెందిన టీడీపీ నాయకులు అనిశెట్టి సత్యానందరెడ్డి తో పాటు గ్రామస్తులు, పలువురు ఆక్వా రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామస్థులతో కలిసి ఆందోళన చేస్తామని చెప్పడంతో గురువారం సంబంధిత రోడ్డు గుత్తేదారులు పుట్టా ఆనంద్ యాదవ్, పుట్టా ప్రసాద్ యాదవ్ సంఘటనా స్థలానికి వచ్చి సర్దిచెప్పడంతో పాటు అప్పటికే ఉప్పుటేరుకు అడ్డుగా వేసిన ఇసుకను తక్షణమే తొలగించి సమస్య పరిష్కారించడం జరుగుతుందని తెలిపారు.

## నా మరణానంతరం నేత్రదానం చేస్తాను

### - అంధులకు చూపు నిస్తాను: బలుసు సత్యనారాయణ

**దేవరపల్లి, జూన్ 26( ప్రభాతవార్త ):** పల్లంట్ల గ్రామంలో పార్డ్ ఇండియా స్వచ్ఛంద



సంస్థ ఆధ్వర్యంలో శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ నేత్ర వైద్యశాల సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. అదే విధంగా జనతా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరాన్ని మానవతావాది, సమాజ సేవకుడు బలుసు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్డ్ ఇండియా సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న సేవలను ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. పార్డ్ ఇండియా నిర్వహిస్తున్న ఆఫ్టర్ స్కూల్ కార్యక్రమాలు, అంబులెన్స్ సేవలు, కుట్టు మిషన్ శిక్షణ వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.అలాగే తాను మరణానంతరం నేత్రదానం చేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటిస్తూ, "నా కళ్ల ద్వారా అంధులకు చూపు అందించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.శిబిరంలో మొత్తం 51 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో 13 మందిని శస్త్రచికిత్స కోసం రిఫర్ చేశారు. అదేవిధంగా 51 మందికి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్డ్ ఇండియా సభ్యులు ఈదూరి డేవిడ్, సోమిశెట్టి వెంకట్రావు, డాక్టర్ చందన, శ్రీనివాస్, కృష్ణ, హరిబాబు, రాజేశ్వరి, భవాని, పల్లవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి ఇరువురుకి గాయాలు

**యు.కొత్తపల్లి: జూన్ 25(ప్రభాతవార్త) :** రోడ్డు ప్రమాదంలో రెండు మోటార్ సైకిళ్ళ ఢీకొన్న ఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా ఇదే ప్రమాదంలో మరో యువతికి, యువకుడికి గాయాలయ్యాయి. పోలీసులు, కుటుంబ సబ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పాడ - మూలపేట బీచ్ రోడ్డలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందడంతో పాటు ఒక యువతికి, మరో యువకుడుకి గాయాలయ్యాయి. తొండంగి మండలం కొత్త చోడిపల్లి పేటకు చెందిన పల్లేటి శివ (29), కొత్తపల్లి మండలం మూలపేట గ్రామానికి చెందిన సూరాడ వెంకటలక్ష్మీలు మోటారు సైకిల్ పై ఉప్పాడ వైపు నుండి కొనపాపపేట వైపు వెళుతున్నారు. కొండెవరం శివారు శౌంఠివారం పాకలకు చెందిన గుత్తుత్తి కృష్ణ మూలపేట వైపు నుంచి ఉప్పాడ వైపు వస్తుండగా అమీనాబాదు శివారు పెట్రోలు బంకు వద్ద ప్రమాదవశాత్తు రెండు మోటారు సైకిళ్ళు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శివ అక్కడిక్కడే మృతి చెందాడు. గాయపడిన క ష్ణను పిఠాపురంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో, వెంకటలక్ష్మీ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాళ్లరేవు ఎంపీడీవోగా స్పర్జన్.



**తాళ్ళరేవు జూన్ 25, ( ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల ప్రజా పరిషత్ నూతన ఎంపీడీవో గా వున్నమట్ల స్పర్జన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఐ పోలవరం మండలంలో డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై తాళ్ళరేవు ఎంపీడీవో గా విధులలో చేరారు. ఈ సందర్భంగా ఏవో సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో వి జే వి.రమణ, మండల పరిషత్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## పురుగులు మందు త్రాగి గిరిజన యువకుడు మృతి...

### -అంబులెన్స్ లేక గంట పాటు ఇబ్బంది - జడ్డంగి పి. హెచ్. సి అంబులెన్స్ మరమ్మత్తులు



**రాజవొమ్మంగి, జూన్ 25, ప్రభాతవార్త** రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయితీ పాతవెలగలపాలెం గ్రామానికి చెందిన వంజరి లక్ష్మణ్ (27) సం.అనే గిరిజన యువకుడుగురువారం మధ్యాహ్నం పురుగుల మందు త్రాగడంతో జడ్డంగి పి. హెచ్. సి కి తీసుకొని వచ్చారు. డా. పావని, డా. నాగార్జున ఇరువురు ప్రాథమిక చికిత్స చేసారు. అత్యవసర వైద్యానికి తరలించడానికి జడ్డంగి పి. హెచ్. సి లో ఉంటే ఐ. టి. డి. ఏ అంబులెన్స్ మరమ్మత్తులకు గురై నర్సీపట్నం లో 20 రోజులు ఉంది. 108 వాహనాలు లేవు. అడ్డతీగల ఆసుపత్రి నుండి అంబులెన్స్ ను వైద్యులు రప్పించి పంపించారు. అడ్డతీగల ఆసుపత్రికి . అక్కడ మరణించినట్లు బంధువులు తెలిపారు. పురుగుమందు త్రాగడానికి గల కారణాలు తెలియలేదు. వంజరి గంగరాజు, వెంకటలక్ష్మికి ఐదో సంతానం. ఇంటర్ వరకూ చదివి ఇంటి వద్దే ఉంటూ వ్యవసాయ పని చేస్తున్నాడు. వివాహం కాలేదు.

## శ్రీనృసింహుని సేవలో అనపర్తి ఎమ్మెల్యే రెడ్డి.....



**సఖినేటిపల్లి జూన్ 25, ప్రభాత వార్త:** డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంను దర్శించుకున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం అర్చక స్వాములు స్వాగతం పలికి, పూజలు, వేదాశీర్వథం అందివ్వగా, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మోకా నాగవర ప్రసాదు స్వామివారి చిత్రపటం, ప్రసాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ డీజిల్ రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్.

**తాళ్ళరేవు, జూన్ 25 (ప్రభాతవార్త):** యానాం నుండి డీజిల్ ఆయిల్ ను అక్రమంగా రవాణా చేస్తున్న తాళ్ళరేవు మండలం చినబొడ్డు వెంకటాయపాలెం, పత్తిగొంది గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రెండు వాహనాలను సీజ్ చేసినట్లు కోరంగి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. వారి వద్ద నుండి 2,950 లీటర్లు డీజిల్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డీజిల్ విక్రయించిన యానం పెట్రోల్ బంక్ యాజమాన్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కార్మికుల పోరాటానికి జక్కంపూడి రాజా సంఘీభావం సమ్మె కార్మికులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం



**కడియం, జూన్ 25 (ప్రభాతవార్త )** కడియం ఆంధ్ర పేపర్ మిల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. గత 60 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులను గురువారం సమ్మె శిబిరం వద్ద కలిసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. అక్రమ లాకౌట్‌ను ఎత్తివేసి, విధుల నుంచి తొలగించిన 59 మంది కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, 11 మంది శాశ్వత కార్మికులపై విధించిన సస్పెన్షన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక శాఖ అధికారుల సమక్షంలో యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులు చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. కార్మికులతో తమ కుటుంబానికి మూడు దశాబ్దాల అనుబంధం ఉందని పేర్కొన్న జక్కంపూడి రాజా, సమ్మెలో ఉన్న కార్మికులకు తన వంతుగా రూ.50 వేల ఆర్థిఎక సహాయాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు, కొత్తపల్లి మూర్తి, సాపిరెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కర్బలా సైన్యాధిపతి హజ్రత్ అబ్బాస్‌కు ఘన నివాళి



**మామిడికుదురు.జూన్ 25(ప్రభాతవార్త)** ఇస్లాం చరిత్రలో కర్బలా యుద్ధంలో వీరత్వానికి ప్రతీకగా నిలిచిన సైన్యాధిపతి హజ్రత్ అబ్బాస్ కు భక్తులు ఘనంగా నివాళులు అర్పించారు.ఇమామ్ హుస్సేన్ సోదరులు హజ్రత్ అబ్బాస్ సైన్యాధిపతిగా కర్బలా క్షేత్రంలో అపారమైన ధైర్య సాహసాలు ప్రదర్శించారు.యుద్ధంలో అమరత్వం పొందిన ఆయన స్మారకార్థం బుధవారం రాత్రి మజ్లిస్ లు నిర్వహించారు.ఈ సందర్భంగా మామిడికుదురు హజ్రత్ అబ్బాస్ పంజా నుంచి గుమ్మటాన్ని తీసి రక్తం చిందించేలా గుండెలు బాదుకుంటూ గ్రామంలో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.హజ్రత్ అబ్బాస్ గుమ్మటాన్ని దర్శించుకుని ముడుపులు,మొక్కుబడులు చెల్లించారు.

మరిన్ని వార్తలు 6లో

## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ని దర్శించుకున్న పాట్నా హైకోర్టు జడ్జి దంపతులు...

-అన్నదాన పథకానికి విరాళాలు.



**ఆత్రేయపురం, జూన్.25.(ప్రభాత).** ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న స్వయంభూ క్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, గోపాల స్వామి వారిని పాట్నా హైకోర్టు జడ్జి జి. అనుపమ చక్రవర్తి వారు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు మంత్రాలతో మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికి, శ్రీ స్వామివారి దర్శనం చేయించి వేద ఆశీర్వచనం అందించగా ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి దారపు రెడ్డి సురేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే శ్రీ జగన్మోహిని కేశవస్వామి ,గోపాల స్వామి వారి ఆలయం గురువారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. వీరవాసరం చెందిన గండి దుర్గా మహేశ్వరరావు, మాధవి దంపతులు, శ్రీ స్వామి వారిని దర్శించుకుని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ. రూ.5,116/- వేలు, అలాగే వినుకొండ చెందిన వడిన సాయి వేంకట కుమార్ నాయక్ వారు శ్రీ స్వామి వారిని దర్శించుకుని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ. రూ.5,116/- వేలు విరాళంగా అందించారు. దాతకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో శ్రీ స్వామివారి దర్శనం చేయించి వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి దారపు రెడ్డి సురేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం తీర్థప్రసాదాలు చరిత్ర పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## డ్రగ్స్‌తో జీవితాలు చీకటిమయం..





**రామచంద్రపురం,జూన్ 25 (ప్రభాతవార్త):** మాదకద్రవ్యాలు మనిషి ఆరోగ్యాన్ని కుటుంబాన్ని నాశనం చేస్తాయని లోక్ అదాలత్ ప్యానెల్ న్యాయవాది దోమలపాటి సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల దినోత్సవం సందర్భంగా లోక్ అదాలత్ చైర్మన్ బి.హెచ్.వి లక్ష్మీ కుమారి ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరదాగా మొదలయ్యే వ్యసనాలు భవిష్యత్తును పాడు చేస్తున్నాయన్నారు. ఎన్డీపీఎస్ చట్టం-1985, ప్రకారం డ్రగ్స్ అమ్మిన,వాడిన 20 ఏళ్ల వరకు జైలు శిక్ష లేదా జీవిత ఖైదుపడే అవకాశం ఉందన్నారు.ప్యానెల్ న్యాయవాది నండికి కళ్యాణి మాట్లాడుతూ.. డ్రగ్స్ క్షణికానందాన్ని ఇచ్చి జీవితాంతం బాధలు మిగులుస్తాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు బి.సునీత్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి. ఎంపీడీవో



**కాట్రేనికోన జూన్ 25 (ప్రభాతవార్త):** ఈ నెల 28వ తేదీ ఆదివారం నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ బి. రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. "నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర భవిష్యత్తుకు భరోసా" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో కాట్రేనికోన, పల్లంకుర్రు వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు ఏఎన్ఎంలు, అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఎంపీడీఓ సూచించారు. ఈనెల 28వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో శిబిరాల్లో అంగన్వాడీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా పనిచేయాలని, ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఎం. లలిత, మలేరియా సబ్ యూనిట్ అధికారి కె. రామ్మోహన్ రావు, సూపర్వైజర్లు జె.వి. రమణమ్మ, జి. రమాదేవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ. 50 వేల విరాళం



**సీతానగరం, జూన్ 25. (ప్రభాతవార్త) :** మండలంలోని లంకూరులో శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణానికి సిపిఐ (ఎంఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు గురువారం రూ. 50 వేల విరాళం చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వీరబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడికెక్కి సునీత, వంటపాటి సూరిబాబు, వంటపాటి గన్నెమ్మ, కూరాకుల మంగ , గోగుల లక్ష్మి, మాగాపు పావని, విజయ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు -ఏరువులు అందుబాటులో ఉండాలి

## మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో డిమాండ్.




**చింతూరు, జూన్ 25 ప్రభాత వార్త.** చింతూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ అధ్యక్షులు సవలం అమల అధ్యక్షతన జరిగింది.సమావేశంలో వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచి, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని అధ్యక్షులు ఆదేశించారు.వర్షాకాలంలో ప్రబలే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య శాఖ అధికారులు, సిబ్బంది గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవసరమైన సూచనలు అందించాలని వైద్య అధికారులకు సూచించారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు చేపట్టాలని కోరారు.ప్రస్తుత వర్షాకాలంలో గోదావరి, శబరి నదులలో నీటి ప్రవాహం పెరిగి వరదలు సంభవించే అవకాశం ఉన్నందున, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అవసరమైన సహాయక చర్యలు సిద్ధంగా ఉంచడం వంటి అంశాలపై రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో సూచించారు.వికసిత భారత్ గ్యారంటీ ఫర్ ఆజీవిక మిషన్ గ్రామీణ కార్యక్రమం జూలై 1, 2026 నుండి అమలులోకి రానున్నదని, 2026-27 ఆర్థిక సంవత్సరంలో 125 పనిదినాలు కల్పించబడనున్నందున అర్హులైన వేతనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సభ్యులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎలక్ట్రికల్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సూర్యఘర్ విద్యుత్ పథకం కింద బిపిఎల్ కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు గ్రామ సచివాలయాలలోని ఎనర్జీ అసిస్టెంట్లకు దరఖాస్తులు సమర్పించాలని ఎలక్ట్రికల్ శాఖ అధికారులు సూచించారు.అనంతరం ఎంపీడీఓ సుండం శ్రీనివాసు దొర గారు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్లాక్ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రతిపాదనలను సమావేశంలో సభ్యులకు వివరించారు. ఇందులో 20 చేతిపంపులు, 60 రహదారి పనులు, 4 అంగన్‌వాడీ భవనాల మరమ్మత్తు పనులు, 3 పాఠశాల భవనాల మరమ్మత్తు పనులు ప్రతిపాదించబడినట్లు తెలియజేయగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు అర్జున,గౌరవ ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎంపీపీ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**అడ్డతీగల, జూన్ 25, ప్రభాతవార్త** అడ్డతీగల మండలం పింజరికొండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సమగ్ర శిక్ష పథకం కింద రూ.13.05 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని గురువారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు నూతన భవనాలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు నిర్మిస్తున్నామని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల ద్వారా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందజేస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా తల్లిదండ్రుల ఖాతాల్లో రూ.15 వేల ఆర్థిక సహాయం జమ చేస్తున్నట్లు వివరించారు.పాఠశాలకు అవసరమైన ప్రహరీ గోడ, విద్యార్థులకు కూర్చునేందుకు బల్లల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే పింజరికొండ కాలువపై వంతెన నిర్మాణం చేపడతామని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు.నూతన భవనం నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, మండల విద్యాశాఖ అధికారి పి.శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ శాఖ డీఈ, ఏఈ అధికారులను అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జర్తా రమణారెడ్డి, జనసేన నాయకుడు జయరాం, తహసీల్దార్ తేజస్విని, మండల విద్యాశాఖ అధికారి పి.శ్రీనివాసరావు, ఎంఈఓ-2 కె.రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ పి.పార్వతి, ప్రధానోపాధ్యాయురాలు పి.నాగదీపిక, ఎన్ఆర్జీసీ చిరంజీవి, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయంలో పుష్కరాల వేడుకలు.శివకేశవుల పుస్తకాలు పంపిణీ



**తాళ్లరేవు, జూన్ 25(ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా కోరంగి ఎల్లమ్మ తల్లి ఆలయంలో పుష్కరాల వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేశారు. 800 సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్ ప్రయాగ రాజ్ లో పుష్కరాల సమయంలో త్రివేణి సంగమంలో స్నానం చేసి ఎల్లమ్మ తల్లి ఈ ప్రాంతానికి వచ్చిందని చరిత్ర.ఆ చరిత్ర కలిగిన కోరంగి ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద గురువారం శివ కేశవుల పుస్తకాలు, పవిత్ర గంగాజలం, పసుపు, కుంకుమ, గాజులు, ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ పూజారి గాలిపర్తి పట్టాభి రామయ్య, సత్యవాణి దంపతులు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో జరిగిన మహా కుంభమేళా నుండి తీసుకువచ్చిన పవిత్ర గంగాజలం, శివకేశవుల పుస్తకాలు సుమారు 3000 మంది భక్తులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేశామన్నారు. ప్రతిరోజు భక్తులకు పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు. గంగా, యమున, సరస్వతి త్రివేణి సంగమం వద్ద నుంచి తీసుకొచ్చిన గంగాజలం అత్యంత పవిత్రమైనది అన్నారు. భక్తులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేషమైన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి చంటి, బొంతు శ్రీనివాస్ చోడిశెట్టి అశ్వర్ధ నాయుడు, గాలి సత్యనారాయణ రాజు బండారు వెంకటరమణ గాలి వీరభద్రరావు సిద్ధన రామకృష్ణ కుప్పిశెట్టి రామారావు పెమ్మాడి అన్నె బాబు, భక్తులు పాల్గొన్నారు.

# పప్పెట్రీ వర్క్ షాప్ పై శిక్షణ

## -ఉపాధ్యాయుడిని అభినందించిన డైట్



**గొల్లప్రోలు,జూన్ 25,(ప్రభాతవార్త)** గొల్లప్రోలు మండలం చెందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (నూకాలమ్మ గుడి) జీవ శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న పిల్లి గోవిందరాజులను డైట్ అభినందించింది.జిల్లా ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం బొమ్మూరులో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించి ఈ బొమ్మలు ఎలా తయారు చేయాలో విద్యార్థులకు నేర్పించారు.అంతరించిపోతున్న ఈ కళను ఆహ్లాదకరమైన బోధన కోసం ఎలా ఉపయోగించాలో వివరించారు.అనంతరం పప్పెట్స్లోరకాలైన ఫింగర్,రాడ్, షాడో,స్ట్రింగ్,గ్లోవ్ పప్పెట్ షోలను ప్రదర్శించారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ శిక్షణ సాగింది.తదనంతరం జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులను డాట్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎల్.చూడామణి, కృష్ణసాయి, లింగేశ్వరరావు, జానీ,ఉపాధ్యాయ సిబ్బంది ఉపాధ్యాయతర సిబ్బంది ఘనంగా సన్మానించారు.బొమ్మలు ప్రదర్శించడం ద్వారా విద్యార్థులకు శిక్షణ అందించిన ఉపాధ్యాయుడు గోవిందరాజులను జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్,జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి కెవివి సత్యనారాయణ,డైట్ ప్రిన్సిపల్ ఆర్జెడి రాజు,మండల విద్యాశాఖ అధికారులు వెన్న. శ్రీనివాస్,బివి.శివప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబ్బవరపు సతీష్,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## కత్తిపూడిలో ఎస్ఐ ప్రసాద్ వాహనాలు తనిఖీ



**శంఖవరం జూన్ 25 ప్రభాతవార్త** శంకవరం మండలం కత్తిపూడి లో అన్నవరం అదనపు ఎస్ ఐ ఎల్ ప్రసాద్ వాహనాల తనిఖీ చేపట్టారు. శంకవరం జంక్షన్ లో నిర్వహించిన ద్విచక్ర వాహనాలు తనిఖీలలో పలువురుపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్లు ధరించాలని కోరారు. ఇటీవల కాలంలో వాహనాన్ని నడిపేటప్పుడు హెల్మెట్ల ధరించకపోవడం వల్ల పలువురు మృత్యువాత పడుతున్నారని, రెండు రోజుల క్రితం కత్తిపూడి జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో యువకులు మృత్యువాత పడ్డారని, మితిమీరిన వేగంతో వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణించారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై అతి ప్రేమతో వాహనాలను ఇస్తున్నారని, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గాని ,వేగం నియంత్రణ పై పూర్తిగా అవగాహన లేకపోవడం వల్ల ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు రవాణాశాఖ అధికారులు భద్రతా వారోత్సవాలు నిర్వహించి వాహన చోదకులకు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు భద్రత నియమాలు పాటించాలని ఆయన కోరారు.

## కడియం మండల బీజేపీ ఓబీసీ కమిటీకి కొత్త నాయకత్వం నియామకం.



**కడియం, జూన్ 25 ( ప్రభాతవార్త)** తూర్పుగోదావరి జిల్లా కడియం మండల బీజేపీ ఓబీసీ మోర్చా నూతన మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు నరేష్ కుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు బొరుసు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నియమించారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ఓబీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.నూతన కమిటీలో మండల అధ్యక్షుడిగా తాళాబత్తుల భవాని భాస్కర్, ఉపాధ్యక్షుడిగా కట్టా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పు నాగేంద్ర, కార్యదర్శులుగా గంగులకుర్తి సుబ్రహ్మణ్యం మరియు రేలంగి వీరబాబులను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు నరేష్ కుమార్ యాదవ్ ప్రకటించారు.ఈ సందర్భంగా నరేష్ కుమార్ యాదవ్ మరియు బొరుసు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మరియు భారతీయ జనతా పార్టీ బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఓబీసీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, మండలంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించే బాధ్యతలను నూతన కమిటీ సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మన్నెం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దాని వెంకట్, జిల్లా కార్యదర్శి తీగిరెడ్డి నాగార్జున, ఐటీ సెల్ కన్వీనర్ అత్తిలి పోశేశ్వరరావు, జిల్లా కోశాధికారి పొలవరపు రామ, నాగులపల్లి వీరబాబు, కొటికలపూడి వెంకటేశ్వరరావు, పెనుమాక శేషగిరి, చిక్కాల ఈశ్వరరావు, చిక్కాల శ్రీను, దాసరి ముత్యం, సుంకర రాజు, పోసింశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ కు రాజకీయ పార్టీలు సహకరించాలి కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం సిటీ, జూన్ 25( ప్రభాతవార్త)** రాజమహేంద్రవరం అర్బన్ లో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకముగా సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటుకు కల్పించేలా అధికారులు రాజకీయ పార్టీలు సమన్వయంతో పని చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం కోసం యంత్రాంగం సన్నద్ధంగా ఉందని దీనికి రాజకీయ పార్టీల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్మని ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ సహకరించాలని కోరారు. ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో నియమించిన బిఎల్ఓ లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అన్ని వార్డులలో అవగాహన క్యాంపులు మైక్ అనౌన్స్మెంట్లు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణ సెక్రెటరీ శైలజ వల్లి ఎంఆర్ఓ రంజిత్ కుమార్ ఇతర అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం




**సీతానగరం, జూన్ 25, (ప్రభాతవార్త):** మండలంలోని ఉండేశ్వరపురం గ్రామంలో రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్లాంట్ పాథాలజీ విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ కె. విజయ కృష్ణ కుమార్ వరి, పొగాకు రైతులకు పంటల సంరక్షణపై అవగాహన కల్పించారు. సుస్థిర మొక్కల రక్షణ వ్యూహాలు, సేంద్రియ ఎరువుల వినియోగం, సమగ్ర పంటల సంరక్షణ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ అసోసియేట్ డి. సత్య నారాయణ, ఇతర అధ్యాపక బృంద సభ్యులు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# 27న వన్ విలేజ్

## - ఫోర్ విజిట్స్" మార్పు ఎంపీడీవో నాగేంద్ర



**శంఖవరం జూన్ 25 ప్రభాతవార్త-** ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయంలో 26వ తేదీ నా నిర్వహించే అర్జీల స్వీకరణ కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని ఎంపీడీవో య నాగేంద్ర పేర్కొన్నారు. మండల కేంద్రమైన శంఖవరం లో గల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూశుక్రవారం మొహరం శెలవు దినం కావడం ప్రత్తిపాడు మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు లో భాగంగా ప్రజల నుంచి అర్జీలు, వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీకి బదులు 27వ తేదీ శనివారం నాడు నిర్వహించడం జరుగుతుందని, ఈఅంశాన్ని అర్జీ దారులు, మండల అధికారులు గమనించాలని కోరారు. 27వ తేదీ, శనివారం నాడు ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

### - రాష్ట్ర ప్రభుత్వ విప్ యనమల దివ్య

**తుని, జూన్ 25,( ప్రభాతవార్త )** రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే



లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. తుని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల టిడిపి అధ్యక్షుడు చింతమనీడి అబ్బాయి అధ్యక్షతన ఏర్పాటుచేసిన రాష్ట్రంలో ' రెండేళ్ల నమ్మకం....అభివృద్ధి సంక్షేమం 'పేరిట ఏర్పాటు చేసిన కూటమి విజయభేరి కార్యక్రమానికి టిడిపి సీనియర్ నేత యనమల రాజేష్, పార్టీ పరిశీలకుడు ఎర్ర వేణుగోపాల్ రాయుడు తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ యనమల దివ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నమ్మకంతో కూడిన అభివృద్ధిని కూటమి ప్రభుత్వ రెండేళ్ల కాలంలో చేసిందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖరీఫ్ సాగు కోసం ఇచ్చేవరి విత్తనాలను ఎమ్మెల్యే దివ్య రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె ఖరీఫ్ సాగు సన్నద్ధమవుతున్న రైతులకు ఏరువాక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, ఎంపీపీ బొప్పన రాము, కూటమి నేతలు పోలిశెట్టి రామలింగేశ్వర రావు, చోడిశెట్టి గణేష్, వెలుగుల గోపాలకృష్ణ, నార్ల భువన సుందరి, తమరాన వరలక్ష్మి రామకృష్ణ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**గొల్లప్రోలు,జూన్ 25(ప్రభాతవార్త)** శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గొల్లప్రోలు మండల పరిధి చేబ్రోలు, గొల్లప్రోలు,మల్లవరం, ఏ. విజయనగరం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో (ఎస్సీ ఏరియా-2 అంగన్‌వాడీ కేంద్రంలో) గురువారం పలు ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐదేళ్లు నిండిన చిన్న పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ప్రాథమిక పాఠశాలలకు పంపేందుకు 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకను నిర్వహించారు.ఈ విద్యాసంవత్సరంలో కొత్తగా అంగన్‌వాడీ కేంద్రాలలో చేరిన చిన్నారులకు ప్రజాప్రతినిధులు, గ్రామ జనసేన కూటమి నాయకుల చేతుల మీదుగా ఘనంగా అక్షరాభ్యాసం చేయించారు.అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట ప్రక్రియను సులభతరం చేసేందుకు గాను ప్రభుత్వం తరపున అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టవ్‌లను ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు పంపిణీ చేశారు.కొత్త మెనూఅనవచేతన యాప్‌పై అవగాహనఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ వివరాలను గర్భిణులు,బాలింతలు, తల్లులకు వివరించారు. పిల్లల పౌష్టికాహారం,కేంద్రాల పర్యవేక్షణ కోసం ప్రవేశపెట్టిన 'నవచేతన' మొబైల్ యాప్ పనితీరు, దాని ప్రాముఖ్యత గురించి లబ్ధిదారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు,జనసేన కూటమి నాయకులు,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయా కేంద్రాల పరిధిలోని తల్లులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా ధైర్యాన్ని ఇస్తుంది

### -దువ్వూరి సుబ్బలక్ష్మి

**అమలాపురం కలెక్టరేట్, జూన్ 23 ప్రభాతవార్త** హనుమాన్ చాలీసా పారాయణం ప్రతి నిత్యం ప్రతి కుటుంబం లో నిష్ఠతోనూ, ఏకాగ్రత తోనూ చేస్తే సకల ఐశ్వర్యములు కలగడంతో పాటు, నవగ్రహ దోషా నివారణ మరియు భూత ప్రేత పిశాచాలు దరిచేరవని అమ్మమ్మ యోగా ఉచిత శిక్షణ కేంద్రం శిక్షకురాలు వ్యవస్థాపకులు దువ్వూరి సుబ్బలక్ష్మి తెలిపారు. గురువారం ఏకాదశి సందర్భంగా యోగా విద్యార్థులు, అభ్యాసకులు, భక్తులు చే హనుమాన్ చాలీసా పారాయణం పఠనం చేయించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ధర్మ రక్షకులు కుడిపూడి వేణు గోపాల్ కృష్ణ, రాంపల్లి కామేశ్వరి, శ్రీమంతుల వీర వేణి, బొల్లం కనక సుందరి, బొల్లం మంగ,పి. లోహిత, బి. ధనలక్ష్మి తదితరులు పాల్గొని భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం పఠనం చేశారు. అనంతరం శ్రీమంతుల వీరవేణి సహాయంతో ప్రసాద వితరణ చేశారు. అలాగే వేణు గోపాల్ భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణం తలంబ్రాలు అక్షింతలు, ముత్యాలు భక్తులకు అందజేశారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps